మానవీ
నేటి సాంకేతిక ఆవిష్కరణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

కడప

fb.com/vaartha Digital

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-2-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 27 పేజీలు: 10+4 వెల: 6.50



## గెలిచేశారు
జింబాబ్వేపై భారత్ ఘన విజయం
వివరాలు ఆటలో

- తప్పుడు ముద్ర వేసి విచారమా?
- ఉద్దేశపూర్వకంగానే చేశారు..
- రక్తం చిందింది అంటూ 'సుప్రీం' ఆగ్రహం
- వివాదాస్పద పాఠ్యపుస్తకంపై నిషేధం
- విదేశాల్లో, ఆన్‌లైన్‌లో విక్రయించడంపైనా..
- ఎన్‌సిఇఆర్‌టి బాధ్యత వహించాలి..
- మరింత లోతైన విచారణ జరగాలి
- కేసును క్లోజ్ చేయం: ధర్మాసనం
- కేంద్ర ప్రభుత్వం, ఎన్‌సిఇఆర్‌టికి నోటీసులు
- తదుపరి విచారణ మార్చి 11 వాయిదా

## న్యాయవ్యవస్థపై ఎన్‌సిఇఆర్‌టి
# కుట్ర



5

'ఎన్‌సిఇఆర్‌టి ప్రయోగించిన బుల్లెట్‌తో న్యాయవ్యవస్థ రక్తం చిందిస్తోంది. కోర్టుల విశిష్ట చరిత్రను వివరించాల్సింది పోయి వ్యవస్థను అణచివేసేలా పాఠాలు రాయడం సరికాదు. యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పట్ల అగౌరవం కలిగించేలా ఈ పాఠ్యాంశం ఉంది. మీరు మొత్తం బోధనా సమాజానికి, విద్యార్థులకు న్యాయవ్యవస్థ అవినీతిపరుడని బోధిస్తే ఏ సందేశం వెళ్తుంది. బాధ్యులెవరో తేలేవరకు ఈ విషయాన్ని వదిలిపెట్టబోం. న్యాయవ్యవస్థ అధిపతిగా, జవాబుదారీతనం నిర్ధారించడం నా విధి. జవాబుదారీతనం వచ్చే వరకు తాను విచారణ ప్రక్రియను కొనసాగిస్తాం. దీని వెనుక ఉన్న వ్యక్తులు ఎవరో తాము తెలుసుకోవాలనుకుంటున్నాం'

- జస్టిస్ సూర్యకాంత్, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి



బాధ్యులను గుర్తించి
## చర్యలు తీసుకుంటాం
-కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడి

# ప్రతి ఎకరాకు నీరు

## తెలుగు తల్లికి జలహారతి

**విజయవాడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరందించి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వటమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అందుకు అను గుణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టులను పూర్తి చేసే అంశంపై త్వరలోనే బ్లూ ప్రింట్ తయారు చేస్తామని శాసనసభలో వెల్ల డించారు. సాగునీటి రంగానికి బడ్జెట్ కేటాయింపులపై చర్చ సం దర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగించారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా పదిసూత్రాలను రూపొందించుకుని నీటి భద్రతపై కూటమి ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిందని ఆయన అన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు రావాలన్నా నీటి భద్రత అత్యంత కీలకమని ఆయన వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది గోదావరి, మరుసటి ఏడాదిలో కృష్ణా పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించే బాధ్యత కూటమి ప్రభుత్వానికి వచ్చిందని అన్నారు. ప్రకృతిని, నదులు, నీటి వనరులను ఆరాధించే సంస్కృతి ఉన్న నేపథ్యంలో గోదావరి నదికి అఖండ హారతిని, కృష్ణా నదికి పవిత్ర హారతి ఇచ్చి జలాలను అత్యంత విలువైన వనరులుగా భావించి బాధ్యతగా వ్యవహరిస్తున్నామని సిఎం అన్నారు. ప్రతీ ఏటా గోదావరి నది నుంచి సగటున 3వేల టీఎంసీల వరద నీరు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయని అన్నారు. అందుకే రాష్ట్రంలోని వంశధార నుంచి పెన్నా వరకూ రాష్ట్రంలోని నదులను అనుసంధానిస్తే నీటి సమస్యలు పరిష్కారం అవుతాయని ముఖ్యమంత్రి తెలిపారు. దేశంలోనూ గంగా కావేరి నదుల అను సంధానం జరగాలన్నది తన బలమైన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గతంలో వాజ్ పేయి ప్రభుత్వంలో గంగా కావేరీ నదుల అనుసంధాన సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిగాయన్నారు. అందుకే రాష్ట్రంలో నదులు అనుసంధానం చేసి తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.



### సాగునీటి ప్రాజెక్టులపై త్వరలో బ్లూప్రింట్

మే 15కే నారుమళ్లకు నీళ్లిచ్చేలా ప్రణాళిక

నీటి భద్రతపై ప్రభుత్వానిది దీర్ఘకాలిక విజన్

సాగునీటి రంగంపై చర్చ సందర్భంగా శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

వెలిగొండకు నీళ్లు రాకుండానే రిబ్బన్ కట్ చేసి గత పాలకుల క్రెడిట్ చోరీ అంటూ విమర్శ

**ప్రాజెక్టులన్నీ మా హయాంలో కట్టినవే**

2014-19 మధ్య సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్ల వ్యయం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. గడచిన 20 నెలల్లో రూ.20 వేల కోట్లను ఈ రంగానికి వెచ్చించినట్టు తెలిపారు. 738 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువను విస్తరించి కుప్పంలో పరమసముద్రం చెరువు వరకూ నీటిని తీసుకెళ్లామని అన్నారు. మడకశిర వరకూ నీటిని తీసుకెళ్లి ఆ ప్రాంత వాసుల దాహార్తిని తీర్చామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులన్నీ టిడిపి, కూటమి హయాంలో నిర్మించినవేనని సిఎం స్పష్టం చేశారు. ధవళేశ్వరం బ్యారేజీ కట్టిన కాటన్ దొరను ఇప్పటికీ గుర్తుంచుకుంటున్నామని అన్నారు. ఆనాడు రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా లాంటి ప్రాజెక్టులు చేపట్టింది ఎన్టీఆర్ అని సిఎం స్పష్టం చేశారు. పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు నీరిచ్చి, శ్రీశైలంలో 100 టిఎంసిలను రాయలసీమకు తరలించామని, అందుకే ఆ ప్రాంతం రతనాల సీమగా మారిందన్నారు. వెలిగొండ పూర్తి చేసి మార్కాపురం, ప్రకాశం జిల్లా సహా వివిధ ప్రాంతాలకు న్యాయం చేస్తామని సిఎం స్పష్టం చేశారు. 30 ఏళ్లకు ముందు ఆ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని, ఇప్పుడు ఈ ఏడాది జులైలోనే మొదటి దశ పూర్తి చేసి నీళ్లు ఇస్తామని అన్నారు. ప్రాజెక్టును పూర్తి చేయాలంటే ఇంకా రూ.2500 కోట్ల మేర వ్యయం చేయాల్సి ఉందని, బుధవారమే రూ.456 కోట్ల వ్యయంతో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేసినట్టు వివరించారు.

వెలిగొండకు నీళ్లు రాకుండానే రిబ్బన్ కట్ చేసి క్రెడిట్ చోరీ >>2

## 3 బిల్లులు ఆమోదం

అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై విస్తృత చర్చ

మండలిలో వైసిపి, అధికార సభ్యుల మధ్య మాటల యుద్ధం

ఎమ్మెల్సీ సోము వీర్రాజుపై దాడికి విపక్ష సభ్యుల యత్నం

ఉభయసభలు నేటికి వాయిదా

వివరాలు లోపలి పేజీల్లో

## నిత్యావసరాల్లో కల్తీ చేస్తే
# కఠిన చర్యలు

నిరంతర నిఘా పెట్టండి, నిత్యం తనిఖీలు చేయండి

అధికారులకు సీఎం ఆదేశం

రాజమండ్రి పాల కల్తీ, శ్రీకాకుళంలో డయేరియాపై ఉన్నత సమీక్ష

**విజయవాడ, ఫిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు నిత్యం వినియోగించే ఆహార పదార్థాలపై కల్తీ నియంత్రణ అధికారులు దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.కాలం చెల్లిన పాలు, సంబంధిత ఉత్పత్తులపై నిరంతర నిఘా అవసరమన్నారు.శ్రీకాకుళం పట్టణంలో నీటి కలుషితం కారణంగా ప్రబలిన డయేరియా, రాజమండ్రిలో కల్తీ పాల కారణంగా పలువురు చనిపోయిన ఘటనలపై సీఎం చంద్రబాబు వర్చువల్ సమీక్ష చేశారు. అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో జరిగిన ఈ సమీక్షలో మంత్రులు పి.నారాయణ, డాక్టర్ నిమ్మల రామానాయుడు ,మున్సిపల్, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. రెండు ఘటనల్లో బాధితులకు అందుతున్న వైద్య సాయంపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రజల ప్రాణాలు పోవడానికి కారణమైన ఘటనల్లో బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశం సీఎం ఆదేశించారు. రెండు ఘటనలకు దారి తీసిన పరిస్థితులపై కారణాలను విశ్లేషించాలని సూచించారు. ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఘటన జరిగాక స్పందించడం వల్ల పెద్దగా ఉపయోగం ఉండదని, ముందస్తు పర్యవేక్షణ, అప్రమత్తత ద్వారా ఈ తరహా ఘటనలు జరగకుండా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల్లోని జిల్లా స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడితే నివారించవచ్చని సీఎం అన్నారు. ప్రతి ప్రభుత్వ విభాగంలో కింది స్థాయి యంత్రాంగాన్ని యాక్టివేట్ చేసేందుకు, ఆయా విభాగాల్లో పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రతి అధికారి క్షేత్ర స్థాయిలో పర్యటించాలని సీఎం ఆదేశించారు. ఒక్కో సందర్భంలో ఒక్కో శాఖపై ఆకస్మిక తనిఖీకి వెళ్లడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. కిందిస్థాయి అధికారులతో పాటు సంబంధిత శాఖల్లో జవాబుదారీ తనం పెరుగుతుందని...అప్పుడు ఇలాంటి ఘటనలు నివారించవచ్చని సీఎం స్పష్టం చేశారు. కలెక్టర్లు అంటే నిత్యం ప్రజల్లో ఉండాలని...అప్పుడే అనుకున్న మార్పు రాష్ట్ర స్థాయిలో చూపించగలమని సీఎం పేర్కొన్నారు. శ్రీకాకుళంలో తాగునీరు కలుషితం అయిన ఘటనలో ముందస్తు పర్యవేక్షణ, తనిఖీలు జరిగి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని సీఎం >>2



గురువారం పుష్కరాలపై మంత్రి ఉపసంఘం సమీక్షిస్తున్న దృశ్యం

మహా కుంభ మేళా తరహాలో
## గోదావరి పుష్కరాలు

అన్ని శాఖల సమన్వయంతో పనులు చేయాలి

నోడల్ అధికారులుగా జాయింట్ కలెక్టర్లు

ఇన్‌ఛార్జి మంత్రులు సమీక్షలు నిర్వహించాలి

సిఎం సమావేశానికి సర్వం సిద్ధం చేయాలి

మంత్రివర్గ ఉపసంఘం భేటీ

**విజయవాడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయం 5వ భవనంలోని సమావేశ మందిరంలో దేవాదాయ శాఖమంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి అధ్యక్షతన 2027 గోదావరి పుష్కరాలపై గురువారం మంత్రి వర్గ ఉప సంఘం భేటీ అయింది. సబ్ కమిటీ భేటీలో ప్రధానంగా 5 అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ముందుగా గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఆయా జిల్లా కలెక్టర్లు, శాఖలు రూపొందించిన పీపీటీలు, మంత్రుల >>2



'ఆపరేషన్ చిన్నారి తల్లి' పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డిజిపి హరీష్ కుమార్ గుప్తా

లైంగిక నేరాల నివారణే లక్ష్యం
## 'ఆపరేషన్ చిన్నారి తల్లి'

60 రోజుల్లో చార్జిషీట్

కేసుల విచారణపై ప్రత్యేక పర్యవేక్షణ

డిజిపి హరీష్‌కుమార్ గుప్తా వెల్లడి

# త్వరలో భారత్- ఇజ్రాయెల్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

అణు ఇంధనం, అంతరిక్ష రంగాల్లోనూ సహకారం,

సంయుక్త అభివృద్ధి, ఉత్పత్తిపై కలిసి సాగుతాం

ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పష్టీకరణ

జెరూసలెంలో నెతన్యాహుతో ద్వైపాక్షిక చర్చలు

భారతదేశ యుపిఐ వినియోగంపై ఒప్పందం

క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ భాగస్వామ్యం

రక్షణ నుంచి అంతరిక్షం వరకు మన బంధం చెక్కుచెదరనిది అని వ్యాఖ్య

ప్రపంచానికి మేలు చేసే గొప్ప శక్తులుగాభారత్- ఇజ్రాయెల్ : ప్రధాని మోడీ

ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఇసాక్ హెర్జోగ్‌తో భేటీ, భారత పర్యటనకు రావాలని ఆహ్వానం



## ఇన్‌స్టాలో మోడీ క్రేజ్
5లో
10 కోట్లు దాటిన ఫాలోయర్లు
తొలి రాజకీయ నేతగా సరికొత్త రికార్డు




నెల్లూరు మేయర్‌గా
## సుజాత

ఏకగ్రీవంగా ఎన్నిక

తెలుగుదేశం కైవసం

**నెల్లూరు కార్పోరేషన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలులో రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు గురువారం ప్రెసైడింగ్ ఆఫీసర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు అధ్యక్షతన మేయర్ ఎన్నిక కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసమావేశం ఉదయం 11గంటలకు ప్రారంభం కాగా డిప్యూటి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ 53వ డివిజన్ కార్పోరేటర్ దేవరకొండ సుజాత పేరును ప్రతిపాదించగా 25వ డివిజన్ కార్పోరేటర్ బద్దెపూడి >>2



విజయవాడ సిట్ కార్యాలయంలో సుదీర్ఘ విచారణ


ఆసుపత్రిలో వైద్య చికిత్సలు

కోర్టుకు తరలింపు

రిమాండ్

మద్యం కుంభకోణం కేసు
## అవినాష్ రెడ్డి లొంగుబాటు

**విజయవాడ,ఫిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న ముప్పిడి అవినాష్ రెడ్డి సిట్ ఎదుట లొంగిపోయారు. విజయవాడలోని సిట్ కార్యాలయానికి ఆయన తన న్యాయవాదితో కలిసి వచ్చారు. గతంలో ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించడంతో ముప్పిడి అవినాష్ రెడ్డి పరారీలో ఉన్నారు. ఇటీవల అవినాష్ ముందస్తు బెయిల్ పిటిషన్ ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించడానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం వెంటనే దర్యాప్తు అధికారి ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో అవినాష్ రెడ్డి ఇవాళ సిట్ ఎదుట లొంగిపోయారు. మద్యం కుంభకోణం కేసులో ఆయన ఏ7గా ఉన్నారు. మద్యం కుంభకోణం కేసులో నిందితుడు, విదేశాల్లో దాక్కున్న ముప్పిడి అవినాష్‌రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వడానికి ఇటీవల >>2



జారీ చేసిన గుంటూరు కోర్టు

పాట్నాలోనే ఎపి పోలీసులు మకాం

ట్రాన్సిట్ పిటిషన్‌ను తిరస్కరించిన పాట్నా కోర్టు

రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు
## సునీల్ నాయక్‌పై నాన్‌బెయిలబుల్ వారంట్

**గుంటూరు .ఫిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజకీయ, పోలీస్ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించిన రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసు సరికొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్‌కు సంబంధించి గుంటూరు న్యాయస్థానం అత్యంత కీలక నిర్ణయం తీసుకుంది. గత కొంతకాలంగా విచారణకు గైర్హాజరవుతున్న సునీల్ నాయక్‌పై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ప్రస్తుతం బీహార్‌లో ఐజీగా విధులు నిర్వర్తిస్తున్న నాయక్‌ను తీసుకొచ్చేందుకు ఏపీ పోలీసులు ఇప్పటికే పాట్నాలో పాగావేశారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎంపీ >>2

# ప్రతి ఎకరాకు నీరు

>> చేసే ప్రయత్నం గత పాలకులు చేశారని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. కుప్పంలోనూ ట్యాంకర్లు తీసుకువచ్చి కాలువలో నీళ్లు పోశారని అన్నారు. ఉత్త రాంధ్ర ప్రాజెక్టులపైనా గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని సీఎం ఆక్షేపించారు. రూ.2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర ప్రాజెక్టు లన్నీ దశలవారీగా పూర్తి చేస్తామని వివరించారు. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసి, డయాఫ్రం వాల్‌ను గోదాట్లో కలిపేశారని సీఎం వ్యాఖ్యానించారు. మళ్లీ ఆ ప్రాజెక్టును పరుగులు పెట్టించి పుష్కరాలకంటే ముందే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. అలాగే చింతలపూడి ఎత్తిపోతలను పూర్తి చేసి ఏలూరు, కృష్ణా జిల్లాల్లోని ఎగువ భూములకు నీరందించే చర్యలు చేపడతామన్నారు.

**ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరు**

రాష్ట్రంలోని అన్ని చిన్నా పెద్ద రిజర్వాయర్లలో 1312 టిఎంసిల మేర నిల్వ చేసుకునే అవకాశం ఉందని, ప్రస్తుతం 793 టిఎంసిల మేర నీటితో రిజర్వాయర్లు కళకళ లాడుతున్నాయని సీఎం చంద్ర బాబు అన్నారు. అందుకే పంట సీజన్‌ను ముందుకు జరిపేలా మే 15 నాటికే నారుమళ్లకు నీరు ఇచ్చేలా ప్రణాళిక చేస్తున్నామన్నారు. దీనికి అనుగుణంగా స్థానిక ప్రజాప్రతినిధులంతా రైతులను చైతన్యవంతులను చేయాలని స్పష్టం చేశారు. 16 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్‌తో దేశంలోనే అగ్రస్థానంలో ఏపీ ఉందని ముఖ్యమంత్రి వివరించారు. నీటి నిర్వహణ నుంచి పొదుపు చేసే వరకూ వివిధ కార్యక్రమాలు రైతులతో కూడిన నీటి వినియోగదారుల సంఘాలకు అప్పగిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాల పెంపునకు కూడా పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని.. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సగటున 7.3 మీటర్ల లోతున భూగర్భజలాలు ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న జల సంరక్షణా చర్యల కారణంగా సగటున 6 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయన్నారు. తద్వారా చాలా ప్రాంతాల్లో విద్యుత్ మోటార్ల ద్వారా విద్యుత్ వినియోగం కూడా తగ్గిందని, రూ 91 కోట్ల మేర విద్యుత్ కూడా ఆదా అయ్యిందని వివరించారు. నదులు పారే చివరి రాష్ట్రంగా ఏపీకి ఉండే నీటి భద్రత మరే రాష్ట్రానికీ లేదన్నారు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని, తిరుమలలో 89శాతం మేర పచ్చదనం ఉందన్నారు.

**పోలవరం-నల్లమల సాగర్ లింకు రెండు రాష్ట్రాలకూ లాభమే**

పోలవరం - నల్లమల సాగర్ అనుసంధాన ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని, పొరుగు రాష్ట్రం దీనిపై అభ్యంతరాలను తెలియచేయాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శాసనసభలో వ్యాఖ్యానించారు. గోదావరి నుంచి వృథాగా సముద్రం లోకి వెళ్లే వరద జలాలను మాత్రమే తరలించేలా ఈ ప్రాజెక్టు చేపడ్తున్నామని అన్నారు. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా, దీనికి తాము ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుతో రెండు తెలుగు రాష్ట్రాలకూ మేలు జరుగుతుందన్నారు. గత పాలనలో గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోతే వాటిని పెట్టేందుకు కూడా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని, పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినా దానిని గుర్తించలేని పరిస్థితి సీఎం ఎద్దేవా చేశారు. తాను చేయని తప్పుకు అరెస్టు చేసిన తనను 53 రోజుల పాటు జైల్లో పెట్టారని సీఎం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రతి ఎకరాకూ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతోనే పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. నీటి భద్రతను ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యల్ని తీసుకువస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రతీ ఎకరాకు సాగునీరు, ప్రతీ ఇంటికీ సాగునీరు, పరిశ్రమలకు నీరు ఇచ్చేలా సంకల్పంతో పనిచేస్తున్నామని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# సునీల్ నాయక్‌పై నాన్‌బెయిలబుల్ వారంట్

>> రఘురామను అరెస్ట్ చేసిన సమయంలో, కస్టడీలో ఆయనపై అమానుషంగా భౌతిక దాడి జరిగిందన్న ఆరోపణలపై నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా పోలీసులు నిన్న కోర్టులో వారెంట్ పిటిషన్ దాఖలు చేయగా, నిందితుడి సహాయ నిరాకరణను పరిగణనలోకి తీసుకున్న కోర్టు తక్షణమే అరెస్ట్ వారెంట్‌కు పచ్చజెండా ఊపింది. అయితే, బీహార్‌లో సునీల్ నాయక్‌పై అరెస్ట్ ప్రక్రియ ఉత్కంఠకు దారితీస్తోంది. ఇప్పటికే ఏపీ పోలీసు బృందం పాట్నాలో ఆయనను అదుపులోకి తీసుకుని, ఏపీకి తీసుకొచ్చేందుకు అక్కడి కోర్టులో ట్రాన్సిట్ పిటిషన్ వేయగా ఆ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. అంతేకాదు, నెల రోజుల పాటు ఆయనపై ఎలాంటి చర్యలు కూడా తీసుకోవద్దని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన ఎవరికీ అందుబాటులో లేకుండా ఉన్నట్టు సమాచారం. తాజాగా గుంటూరు కోర్టు సునీల్ నాయక్‌పై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీచేసిన నేపథ్యంలో, ఏపీ పోలీసులు మరింత పకడ్బందీగా అడుగులు వేస్తున్నారు. ఆ ఐపీఎస్ అధి కారిని పట్టుకునేందుకుబీహార్‌పోలీస్‌యంత్రాంగం సహకారం కోరుతూ, వీలైనంత త్వరగా ఆయనను గుంటూరుకోర్టులో ప్రవేశపెట్టాలని భావిస్తున్నారు.

# సిట్ ఎదుట అవినాష్‌రెడ్డి లొంగుబాటు

>> సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆయన వచ్చి దర్యాప్తు అధికారి ముందు లొంగిపోవాలని ఆదేశించింది. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించడానికి నిరాకరించింది. మద్యం కుంభకోణంలో ఏ7గా ఉన్న తనకు ముందస్తు బెయిల్ నిరాకరిస్తూ ఏపీ హైకోర్టు జనవరి 29న ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయన వేసిన పిటిషన్‌పై విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చిల నేతృతంలోని ధర్మాసనం ఈ మేరకు ఆదేశించింది. ఈ కేసులో తొలుత పిటిషనర్ అవినాష్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు వినిపించారు.

ఈ కేసులో ఇప్పటికే పిటిషనర్ సోదరుడు జైల్లో ఉన్నారని, ఛార్జిషీట్ కూడా దాఖలైందని, విదేశాల నుంచి తిరిగి రావాలని నిర్దేశిస్తూ ఎల్వోసీ కూడా జారీ చేశారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ అవినాష్‌రెడ్డి విదేశాలకు ఎప్పుడు వెళ్లారని ప్రశ్నించారు. 2025 ఫిబ్రవరిలో వెళ్లారని, ఛార్జిషీట్ జులై 19న దాఖలు చేశారని సిద్ధార్థ దవే చెప్పారు. 2024 ఆగస్టు నుంచి 2025 జనవరి వరకూ ఆయన దర్యాప్తునకు సహకరించారని పేర్కొన్నారు. సీజేఐ సూర్యకాంత్ స్పందిస్తూ దాదాపు ఏడాది నుంచి పరారీలో ఉన్నారు కదా? విదేశాలకు వెళ్లడానికి మీకు ఏ కోర్టు అనుమతి ఇచ్చింది? ఇప్పుడు ఏ దేశంలో ఉన్నార్రు అని ప్రశ్నించారు. పిటిషనర్ విదేశాలకు వెళ్లేటప్పటికి నిందితుడిగా లేడని, ఆయన్ను 2025 ఏప్రిల్ 22న నిందితుడిగా చేర్చారని, ప్రస్తుతం ఆయన శ్రీలంకలో ఉన్నారని దవే వెల్లడించారు. అవినాష్‌రెడ్డి కస్టోడియల్ విచారణ అవసరమన్న కారణంతో హైకోర్టు ముందస్తు బెయిల్‌కు నిరాకరించిందని, అయితే ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలైనందున కస్టోడియల్ విచారణ అవసరం లేదని దవే పేర్కొన్నారు. సీజేఐ స్పందిస్తూ అవినాష్‌రెడ్డి ఇలా చట్టాన్ని ఏమార్చడానికి ప్రయత్నించినప్పుడు మేమెందుకు రక్షణ కల్పించాలి? మీ సోదరుడు ఇప్పటికే అరెస్టయిన సంగతి మీకు తెలుసు. మిమ్మల్ని కూడా నిందితుడిగా చేరుస్తారని తెలిసిన వెంటనే పారిపోయార్రు అని పేర్కొన్నారు. సిద్ధార్థ దవే స్పందిస్తూ పిటిషనర్ 26వ తేదీన విదేశాల నుంచి రావడానికి సిద్ధంగా ఉన్నారని, అందువల్ల దర్యాప్తు అధికారులు ఎల్‌ఓసీని స్తంభింపజేయాలని కోరారు. అందుకు సీజేఐ నిరాకరించారు. ఎయిర్‌పోర్టులో మీకు రెడ్ కార్పెట్ పరవడం కుదరదు, వెంటనే లొంగిపోండి అని తేల్చిచెప్పారు. పిటిషనర్‌కు లొంగిపోయేంత అవకాశం ఉండదని, ఎయిర్‌పోర్టులోనే అరెస్ట్ చేస్తారని ఆయన న్యాయవాది అన్నారు. "అరెస్ట్ చేయనివ్వండి" అని సీజేఐ స్పష్టం చేశారు. పిటిషనర్ వచ్చి కోర్టు ముందు లొంగిపోతారని న్యాయవాది కోరినా సీజేఐ తిరస్కరించారు. అతనికి అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పించడం లేదని స్పష్టం చేశారు. అవినాష్‌రెడ్డి భారత్‌కు తిరిగి వచ్చిన వెంటనే దర్యాప్తు అధికారి ముందు లొంగిపోవాలని ఆదేశించారు. ఆ తర్వాత అతని రెగ్యులర్/ మధ్యంతర బెయిల్‌ను చట్టప్రకారం పరిశీలిస్తామని స్పష్టం చేశారు. కేసు తదుపరి విచారణను మార్చి 12కు వాయిదా వేశారు. ఈ క్రమంలోనే మద్యం కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న ముప్పిడి అవినాష్ రెడ్డి నేడు విజయవాడలోని సిట్ ఎదుట లొంగిపోయారు.

# మహా కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

>> సలహాలు, సూచనలు తదితర అంశాలపై చర్చ నిర్వహించి నిర్ణయాలు తీసుకున్నారు. మహా కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహించాలని మంత్రుల బృందం నిర్ణయం తీసుకున్నారు. పుష్కరాలకు ఈ సారి 10 కోట్లకు మందికి పైగా భక్తులు వస్తారని అంచనా వేశారు.

2027 జూన్ 26 నుండి జులై 7 వరకు జరిగే గోదావరి పుష్కరాలు 6 జిల్లాలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 4516 మీటర్ల మేర 373 స్నాన ఘట్టాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తూర్పు గోదావరిలో 102, పశ్చిమ గోదావరి 40, కోనసీమ 175, ఏలూరు 36, కాకినాడ 5, పోలవరం జిల్లాలో 11 మొత్తంగా 369 స్నాన ఘట్టాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ఎపిలో మొదటి గోదావరి పుష్కర స్నాన ఘట్టం పోలవరం జిల్లాలోని గుండాల కాగా చివరిది కోనసీమ జిల్లాలోని అంతర్వేది, బలుసుతిప్ప, కాకినాడ జిల్లాలో గోవలంక ఘాట్, పశ్చిమ గోదావరిలో నర్సాపురం ఘాట్ అని మంత్రులు తెలిపారు. పుష్కరాల ప్రధాన రోజుల్లో(తొలి, వీకెండ్, అమావాస్య) దాదాపు కోటి మంది భక్తులు వస్తారని అంచనా. పవిత్ర స్నానం రోజు 2.25 కోట్లు వస్తారని అంచనా వేశారు. భక్తుల సౌకర్యార్థం పిండ ప్రదానం ఘాట్లు, శానిటేషన్ ప్రక్రియ, రోడ్లు, వాటర్ తదితర విషయాల్లో పక్కా ప్రణాళిక ఉండాలని నిర్ణయంతో పాటు పుష్కరాలకు వచ్చే భక్తులు రెండు, మూడు రోజులు అక్కడే ఉండేలా టెంట్ సిటీలు, హోమ్ స్టేల ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. భక్తుల భద్రతకు పెద్దపీట వేయాలని నిర్ణయం తీసుకున్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు పనులు, ఖర్చుల అంచనాలు సిద్ధం చేశామన్నారు.

మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు నిర్వహించే ఆరు జిల్లాల్లో కేవలం 3 జిల్లాలోనే 9.60 కోట్ల మంది వచ్చే అవకాశం ఉందని అన్నారు. అందుకు తగినవిధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాజమండ్రి, కొవ్వూరు ఘాట్లకు భక్తులు ఎక్కువ వచ్చే అవకాశం ఉందని అంచనా ఉందన్నారు. తదుపరి పుష్కరాల సమీక్షను రాజమహేంద్రవరం కేంద్రంగా ఉంటే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. భక్తులు పుష్కర ఘాట్‌ల వద్దకు చేరుకోవడానికి రోడ్లకు మరమత్తులు చేయడం, అవసరమైన చోట వెడల్పు చేయడం చేయాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఆరు జిల్లాల్లోని జేసీలు నోడల్ అధికారులుగా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. పుష్కర ఏర్పాట్ల వివరాలను ముఖ్యమంత్రితో సమావేశానికి ముందే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులు పెద్ద సంఖ్యలో దైవదర్శనాలు చేసుకుంటారని, అందుకనే 391 ఆలయాల్లో మైనర్ రిపేర్లతో పాటు 43 ఆలయాలను రెనోవేషన్ చేయనున్నామని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి తెలిపారు.

మంత్రి నారాయణ మాట్లాడుతూ తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పట్టణాలు, నగరాల బ్యూటిఫికేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పుష్కర ఘాట్లను హడావుడిగా తక్కువ సమయంలో చేయడం వల్ల వాటి నాణ్యత లోపిస్తుందని, కావున ఈసారి తగిన సమయం ఉన్నందున ముందుగానే ఘాట్‌ల మరమత్తులు, కొత్త నిర్మాణాలు చేయడతామని చెప్పారు. మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి మట్లాడుతూ 3000 కి. మీ ల రహదారులు నిర్మించాలంటే ఇప్పటి నుండే పనులు మొదలు పెట్టాల్సి ఉంటుందన్నారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాల ముందస్తు ఏర్పాట్లకు బడ్జెట్‌లో రూ. 60కోట్లు కేటాయించామన్నారు. తూర్పు గోదావరిలో విజ్జేశ్వరం నుండి పశ్చిమ గోదావరిలోని సిద్ధాంతం వరకు ఉన్న రోడ్డును బాగు చేయాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పుష్కరాలకు వచ్చే బస్సు రూట్లు, ట్రాఫిక్‌కు అంతరాయము కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలు జరిగే ప్రాంతాల్లో 4800 రూమ్‌లు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, ఏ ఘాట్‌లో స్నానం చేసినా ఒకటే పుణ్య ఫలం వస్తుందని ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావుతో ఈ అంశంపై అవగాహన కల్పిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జూన్ లో గోదావరి పుష్కరాల కర్టెన్ రైజర్ ప్రోగ్రాం భారీ ఎత్తున రాజమహేంద్రవరంలో నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ఈసమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొనగా, పుష్కరాలు జరిగే 6 జిల్లాల కలెక్టర్లు వర్చువల్‌గా పాల్గొన్నారు.

# 'ఆపరేషన్ చిన్నారి తల్లి'

**విజయవాడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చిన్నారులపై లైంగిక దాడుల నివారణకు ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా "ఆపరేషన్ చిన్నారి తల్లి" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. గురువారం డిజిపి కార్యాలయంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో దీనికి సంబంధించిన పోస్టర్‌ను డిజిపి ఆవిష్కరించారు. 'సురక్షిత బాల్యంతోనే సుస్థిర అభివృద్ధి' ట్యాగ్ లైన్‌తో చిన్నారి - తల్లి కార్యక్రమం. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ చిన్నారులపై లైంగిక నేరాల నివారణే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. చిన్నారులు, మహిళలపై తరచూ లైంగిక నేరాలకు పాల్పడే నేరస్తులు, మాదకద్రవ్యాల బానిసలు, అనుమానాస్పదంగా సంచరించే అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు హానికరమైన ప్రదేశాలలో నివసించే బాలికలను గుర్తించి.. వారి తల్లులను అనుమానాస్పద వ్యక్తులు పట్ల అప్రమత్తం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశమని డిజిపి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోక్సో కేసుల్లో నిందితుల అరెస్టుల్లో జీరో పెండెన్సీ సాధించడం, గత ఐదేళ్లుగా మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడుతున్న నేరగాళ్లపై 'సెక్సువల్ అఫెండర్స్ షీట్స్' (ఎస్ఓఎస్) తెరవడం, పాఠశాలలు, అంగన్‌వాడీలు, హాస్టళ్లలో 'గుడ్ టచ్ బ్యాడ్ టచ్'లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరగుతుందన్నారు. చిన్నారులు, మహిళలపై లైంగిక నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, రాత్రి గస్తీ నిర్వహించడం ద్వారా లైంగిక నేరాల అదుపునకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడే వారిపై నిర్ణీత వ్యవధిలో దర్యాప్తును పూర్తి చేసి, 60 రోజుల్లో చార్జిషీట్లు దాఖలు, స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా శిక్షల శాతాన్ని పెంచేందుకు, వేగవంతంగా అమలుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. డిజిపి నేతృత్వంలో ఐజి బి.రాజకుమారి పర్యవేక్షణలో తాడేపల్లిలో నూతన మహిళా, శిశు భద్రత కార్యాలయం ఈ కార్యక్రమ అమలును పర్యవేక్షిస్తుంది. రాష్ట్రంలోని పోలీసు కమిషనరేట్లు, జిల్లా ఎస్పీలు 48 గంటల్లో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిందిగా డిజిపి ఆదేశించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ 'స్పీడ్ ట్రయల్ మానిటరింగ్' కార్యక్రమం ద్వారా చిన్నారులపై అత్యాచారాలకు, అఘాయిత్యాలకు పాల్పడిన నిందితులకు కఠిన శిక్షలు అమలు, లైంగిక నేరాలను నివారించి, నేరస్తులకు కఠిన శిక్షలు పడే విధంగా ఈ కార్యక్రమం రూపొందించబడిందని డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. చిన్నారుల భద్రతకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ కట్టుబడి ఉందని డిజిపి హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డిజి (శాంతి భద్రతలు) ఎన్. మదుసూదన రెడ్డి, ఐజి బి. రాజకుమారి (ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్), ఎస్పీ శ్రీదేవిరావు, తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



వైద్యారోగ్య శాఖ పై వర్చువల్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

# నిత్యావసరాల్లో కల్తీ చేస్తే కఠిన చర్యలు

>> అభిప్రాయపడ్డారు. సీఎంతో సమీక్ష సందర్భంగా శ్రీకాకుళం జిల్లా, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ శాఖ అధికారులు రెండు ఘటనల్లోని ప్రస్తుత పరిస్థితులను వివరించారు. డయేరియా ఘటనపై శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..."ఇప్పటి వరకూ 129 డయేరియా కేసులు నమోదు అయ్యాయి. ప్రస్తుతం 107 మందికి వివిధ ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నాం. ఆరోగ్యం మెరుగువ్వటంతో 20 మందిని ఆస్పత్రుల నుంచి డిశ్చార్జి అయ్యారు. డయేరియా పరిస్థితిని ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. పైపుల ద్వారా జరుగుతున్న నీటి సరఫరాను నిలుపుదల చేసి ట్యాంకర్ల ద్వారా అందిస్తున్నాం. నాలుగు ఇంజనీరింగ్ బృందాలు వివిధ ప్రాంతాల్లో 40 లీకులను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. 150 మంది సిబ్బంది, 7 జేసీబీలు, 2 బాబ్ కాట్ యంత్రాలు, 10 ట్రాక్టర్ల సాయంతో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాం. ఇవాళ రాత్రిలోగా విశాఖ నుంచి మొబైల్ టెస్టింగ్ ల్యాబ్‌ను శ్రీకాకుళానికి తరలిస్తున్నాం. ప్రభావిత ప్రాంతాల్లో 24 గంటలూ అందుబాటులో ఉండేలా మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నాం. పారామెడిక్స్‌ను అందుబాటులో ఉంచాం. రిమ్స్, కిమ్స్, శ్రీకాకుళం జెమ్స్‌లో ప్రత్యేక వార్డుల ద్వారా డయేరియా రోగులకు చికిత్స అందిస్తున్నాం. నెఫ్రాలజీ నిపుణులు, ఇతర వైద్య నిపుణులను కూడా ఈ ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచాం. డయేరియా వ్యాప్తికి కారణం ఏమిటన్న దానిపై విచారణ చేస్తున్నాం. డోర్ టూ డోర్ సర్వే చేసి శానిటేషన్ కిట్‌ను అందజేస్తున్నాం. స్థానికులు వాటర్ ట్యాంకులు క్లీన్ చేయకపోవడం, పైప్ లైన్ల డ్రైన్లు క్రాస్ అవ్వడంతో పాటు వాటర్ ప్రెజర్ లేదని మోటార్లు పెట్టి నీటిని తీసుకోవడం వల్ల కలుషిత నీరు ఇళ్లకు చేరిందని" అధికారులు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో కల్తీ పాల ఘటన, బాధితులకు అందుతోన్న వైద్య సాయంపై సీఎంకు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ వివరించారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ. ఈ నెల 22 తేదీ జరిగిన కల్తీ పాల ఘటన వెలుగులోకి వచ్చింది. 20 మంది కల్తీ పాల కారణంగా అనారోగ్యం పాలయ్యారు. ఈ వ్యవహారంలో ఐదుగురు మృతి చెందారు. 15 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కల్తీ పాల సరఫరా జరిగిన చౌడేశ్వరీ నగర్, స్వరూప్ నగర్‌లో 9 వైద్య బృందాలను నియమించాం. 110 ఇళ్లను సందర్శించి 315 మంది నుంచి రక్త నమూనాలు కూడా సేకరించి విశ్లేషిస్తున్నాం. కల్తీ పాలను సేవించిన 957 మందిని ప్రతీ రోజూ పరీక్షిస్తున్నాం. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి రూ.10 లక్షల ఆర్థిక సాయం కూడా అందించాం. ఈ ప్రాంతాల్లో ఎమర్జెన్సీ వైద్య బృందాలను కూడా అందుబాటలో ఉంచాం. ఈ ఘటనలో నిందితుడైన పాల సరఫరాదారు అడ్డాల గణేశ్వరరావుపై క్రిమినల్ కేసు నమోదు చేసి కస్టడీకి తీసుకుని విచారణ చేస్తున్నాం. అసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో 8 మంది పరిస్థితి ఇప్పటికీ క్రిటికల్‌గా ఉందని...ఇతర ప్రాంతల నుంచి వైద్య పరికరాలు తెప్పించి, నిపుణులైన డాక్టర్లను తీసుకొచ్చి వైద్యం అందిస్తున్నాం. మిగిలిన ప్రాణాలు కాపాడేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నాం" అని వివరించారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు కూడా తనిఖీ చేస్తున్నారని అధికారులు వివరించారు. సమీక్షలో మంత్రులు నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, నిమ్మల రామనాయుడుతో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లా నుంచి ఆన్ లైన్ విధానంలో రెండు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, శ్రీకాకుళం, రాజమండ్రి ఎమ్మెల్యేలతో పాటు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు.

# సోషల్‌మీడియా వేదికలు కంటెంట్ సృష్టికర్తతో రాబడులు పంచుకోవాల్సిందే..

## కేంద్ర సమాచార మంత్రి అశ్వినివైష్ణవ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు తమ ఆదాయాన్ని కంటెంట్ సృష్టించేవారితో న్యాయబద్ధంగా పంచుకోవాల్సిందేనని కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. జర్నలిస్టులు, సంప్రదాయ మీడియా సంస్థలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, విద్యావేత్తలు, పరిశోధకులు ఇలా ఎవరైనా సరే, కంటెంట్ సృష్టిస్తే వారికి ఆదాయంలో సరైన వాటా దక్కాల్సిందేనని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్లాట్‌ఫామ్‌లు ఇతరులు అప్‌లోడ్ చేసే కంటెంట్ ద్వారా గణనీయంగా ప్రయోజనం పొందుతున్నాయని, అందుకే కంటెంట్ సృష్టికర్తలకు కూడా వారి సరైన వాటా దక్కాలని ఆయన పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లోని కంటెంట్ క్రియేటర్ల నుంచి మొదలుకొని, తమ పరిశోధనలను పంచుకునే ప్రొఫెసర్ల వరకు అందరికీ ఈ న్యాయం జరగాలన్నారు. ఆదాయ పంపిణీలో న్యాయబద్ధతను తీసుకురావడం ద్వారా దేశంలో డిజిటల్ కంటెంట్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల జవాబుదారీతనం, పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేస్తున్న తరుణంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ గతేడాది ఐటీ రూల్స్ 2021కి కీలక సవరణలు ప్రతిపాదించింది. పెరిగిపోతున్న డీప్‌ఫేక్‌లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా సృష్టించిన తప్పుడు సమాచారాన్ని అరికట్టడమే ఈ సవరణల లక్ష్యం. ఈ ముసాయిదా నిబంధనల ప్రకారం ఫేస్‌బుక్, యూట్యూబ్, స్నాప్‌చాట్ వంటి పెద్ద సోషల్ మీడియా సంస్థలు (50 లక్షలకు పైగా వినియోగదారులు ఉన్నవి) ఏఐ ఆధారిత కంటెంట్‌ను స్పష్టంగా లేబుల్ చేయాలి. వీడియోలు లేదా చిత్రాలైతే కనీసం 10 శాతం డిస్‌ప్లేను, ఆడియో అయితే మొదటి 10 శాతం వ్యవధిని ఈ లేబుల్ కవర్ చేయాలి. ఈ కంటెంట్‌కు శాశ్వత మెటాడేటా లేదా ఐడెంటిఫైయర్ జోడించాలని, దానిని మార్చడానికి లేదా తొలగించడానికి వీల్లేదని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఒకవేళ ఏదైనా ప్లాట్‌ఫామ్ ఉద్దేశపూర్వకంగా లేబుల్ లేని ఏఐ కంటెంట్‌ను అనుమతిస్తే, అది ఐటీ చట్టం ప్రకారం తగిన శ్రద్ధ పాటించడంలో విఫలమైనట్లు పరిగణించబడుతుంది.

# చొరబాటుదారుల్ని దేశం నుంచి తొలగిస్తాం..

## బీహార్ నుంచే ప్రారంభిస్తామన్న అమిత్ షా



**పాట్నా, ఫిబ్రవరి 26:** చొరబాటుదారుల నుంచి విముక్తి అంటే కేవలం ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లను తొలగించడమే కాదని భారత నేల నుంచి ప్రతి ఒక్క చొరబాటుదారుడిని తొలగించే కార్యక్రమాన్ని అమలు చేయాలని కేంద్రం నిశ్చయించుకుందని కేంద్రహోంమంత్రి అమిత్‌షా అన్నారు. బీహార్‌లోని సీమాంచల్‌లో అమిత్ షా పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో సీమాంచల్ నుంచే చొరబాటుదారులను ఏరివేస్తామని వెల్లడించారు. ఈ రోజు భారత విప్లవకారుడు వీర్ సావర్కర్ వర్ధంతి. వీర్ సావర్కర్ స్వాతంత్ర్య పోరాటంలో అసమాన యోధుడు మాత్రమే కాదు. అపారమైన శక్తిని ప్రదర్శించిన నిర్భయ దేశభక్తుడు కూడా. తన సాహిత్యం ద్వారా దేశవ్యాప్తంగా దేశభక్తిని రగిలించారు. ప్రాథమిక సూత్రాలను ప్రతిబింబించే నాయకుడు. అంటరానితనాన్ని నిర్మూలించినా, భాషల శుద్ధి చేసినా, స్వచ్ఛమైన జాతీయవాద దృక్పథమైనా వీర్ సావర్కరే వీటన్నింటికీ అపారమైన కృషి చేశారు. తన మరణం వరకు అలాగే కొనసాగారు. ఈ రోజు మొత్తం దేశం తరఫున మన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు వీర్ సావర్కర్‌కు నివాళులు అర్పిస్తున్నాను అని అమిత్ పేర్కొన్నారు.

# నెల్లూరు మేయర్‌గా సుజాత

>> నరసింహాగిరి మేయర్‌ను బలపరిచారు. ఇతర నామినేషన్‌లు రానందున ప్రెసైడింగ్ ఆఫీసర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు 53వడివిజన్ కార్పోరేటర్‌ను మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం ప్రెసైడింగ్ ఆఫీసర్ నూతనంగా ఎన్నికైన మేయర్ దేవరకొండ సుజాతకు ఎన్నిక పత్రం అందజేశారు. మాజీ మేయర్ స్రవంతి ప్రత్యేక సమావేశంకు హాజరుకాగా వైఎస్ఆర్ కార్పోరేటర్లు మేయర్ ఎన్నిక సమావేశంలో పాల్గొనలేదు. అనంతరం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, డిప్యూటి మేయర్‌లు, కమిషనర్ వై.నందన్, అన్ని విభాగాల ఉన్నతాధికారులు,కార్పోరేటర్లు ఎన్నికైన మేయర్ దేవరకొండ సుజాతను అభినందించారు.

## వారం - వర్జ్యం

27-02-2026, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
ఏకాదశి రా.10.34
ఆరుద్ర ఉ.10.49
వర్జ్యం : రా.10.12-11.43
దు.ఉ.8.49-9.36, మ.12.45-1.32
శుభసమయం:ఉ.5.00-6.00,సా.6.00-7.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** మీరు చేయని పొరపాటుకు మిమ్ములను దోషులుగా నిర్ణయించే విషయములో తగు జాగ్రత్తలను పాటించండి.

**వృషభం:** ఆధ్యాత్మిక కార్యక్రమములకు, శుభకార్యములకు, ధనమును బాగా ఖర్చు చేస్తారు. బదిలీలు. వాహన సౌలభ్యం.

**మిథునం:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. నూతన భాషలను అభ్యసించే ప్రయత్నాలు చేస్తారు. వస్త్రలాభం.

**కర్కాటకం:** వృత్తి యందు బాధ్యతలు పెరగటంతో సమయమునకు విశ్రాంతిని తీసుకోలేరు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**సింహం:** వివాదాస్పద వ్యవహారములు పరిష్కారమౌతాయి. టెండర్స్ అతి కష్టము మీద మీకు అనుకూలముగా వస్తాయి.

**కన్య :** పెట్టుబడి పెట్టినవారికి ఏకకాలంలో భాగములను ఇవ్వవలసివస్తుంది. అనేక నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**తుల :** వ్యాపారములో అధునాతన సాంప్రదాయములను సంస్కరణలను ప్రవేశపెడతారు. ఆర్థికాభివృద్ధిని సాధిస్తారు.

**వృశ్చికం:** సమన్యాయంతో వ్యవహరిస్తారు. హక్కుల కోసం పోటీపడతారు. మనోధైర్యం కలిగి ఉంటారు.వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**ధనుస్సు:** చిన్ననాటి స్నేహితులను, తండ్రి సమకాలికులను కలుసుకొనుట జరుగు తుంది. కొన్ని బృహత్కార్యములు మనోవృత్తుత కారణిస్తారు.

**మకరం:** అనుకూలం ఉండి సమాచారము అందని లోపముల వలన ఆత్మీయులకు సాయపడలేకుండుట విచారిస్తారు.

**కుంభం:** సహోదర వర్గముతో విరోధములను సాధించు యత్నములు ఓ దశకు చేరుకుంటాయి. విరోధయత్నాలు.

**మీనం:** ముఖ్యమైన కార్యక్రమముల చర్చలు, ఆయా చేయ పనులు వాయిదా పడుతాయి. శుభవార్తలు అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివకృష్ణ, కోఠి, హైదరాబాద్



# ట్రంప్ బెదిరింపులతోనే అమెరికాతో ట్రేడ్ డీల్

## కేరళంలోని కన్నూర్‌లో రాహుల్‌గాంధీ

**తిరువనంతపురం, ఫిబ్రవరి 26:** ట్రంప్ బెదిరింపులతోనే అమెరికాతో ప్రధాని మోడీ వాణిజ్య ఒప్పందం చేసుకున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. కేరళంలోని కన్నూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో రాహుల్‌గాంధీ ప్రసంగించారు. అమెరికన్ రైతులు భారతదేశంలో సోయాబీన్, మొక్కజొన్న, పండ్లను అమ్మడానికి అనుమతించడం ఏ భారతీయ ప్రధాన మంత్రి కూడా ఇలా అనుమతించరు. భారతదేశ పునాదిని బిజెపి నాశనం చేయబోతోంది.

నాలుగు నెలలుగా భారతదేశం, అమెరికా వాణిజ్య ఒప్పందం నిలిచిపోయింది. భారత ప్రభుత్వం అమెరికన్ కంపెనీలకు భారత వ్యవసాయాన్ని తెరవడానికి ఇష్టపడలేదు. కాని అధ్యక్షుడు ట్రంప్ ప్రధానమంత్రి మోడీని బెదిరించారు. దీంతో లొంగిపోయారు. పార్లమెంట్‌లో రాష్ట్రపతి ప్రసంగంపై వారు నన్ను మాట్లాడనివ్వలేదు.

అమిత్ షా లేచారు. ప్రధానమంత్రి మోడీ నన్ను మాట్లాడనివ్వలేదు. వారు నన్ను ఎందుకు ఆపారు? ఎందుకంటే భారత ప్రధాని మోడీ చిక్కుకున్న రెండు సమస్యల గురించి నేను మాట్లాడబ తున్నానని వారికి తెలుసు. ఎప్‌స్టీన్ ఫైల్స్, అమెరికాలో అదానీ కేసు గురించి అని అన్నారు. అదానీ సాధారణ కంపెనీ కాదు. అదానీ బిజెపికి, భారత ప్రధానమంత్రికి ఆర్థిక మౌలిక సదుపాయాలు. మోడీకి ముప్పు చాలా స్పష్టంగా ఉంది అని అన్నారు.

# తిరుమల మొదటి ఘాట్‌లో ప్రమాదం

## - తమిళనాడు భక్తుడు మృతి

**తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ఒకసారి కాదు...ఏకంగా రెండుసార్లు (టైమ్‌స్లాట్ టోకెన్, సర్వదర్శనంలో)వేర్వేరు సమయాల్లో తనివితీరా దర్శించుకున్నారు. బుధవారం మధ్యాహ్నం మొదటగా,గురువారం తెల్లవారు జామున రెండవసారి శ్రీవారిని దర్శించుకుని ఆలయం వెలుపలకు వచ్చారు. దైవదర్శనానంతరం తిరుగు ప్రయాణంలో గురువారం ఉదయం మొదటి ఘాట్‌లో జరిగిన ప్రమాదంలో ఒక భక్తుడు మృతి చెందగా మరొకడు తీవ్రగాయాలతో స్విమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. తిరుమల ట్రాఫిక్ పోలీసుల కథనం మేరకు.....తమిళనాడు వేలూరు సమీపంలో వ్యాపారం చేసుకుంటున్న నటరాజ సుబ్రమణ్యం(64), అతని స్నేహితుడు మురళీమునిరత్నం(62)ఇద్దరూ కలసి బుల్లెట్‌పై మంగళవారం స్వగ్రామం నుండి తిరుపతికి వచ్చారు. అలిపిరి భూదేవికాంప్లెక్స్ వద్ద టైమ్‌స్లాట్ టోకెన్ పొంది తిరుమలకు చేరుకున్నారు. బుధవారం మధ్యాహ్నం ఒకసారి ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. మళ్ళీ రెండవసారి బుధవారం అర్ధరాత్రి సర్వదర్శనం క్యూలైన్‌లో నుండి ఆలయంలోనికి వెళ్ళారు. గురువారం ఉదయం తిరుమలేశుని దర్శనం చేసుకున్నారు.ఇద్దరూ బుల్లెట్‌పై తిరుగుప్రయాణమై తిరుమల మొదటి ఘాట్‌లో దిగుతుండగా 30వ మలుపు వద్ద అదుపుతప్పి రైలింగ్‌ను ఢీ కొన్నారు. వాహనం క్రింద పదిఅడుగుల లోతులో పడింది. బండరాయిపై పడటంతో సుబ్రమణ్యం తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చున్న మునిరత్నంకు గాయాలయ్యాయి. అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రుడ్ని తిరుపతి స్విమ్స్‌కు తరలించారు.



## రేపు తిరుపతికి సిజెఐ జస్టిస్ సూర్యకాంత్

**తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాత వార్తప్రతినిధి:** తిరుపతి రూరల్ జిల్లా కలెక్టరేట్ సమీపంలోని దామినేడు వద్ద నూతన జిల్లా కోర్టు భవన నిర్మాణానికి భూమి పూజ జరగనుంది.ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిజస్టిస్ సూర్యకాంత్ రేపు విచ్చేస్తున్నారు. మార్చి 1 ఆదివారం ఈ భూమిపూజ నిర్వహిస్తారు. సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ రేపు తిరుపతికి వస్తున్నారు. తిరుపతి అదనపు జిల్లా జడ్జి జస్టిస్ గురునాథం, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సంయుక్తకలెక్టర్ ఆర్. గోవిందరావు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, విమానాశ్రయడైరెక్టర్ భూమి నాథన్, డి ఆర్‌ఒ నరసింహులు, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్ డి ఒలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, డిఎస్పీ లతో గురువారం సాయంత్రం కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ పర్యటన ఏర్పాట్ల సమీక్షించారు. భద్రత, పారిశుద్ధం, వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్, ఇతర సౌకర్యాలను పకడ్బందీ నిర్వహించాలని, పోలీసు, అగ్నిమాపక అధికారులు ఇతర సంబంధిత అధికారుల సమన్వయంతో కట్టుదిట్టమైన బందోబస్తు, కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. భూమి పూజకు ప్రధాన న్యాయమూర్తితో పాటు ఇతర న్యాయ మూర్తులు పాల్గొననున్నారని తెలిపారు.

## తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూతలపాటి నాగభూషణం గుండెపోటుతో హఠాన్మరణం: మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి

**విజయవాడ.ఫిబ్రవరి 26.ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూతలపాటి నాగభూషణం గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. యువ నాయకుడి అకాల మరణం పట్ల రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాగభూషణంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ లోకేశ్ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో ఒక సంతాప సందేశాన్ని పోస్ట్ చేశారు. "తమ్ముడూ.. నువ్వు లేవని, ఇక రావని అంటే నమ్మడం కష్టంగా ఉంది. భూషణం అని పిలిస్తే.. ఈ అన్న ముందు వాలిపోయేవాడివి" అంటూ లోకేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడలో టీఎన్ఎస్ఎఫ్ కార్యక్రమాలను నాగభూషణం తన భుజాలపై వేసుకొని సమర్థంగా నిర్వహించారని, తెలుగు యువతకు ఆయన ఒక బలమని కొనియాడారు. "ఇంతలోనే అనారోగ్యం నిన్ను కాటేసింది" అంటూ విచారం వ్యక్తం చేశారు. నాగభూషణం ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. నాగభూషణం మృతి పట్ల పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.


**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**

e-Proc.NIT No.1269/51/E/TO/2025-26, Dt.25-02-2026

BT roads, CC Roads, CC Drains, CC culverts, Compound wall, Pipelines under 15th FC Grant, Est.Rs.647.78 Lakhs.

| | |
|---|---|
| Download start date & time | Dt.27-02-2026 from 3.30 P.M |
| Download end date & time | Dt.13-03-2026 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | Dt.13-03-2026 upto 4.00 P.M. |
| Bid opening date & time | Dt.13-03-2026 after 4.30 P.M. |

Contact Nos.9849908295, 9849907020. Further details can be seen at www.apeprocurement.gov.in.

Sd/- Commissioner


# ఆత్మకూరులో కల్తీ నెయ్యి గుట్టు రట్టు!

## అర్బన్ సీఐ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు

**ఆత్మకూరు ఫిబవరి 26 ప్రభాతవార్త :** నంద్యాల,జిల్లా ఆత్మకూరు పట్టణంలోని దుద్యాల రోడ్డు పాత ఈద్గా సమీపంలోని ఎరుకల కాలనీలో కల్తీ నెయ్యి తయారు చేస్తున్నారనే రాబడిన సమాచారం మేరకు గురువారం ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ మహేశ్వర్ రెడ్డి,జిల్లా విజిలెన్స్ ఇన్స్పెక్టర్ పవన్ కిషోర్,జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకట రాముడు,ఖాసిం వలి ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించి సుమారు 25 కేజీల మేర నెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. 8 కేజీల వరకు నెయ్యి తయారు



చేసేందుకు వినియోగిస్తున్న నెయ్యి గసిని స్వాధీనం చేసుకున్నారు.ఈ నెయ్యి కోసం వినియోగించే నెయ్యి గసిని సీల్ వేసి ఫుడ్ సేఫ్టీ ల్యాబ్ టెస్టుకు తరలించారు. 21 రోజుల్లో ల్యాబ్ నందు దీనికి సంబంధించిన రిపోర్ట్ వచ్చాక సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకునే అవకాశం అని అన్నారు ఆత్మకూరు పట్టణంలో కల్తీ నెయ్యి గుట్టురట్టు చేయడం ఇదే మొదటిసారి అని అన్నారు కల్తి నెయ్యిపై త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడించే విధంగా చొరవ తీసుకుంటామని సంబంధించిన విజిలెన్స్ ఫుడ్ సేఫ్టీ అధికారులు మీడియా సమక్షంలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అగ్రికల్చర్ అధికారి విశ్వనాథ్ పాల్గొన్నారు.


AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

**అనుబంధం-IV (8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన**

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం. పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (లోన్ ఏ/సి నం.), 23660001618310, మారుముడి ఆదము, మారుముడి మేరీ | 01-సెప్టెంబర్-25 4,00,649/- రూ. నాలుగు లక్షల ఆరు వందల నలభై తొమ్మిది మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఏలూరు జిల్లా టి నరసీపురం మండలం చింతలపూడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం బందంచెర్ల గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధిలో ఆర్ఎస్ నం. 109-7A, 145-2 చదరపు గజాల స్థలం దానిలోని సరిహద్దులలో D నెం. 1-108 ఉన్న RCC భవనంతో పైన పేర్కొన్న సరిహద్దులలో 145-2 చదరపు గజాల స్థలం డి నెం. 1-108 పాసేజ్ వే డ్రైనేజ్ వే దగ్గర RCC భవనంతో మరియు అన్ని సాధారణ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో తూర్పు: కోరపాటి జీవరత్నం ఇల్లు మరియు స్థలం, పశ్చిమం: కాశీపెద ముసికుమార్పి ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: మారుముడి మోక్షానందం ఇల్లు మరియు స్థలం, దక్షిణం: R మరియు B రోడ్డు | | |
| (లోన్ ఏ/సి నం.), 23630000078652, నాలగటి శ్రీనివాసులు, నాలగటి మహాలక్ష్మి | 11-జూన్-25 8,04,248/- రూపాయలు ఎనిమిది లక్షల నాలుగు వేల రెండు వందల నలభై ఎనిమిది మాత్రమే 04-జూన్-25 నాటికి | 21-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ప్రకాశం జిల్లా - ఒంగోలు ఆర్.డి. యర్రగొండపాలెం ఎస్‌డి యర్రగొండపాలెం మండలం వెంకటాద్రిపాలెం రెవెన్యూ మరియు గ్రామ పంచాయతీ గ్రామకంఠం సర్వే నెం. 252 మొత్తం విస్తీర్ణం Ac 2-56 సెంట్లు ఇందులో 140 చదరపు గజాలు లేదా 117.6 చదరపు మీటర్ల స్థలం సరిహద్దుల లోపల సరిహద్దులుగా ఉంది 140 చదరపు గజాలు లేదా 117.6 చదరపు మీటర్ల స్థలం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో తూర్పు: సుంకరి చెంచయ్య భవనం, పశ్చిమం: నలగటి లక్ష్మయ్య స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: నలగటి చిన్న బాల సుబ్బారావు భవనం | | |
| (లోన్ ఏ/సి నం.), 23660001782089, మండల చెంగయ్య, మండల సుభాషిణి | 01-ఫిబ్రవరి-25 8,22,065/- రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై రెండు వేల అరవై ఐదు మాత్రమే 16-జనవరి-25 నాటికి | 21-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** తిరుపతి జిల్లా తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా గూడూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా చిలకూరు మండలం ఏరూరు జీపి ఏరియా ఏరూరు గ్రామం సర్వే నం 208 ఆర్‌సిసి ఇల్లు అసెస్‌మెంట్ నం 285 ప్రకారం 15 అంకణాలు లేదా 120 చదరపు గజాల స్థలం దానిలో నిర్మించబడిన ఆర్‌సిసి ఇల్లు నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో కలిపి 288 చదరపు అడుగుల విస్తీర్ణంలో విద్యుత్ సర్వీస్ నం 3111157000681 మొదలైనవి తూర్పు: దారి మరియు కె కొండయ్య ఇల్లు, పశ్చిమం: జి సుబ్రహ్మణ్యం రెడ్డి మరియు రైస్ మిల్లు స్థలం, ఉత్తరం: ఎం సుభాషిణి స్థలం, దక్షిణం: సి శ్రీహరి స్థలం | | |
| (లోన్ ఏ/సి నెం.), 23660001693926, మద్దెల కామాక్షయ్య, మద్దెల ధనలక్ష్మి | 01-సెప్టెంబర్-25 8,25,090/- రూ. ఎనిమిది లక్షలు ఇరవై ఐదు వేల తొంభై మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** SPSR నెల్లూరు జిల్లా నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా టిఆర్ పాలెం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కొడవలూరు మండలం కొత్తవంగలు గ్రామ పంచాయతీ కొత్తవంగలు గ్రామం సర్వే నం. 624 దానిలో అసెస్‌మెంట్ నెం. 29 ఈ సరిహద్దుల లోపల సరిహద్దుగా ఉన్న ఇంటి స్థలం 18 అంకణాలు లేదా 144 చదరపు గజాల విస్తీర్ణంలో 288 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూఫ్ హౌస్ 216 చదరపు అడుగుల ఎసిసి షీట్ హౌస్ ఈ ఇంటికి అమర్చిన తలుపులు డోర్ ఫ్రేమ్‌లు విండోస్ సీలింగ్ మెటీరియల్స్ ఒక అడుగు సైట్ కరెంట్ సర్వీస్ నెం. 3251217000573 మీటర్ సెక్యూరిటీ డిపాజిట్ ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు వైరింగ్ లాట్రిన్ బాత్రూమ్ నాలుగు వైపుల కాంపౌండ్ వాల్స్ హ్యాండ్ పంప్ మొదలైనవి మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా తూర్పు: మద్దెల వెంకయ్య ఇంటి స్థలం, పశ్చిమం: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: మద్దెల వెంకటేశ్వర్లు ఇంటి స్థలం | | |
| (లోన్ ఏ/సి నెం.), 23660002217367, మామిళ్ల ఆవులయ్య, మామిళ్ల సుజాత | 11-జూన్-25 6,61,916/- రూపాయలు ఆరు లక్షల అరవై ఒక వేల తొమ్మిది వందల పదహారు మాత్రమే 04-జూన్-25 నాటికి | 21-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** (ఇయరగొండపాలెం S.R.O, Dt. 21.-07-2023 యొక్క రిజిస్టర్ సెటిల్మెంట్ డీడ్ నం. 3716/2023 ప్రకారం) ప్రకాశం జిల్లా - ఒంగోలు R.D. యర్రగొండపాలెం మండలం - హుస్రపుశాల గ్రామ పంచాయతీ-గుర్రపుశాల రెవెన్యూ గ్రామం S.No. 151 విస్తీర్ణం 64.4 చదరపు గజాలు లేదా 54.09 చదరపు మీటర్ల స్థలం- ఇక్కడ RCC ఇల్లు మరియు స్థలం సరిహద్దులో ఉంది. సరిహద్దుల లోపల 64.4 చదరపు గజాల స్థలం, దీనిలో 100 చదరపు అడుగుల RCC గ్రౌండ్ ఫ్లోర్ భవనం అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. తూర్పు: మామిల్లా ఆదాము భవనం, పశ్చిమం: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: మామిల్లా యేసయ్య భవనం | | |
| (లోన్ ఏ/సి నెం.), 23660002031826, సిద్ధం బాలపెంచలయ్య, సిద్ధం అనూష | 07 నవంబర్-25 6,82,829/- రూ. ఆరు లక్షల ఎనభై రెండు వేల ఎనిమిది వందల ఇరవై తొమ్మిది మాత్రమే 06-నవంబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** SPSR నెల్లూరు జిల్లా నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం దగదర్తి మండలం పెద్దపుతేడు గ్రామ పంచాయతీ శ్రీరాంపుర మజార పైడినెన్‌పేట్ గ్రామం S నం 757/1 యొక్క అసెస్‌మెంట్ నం.958 యొక్క ఇంటి స్థలం దాని సరిహద్దులలో విస్తీర్ణం 25 అంకణాలు లేదా 200 చ.గజాలు లేదా 216 చ.అ. RCC పైకప్పు ఇల్లు 144 చదరపు అడుగుల ఎసిసి షీట్లు ఇల్లు ఈ ఇంటికి స్థిర తలుపులు తలుపు ఫ్రేమ్‌లు విండోస్ ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు కరెంట్ సర్వీస్ నం 3241221000065 మొదలైనవి అందులోని అన్ని సౌలభ్య హక్కులతో సహా. తూర్పు: గిడిగి సుబ్రమణ్యం ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: సిద్ధం సత్తి ఇల్లు, దక్షిణం: గిడిగి శేషమ్మ ఇల్లు | | |
| (లోన్ ఏ/సి నెం.), 24660000008334, సాయిలా రామకృష్ణ, సాయిలా వెంకటలక్ష్మి | 22-ఆగస్టు-25 10,45,052/- రూ. పది లక్షల నలభై ఐదు వేల యాభై రెండు మాత్రమే 20-ఆగస్టు25 నాటికి | 21-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఏలూరు జిల్లా టి నరసిపురం మండలం చింతలపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో టి నరసిపురం గ్రామం మరియు పంచాయతీ ఆర్ఎస్. నం. 260-2 దాని సరిహద్దుల్లో డి నెం. 5-14 దగ్గర ఆర్‌సిసి భవనంతో 145.2 చదరపు గజాల స్థలం ఏలూరు జిల్లా టి నరసిపురం మండలం చింతలపూడి సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలో టి నరసిపురం గ్రామం మరియు పంచాయతీ ఆర్ఎస్. నం. 260-2 దాని సరిహద్దుల్లో 145.2 చదరపు గజాల ఖాళీ స్థలంలో 48.4 చదరపు గజాల 1/3 రోడ్ వాటా తూర్పు: దాబా ఇల్లు మరియు పెరుబోతైనా ధర్మారావు స్థలం, పశ్చిమం: దాబా ఇల్లు మరియు శైల మంగయ్య స్థలం, ఉత్తరం: 2వ ఐటమ్ ఉమ్మడి స్థలం, దక్షిణం: యాదల దుర్గయ్య ఇల్లు మరియు స్థలం | | |
| (లోన్ ఏ/సి నెం.), 24630000019893, ప్రత్తిపాటి కొండయ్య, ప్రత్తిపాటి సుబ్బలక్ష్మి | 08-అక్టోబర్-25 10,32,739/- రూ. పది లక్షల ముప్పై రెండు వేల ఏడు వందల ముప్పై తొమ్మిది మాత్రమే 08-అక్టోబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఏలూరు జిల్లా శ్రీ భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారకా తిరుమల మండలం జి కొత్తపల్లి గ్రామ పంచాయతీ ప్రాంతం మరియు రెవెన్యూ గ్రామం 121 చదరపు గజాల స్థలంతో పాటు R S నం. 76 కలిగిన డోర్ నం. 5-126లో RCC భవనంతో పాటు పైన పేర్కొన్న సరిహద్దుల లోపల 121 చదరపు గజాల స్థలం సాధారణ మరియు సులభతర హక్కులతో తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: చిన్నం జయమ్మ స్థలం, ఉత్తరం: పెండెం సుబ్బమ్మ స్థలం, దక్షిణం: బోడ గొంతెమ్మ స్థలం | | |
| (లోన్ ఏ/సి నెం.), 24630000036350, నోసిన గోపాల రావు, నోసిన అంజమ్మ | 17-అక్టోబర్-25 9,39,063/- రూ. తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల అరవై మూడు మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిరాస్తి కలిగిన ప్రకాశం జిల్లా - చీమకుర్తి ఎస్.ఆర్. చీమకుర్తి మండలం - పడమటి నాయుడుపాలెం గ్రామ పంచాయతీ ఏరియా హెచ్/ఓ. పాటిమీదపాలెం గ్రామం పడమటి నాయుడుపాలెం గ్రామం స.నెం. 127/6 - రీ-సర్వే L.P.No. 287 - పడమటి నాయుడుపాలెం గ్రామ పంచాయతీ వార్డు నెం. 11- డోర్ నెం. 1-1-76 విస్తీర్ణం 143.18 చదరపు గజాలు. స్థల సరిహద్దులు: సరిహద్దుల లోపల 143.18 చదరపు గజాలు లేదా 17.89 గదీలు లేదా 119.71 చదరపు మీటర్ల విస్తీర్ణం, దీనిలో 508 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం అన్ని ఫిక్చర్లు మరియు సౌలభ్య హక్కులతో ఉంటుంది. తూర్పు: గ్రామ పంచాయతీ సిమెంట్ రోడ్డు, పశ్చిమం: నోసిన చక్రపాణి ఇల్లు, ఉత్తరం: నోసిన శ్రీను ఖాళీ స్థలం, దక్షిణం: గ్రామ పంచాయతీ సిమెంట్ రోడ్డు | | |
| (లోన్ ఏ/సి నం.), 24660001559168, దేవినేని మహేంద్ర రామ నరసింహారావు, దేవినేని పావని జ్యోతి | 01-సెప్టెంబర్-25 8,53,416/- రూ. ఎనిమిది లక్షల యాభై మూడు వేల నాలుగు వందల పదహారు మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఆర్ఎస్ నం.277-5 RCC పైకప్పు నివాస భవనం. డోర్ నం. 3-3-213 జంగారెడ్డిగూడెం పట్టణం మరియు మండల జిల్లాలో ఉంది. పైన పేర్కొన్న సరిహద్దులలో 95 చదరపు గజాల స్థలం ఉంది. సాధారణ మరియు ఈజ్‌మెంట్‌తో సహా: తూర్పున: 32 అడుగుల నల్లమిల్లి భారతి ఇల్లు, పశ్చిమాన: 32 అడుగుల కోలా మధుకుమార్ అప్పికొండ చంద్రశేఖర్ మరియు ఇతరుల ఇళ్ళు, ఉత్తరాన: 26.5 అడుగుల పదాల సూర్యవతి దేవినేని బుచ్చమణి ఇల్లు, దక్షిణాన: 3 గజాల వెడల్పులో 26.5 అడుగుల ఉమ్మడి మార్గం | | |
| (లోన్ ఏ/సి నం.), 24630000072721, చలంచర్ల లక్ష్మయ్య, చలంచర్ల పావని | 17-అక్టోబర్-25 8,92,534/- రూ. ఎనిమిది లక్షల తొంభై రెండు వేల ఐదు వందల ముప్పై నాలుగు మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ - రిజిస్ట్రార్ కార్యాలయం, దగదర్తి రెవెన్యూ మండలం, పెదపుతేడు (శ్రీరామపురం) గ్రామ పంచాయతీ పరిధులలో పెదపుతేడు మజారా, పాడినెన్‌పేట్ గ్రామం, సర్వే నం. 756/1, అసెస్‌మెంట్ నం. 844, ఇంటి స్థలం కలిగిన స్థిరాస్తి. సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 18 అంకణాలు లేదా 144 చదరపు గజాల స్థలం, దానిలో 630 చదరపు అడుగుల R.C.C విస్తీర్ణం. అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో కూడిన ఇల్లు: తూర్పున: వీధి, పడమర: బుజ్జయ్య ఇల్లు, ఉత్తరం: బట్టల మరియమ్మ స్థలం, దక్షిణం: అల్లా రామయ్య స్థలం | | |
| (లోన్ ఏ/సి నం.), 23660000983888, సరళి వెంకటేష్, సరళి విజయ | 29-అక్టోబర్-25 8,39,411/- రూ. ఎనిమిది లక్షల ముప్పై తొమ్మిది వేల నాలుగు వందల పదకొండు మాత్రమే 28-అక్టోబర్-25 నాటికి | 22-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిరాస్తుల అస్తి కలిగిన డి.నెం. 1-92తో కూడిన 145.2 చదరపు గజాల విస్తీర్ణంలో ఆర్‌సిసి భవనం, ఆర్ఎస్.నెం. 458/2, కొమ్ముగూడెం గ్రామం ఐదీ సరిహద్దు: కొమ్ముగూడెం గ్రామానికి చెందిన సరళి వెంకటేష్ ఆర్‌సిసి భవనం, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్, తాడేపల్లిగూడెం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. తూర్పు: రోడ్డు, పశ్చిమం: పాతూరి పెద్దిరాజు సైట్, ఉత్తరం: కమిటీ హాల్ సైట్, దక్షిణం: రోడ్డు | | |
| (లోన్ ఏ/సి నం.), 24660001793516, తెన్నేటి వెంకట కృష్ణ, తెన్నేటి అనసూయ | 31-అక్టోబర్-25 10,28,288/- రూ. పది లక్షల ఇరవై ఎనిమిది వేల రెండు వందల ఎనభై ఎనిమిది మాత్రమే 31-అక్టోబర్-25 నాటికి | 22-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిరాస్తుల అస్తి కలిగిన డి.నెం. 5-98తో కూడిన 240 చదరపు గజాల RCC భవనం విస్తీర్ణం R.S.నెం. 177/2, ఉండ్రాజవరం గ్రామం, ఉండ్రాజవరం మండలం, తణుకు సబ్-డివిజన్, పశ్చిమగోదావరి జిల్లా. కింది సరిహద్దులలో: తూర్పు: చాపల వెంకన్న స్థలం, పశ్చిమం: రాపాక వెంకన్న స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: జుట్టిగ ఇస్సాక్ స్థలం | | |
| (లోన్ ఏ/సి నం.), 23660000472270, కాగిత విజయలక్ష్మి, కాగిత వీర వెంకటేశ్వరరావు | 29-ఏప్రిల్-25 7,15,338/- రూపాయలు ఏడు లక్షల పదిహేను వేల మూడు వందల ముప్పై ఎనిమిది మాత్రమే 25-ఏప్రిల్-25 నాటికి | 21-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** కృష్ణా జిల్లా మండవల్లి ఎస్ఆర్ఓ. నందివాడ మండలం రుద్రపాక గ్రామంలో ఆర్ఎస్. నం. 296-5 విస్తీర్ణం 277.6667 చదరపు గజాల ఆస్తితో పాటు ఆర్‌సిసి భవనంతో పాటు అన్ని సౌలభ్య హక్కులను D నం. 2-68 ద్వారా సరిహద్దులుగా కలిగి ఉంది, తూర్పు: నా స్వంత ఖాళీ భూమి మరియు పంచాయతీ రోడ్డు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: ముక్కు కొండయ్య ఇల్లు | | |
| (లోన్ ఏ/సి నం.), 23660000894125, పిట్ట జోషి బాబు, పిట్ట నిర్మల | 31-డిసెంబర్-24 5,36,925/- రూపాయలు ఐదు లక్షల ముప్పై ఆరు వేల తొమ్మిది వందల ఇరవై ఐదు మాత్రమే 12-డిసెంబర్-24 నాటికి | 21-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** గుడివాడ SRO - నందివాడ మండలం, తమిరిస గ్రామం, R.S.No.504.1, విస్తీర్ణం 133.333 చదరపు గజాలలో ఉన్న స్థిరాస్తి మొత్తం, ఈ క్రింది సరిహద్దులలో అన్ని సౌలభ్య హక్కులతో RCC భవనంతో పాటు, తూర్పు: పిట్ట నాగేశ్వరరావు ఆస్తి, పశ్చిమం: మార్గం, ఉత్తరం: పిట్ట మధుసూధన్‌రావు ఆస్తి, దక్షిణం: దోమతోటి ప్రతాప్ ఆస్తి. | | |
| (లోన్ ఏ/సి నం.), 23630000101500, జక్కంశెట్టి ధర్మారావు, జక్కంశెట్టి ధనలక్ష్మి | 07-నవంబర్-25 5,72,903/- రూ. ఐదు లక్షల డెబ్బై రెండు వేల తొమ్మిది వందల మూడు మాత్రమే 06-నవంబర్-25 నాటికి | 22-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిర ఆస్తి బేరింగ్ నెం. 72.6 చదరపు గజాల విస్తీర్ణంలో బేరింగ్ డి.నెం.2-13, ఆర్.ఎస్.నెం. 293/6 మంచిలి గ్రామం, అత్తిలి మండలం, అత్తిలి సబ్-డివిజన్, పశ్చిమ గోదావరి జిల్లా కింది సరిహద్దులు మరియు కొలతలు: తూర్పు: కాపూరు రామయ్య స్థలం, పశ్చిమం: పేరిచర్ల సీతారామరాజేశ్వరి స్థలం, ఉత్తరం: జాయింట్ వే, దక్షిణం: మీసాల శామ్యూల్ కాంపౌండ్ వాల్ | | |
| (లోన్ ఏ/సి నం.), 24660000523714, తులిగి అప్పన్న, తులిగి దేవి | 28-నవంబర్-25 5,53,208/- రూ. ఐదు లక్షల యాభై మూడు వేల రెండు వందల ఎనిమిది మాత్రమే 28-నవంబర్-25 నాటికి | 22-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిరాస్తుల ఆస్తి సం. బేరింగ్ డి.నెం. 3-72/117, ఆర్.ఎస్.నెం.లో 183 చదరపు గజాల విస్తీర్ణంలో ఆర్.సి.సి భవనం ఉంది. 625/2, అడవికొలను గ్రామం, నిడమర్రు మండలం, గణపవరం సబ్-డివిజన్, ఏలూరు జిల్లా. కింది సరిహద్దులలో తూర్పు: కొప్పర్తి దేవి పార్వతి ఇల్లు మరియు లావేటి యేసు ఇల్లు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: సరాల సతీష్ ఇల్లు, దక్షిణం: తూలిగి వెంకట్రావు ఇల్లు | | |
| (లోన్ ఏ/సి నెం.), 24660001497814, పొంకు ప్రభు దాస్, పొంకు కొండమ్మ పొంకు శ్రీను | 17-అక్టోబర్-25 9,08,720/- రూ. తొమ్మిది లక్షల ఎనిమిది వేల ఏడు వందల ఇరవై మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి | 22-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** చినరామచంద్రపురం గ్రామం గణపవరం మండలం గణపవరం సబ్ డివిజన్ పశ్చిమగోదావరి జిల్లా పొంకు కొండమ్మకు చెందిన రూ. 63/1లో చినరామచంద్రపురం గ్రామం ఆర్‌సిసి భవనం డి నెం 6-944/1తో 80 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించబడింది: తూర్పుగోదావరి జిల్లా మొత్తంగా 80 చ.అడుగుల ప్రస్తుత భవిష్యత్ నిర్మాణాలతో పాటు తూర్పు: పంచాయతీ రోడ్, పడమర: భోగ సుబ్బయ్య సైట్, ఉత్తరం: సోమదుల పోతురాజు ఇల్లు, దక్షిణం: పంచాయతీ రోడ్డు | | |
| (లోన్ ఏ/సి నెం.), 24660001802442, బోళ్ల సుధాకర్, బోళ్ల సత్యవేణి | 31-అక్టోబర్-25 8,18,173/- రూ. ఎనిమిది లక్షల పద్దెనిమిది వేల నూట డెబ్బై మూడు మాత్రమే 31-అక్టోబర్-25 నాటికి | 22-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిరాస్తుల ఆస్తి సంఖ్య 121 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం, D.No. 3-179, R.S.No. 29-10, కాకులా ఇల్లిందలపర్రు గ్రామం, ఇరగవరం మండలం. సజ్జపురం సబ్-డివిజన్, పశ్చిమ గోదావరి జిల్లా, అన్ని సౌలభ్య హక్కులతో కూడిన భవనం: పైన పేర్కొన్న సరిహద్దుల లోపల మొత్తం 121 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం: పైన పేర్కొన్న సరిహద్దుల లోపల మొత్తం 121 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC నంబర్ 3-179. తూర్పున అన్ని సాధారణ మరియు సులభతర హక్కులతో కూడిన స్థల గజాలు: తూర్పు: ఆముదాల శ్రీనివాసుని ఇల్లు మరియు స్థలము, పడమర: బొల్లా కృష్ణ మూర్తి ఇల్లు మరియు స్థలము, ఉత్తరం: బలుసు సురేష్ ఇల్లు మరియు స్థలము, దక్షిణం: రాజవీధి | | |
| (లోన్ ఏ/సి నెం.), 20660000304613, మండపల్లి రాజశేఖర్, మండపల్లి చంద్రకళ | 27-మార్చి-25 11,29,154/- రూపాయలు పదకొండు లక్షల ఇరవై తొమ్మిది వేల నూట యాభై నాలుగు మాత్రమే 26-మార్చి-25 నాటికి | 23-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిరాస్తుల బేరింగ్ నంబర్ ఇంటి బేరింగ్ డోర్ నంబర్ 2-241-3-1 అసెస్‌మెంట్ నంబర్ 1009002364తో ఉన్న ఆ భాగం మరియు మొత్తం అదంతా. బండమీదకమ్మపల్లి, లక్ష్మీ రెడ్డి మెషిన్ వెనుక వైపు ఉన్న (కురవ వంక), మదనపల్లె మునిసిపాలిటీ, S.No. 162/7, ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో 963 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ మరియు 963 చదరపు అడుగుల మొదటి అంతస్తు విస్తీర్ణంలో 128.41 చదరపు గజాల ఇంటి స్థలాన్ని అంచనా వేసింది. కొలతలు: ఉత్తరం నుండి దక్షిణం వరకు ఈస్టర్ వైపు: 16.75 అడుగులు ఉత్తరం నుండి నైరుతి వైపు: 16.75 అడుగులు తూర్పు నుండి పడమర వరకు దక్షిణం వైపు: 69 అడుగులు తూర్పు నుండి పడమర వరకు ఉత్తరం వైపు: 69 అడుగులు మొత్తం 128.41 చదరపు గజాల ఇంటి స్థలం, ఆ స్థలంలో 963 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ మరియు 963 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఇంటిని తలుపులు, డోర్ ఫ్రేమ్‌లు, కిటికీలు, అల్మారాలు, ఇనుప గేటు, గోడలు RCC పైకప్పు భవనం, విద్యుత్ ఫిట్టింగులు మరియు విద్యుత్ కనెక్షన్ మరియు నీటి కనెక్షన్లు మొదలైనవి ఉన్నాయి. తూర్పు: లక్ష్మీ రెడ్డి మాచిని, పడమర: రోడ్డు, ఉత్తరం: G.V. రమణ ఇల్లు, దక్షిణం: డి. గిరిజమ్మ ఇల్లు | | |
| (లోన్ ఏ/సి నెం.), 21660000651377 & 23660000004043, నీలకంఠం దేవి, నీలకంఠం శ్రవణ్ కుమార్ | 21-జనవరి-25 9,77,184/- రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై ఏడు వేల నూట ఎనభై నాలుగు మాత్రమే 16-జనవరి-25 నాటికి | 23-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నాయుడుపేట ఉప జిల్లా నాయుడుపేట మండలం నాయుడుపేట పంచాయతీ ఎల్ ఎ సాగరం అలియాస్ అగ్రహారపేట గ్రామం పిచ్చిరెడ్డితోట నం. 145 పట్టా సర్వే నం. 20/3 విస్తీర్ణంలో ఆ స్థలంలో 1.99 సెం. విస్తీర్ణంలో. 12 అంకణం లేదా 96 చదరపు గజాల స్థలం మరియు ఆ స్థలం ఇంటి తలుపు నం. 6-5-122 ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నం. 1153003751 విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నం. 3611250014336 మరియు ఆ భవనం దానిపై ఉన్న అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు. తూర్పు: శ్రీపురం మల్లిక ఎసిసి ఇల్లు గోడ తలుపు నం. 6-62-64, పశ్చిమం: నెల్లూరు మనోరమ కాంపౌండ్ గోడ, ఉత్తరం: నాగయ్య మరియు ఇతరుల ఇంటి గోడ, దక్షిణం: 12 అడుగుల వెడల్పు రాజా వీధి | | |
| (లోన్ ఏ/సి నెం.), 24660000712708 & 23660000763233, నాగి పోగుల శివ ప్రసాద్, నాగి పోగుల పెద్ద ఓబులేసు, నాగి పోగుల విజయ | 11-ఆగస్టు-25 4,68,240/- రూపాయలు నాలుగు లక్షల అరవై ఎనిమిది వేల రెండు వందల నలభై మాత్రమే 11-ఆగస్టు-25 ఒ 08-జూలై-25 నాటికి 13,99,945/- రూపాయలు పదమూడు లక్షల తొంభై తొమ్మిది వేల తొమ్మిది వందల నలభై ఐదు మాత్రమే 08-జూలై-25 నాటికి | 23-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 7-7-1/14/A ఆస్తి 07వ వార్డు 07వ బ్లాక్ (పాతది) 04వ వార్డు 07వ బ్లాక్ (కొత్తది) కోయిల్‌కుంట్ల రోడ్ ఆళ్లగడ్డ పట్టణం మరియు మున్సిపల్ పరిమితులు నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా ఆళ్లగడ్డ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల జిల్లా H నెం 7-7-1/14A ద్వారా కవర్ చేయబడింది సర్వే నెం 282/A2B పైకి విస్తీర్ణం 121.11 చదరపు గజాల నిర్మాణ ప్రాంతం 850 చదరపు అడుగులు తూర్పు నుండి పడమర వరకు ఉత్తరం వైపున కొలతలు తూర్పు నుండి పడమర వరకు 50 అడుగులు తూర్పు నుండి పడమర వరకు దక్షిణం వైపున 50 అడుగులు ఉత్తరం నుండి దక్షిణం వరకు తూర్పు వైపున 21.8 అడుగులు ఉత్తరం నుండి దక్షిణం వరకు పశ్చిమం వైపున 21.8 అడుగులు తూర్పు: సత్యమయ్య ఇల్లు, పశ్చిమం: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: భ్రమరాంబ స్థలం, దక్షిణం వరకు: పావమ్మ ఇల్లు | | |
| (లోన్ ఏ/సి నెం.), 22660000818442, పి లక్ష్మి, | 25-జూన్-24 7,95,236/- రూపాయలు ఏడు లక్షల తొంభై ఐదు వేల రెండు వందల ముప్పై ఆరు మాత్రమే 20-జూన్-24 నాటికి | 23-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** తిరుపతి జిల్లా తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా నాయుడుపేట ఉప జిల్లా నాయుడుపేట మండలం పూదూరు గ్రామ పంచాయతీ పూదూరు గ్రామ నాథం సర్వే నం. 144 ఆ స్థలంలో నిర్మించబడిన ఆర్‌సిసి భవనం ఇంటి తలుపు నం. 1-135 అసెస్‌మెంట్ నం. 135 విద్యుత్ సేవ నం. 3611137000992. కొలత 130 చదరపు గజాలు లేదా 1170 చదరపు అడుగులు లేదా 16 అంకణం 18 చదరపు అడుగులు స్థలం మరియు ఆ స్థలం నిర్మించిన RCC భవనం ప్రకటన 368 చదరపు అడుగులు మరియు ఆ భవనం టికించబడిన పంచాయతీ ట్యాప్ వెంటిలేషన్ డోర్‌ఫ్రేమ్‌లు అన్ని గృహ వస్తువులు సాధారణ ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గం అన్ని సౌలభ్య హక్కులు మరియు ఆ భవనం దానిపై అన్ని ఫర్నిచర్ మరియు ఫిట్టింగ్‌లు. తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: కొటాక గురవయ్య ఇల్లు, ఉత్తరం: లేన్ వీధి మరియు పుదూరు ప్రసాద్ ఇల్లు, దక్షిణం: పంచాయతీ రోడ్డు | | |
| (లోన్ ఏ/సి నెం.), 23660002168808 & 22660001284328, ఎంబేటి శాంతమ్మ, ఎంబేటి మస్తాన్ | 17-అక్టోబర్-25 1,50,960/- రూ. లక్షా యాభై వేల తొమ్మిది వందల అరవై మాత్రమే ఒ 9,00,588/- రూ. తొమ్మిది లక్షల ఐదు వందల ఎనభై ఎనిమిది మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి | 23-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** (నమోదిత. సెటిల్‌మెంట్ డీడ్ Dt.23-11-2022/Doc.No. 5516/2022 శ్రీమతి E. శాంతమ్మకు అనుకూలంగా) చిత్తూరు జిల్లా, తిరుపతి రెవెన్యూ జిల్లా, నాయుడుపేట ఉపజిల్లా, చిట్టమూరు మండలం, యాకసిరి గ్రామపంచాయతీ, యాకసిరి గ్రామ కంఠం, యాకసిరి గ్రామపంచాయతీ, సర్వే నం.293-1 యాకసిరి కొలత 26.50 అంకణాలు లేదా 1908 చ.కి. గజాలు లేదా 212 చదరపు మీటర్ల స్థలం మరియు ఆ స్థలం నిర్మించిన RCC భవనం 756 చదరపు అడుగుల విస్తీర్ణంలో మరియు 72 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన షీట్ హౌస్ మరియు ఆ భవనం అటాచ్ వెంటిలేషన్ల డోర్‌ఫ్రేమ్‌లు, విద్యుత్ సేవ, అన్ని గృహోపకరణాలు, సాధారణ ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గం, అన్ని సౌలభ్య హక్కులు మరియు దానిపై అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లను నిర్మించడం తూర్పు: నాగరం మునెమ్మ ఇల్లు, పశ్చిమం: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: పులి రజిని ఇల్లు, దక్షిణం: వీధి | | |
| (లోన్ ఏ/సి నెం.) 23630000069289 కొప్పాల రాజేశ్వరి కొప్పాల రామచంద్రయ్య | 29-ఏప్రి-25 7,00,444/- రూపాయలు ఏడు లక్షల నాలుగు వందల నలభై నాలుగు మాత్రమే 25-ఏప్రిల్-25 నాటికి | 23-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** (రిజిస్టర్డ్ సేల్ డీడ్ బేరింగ్ డాక్యుమెంట్ No.3268/2023 తేదీ 11-07-2023 ప్రకారం వెంకటయ్య కుమారుడు కొప్పుల రామచంద్రయ్యకు చెందినది) తిరుపతి జిల్లా, తిరుపతి జిల్లా రిజిస్ట్రేషన్ నాయుడుపేట సబ్-రిజిస్ట్రేషన్ నాయుడుపేట మండలం, కూదూరు గ్రామ పంచాయతీ కూదూరు గ్రామం, 660 చదరపు అడుగులు లేదా 9 అంకణాలు మరియు 12 చదరపు అడుగులు లేదా 73.33 చదరపు గజాలు లేదా 61.59 చదరపు మీటర్లు మరియు ప్రస్తుత RCC టెర్రస్ భవనం బేరింగ్ అసెస్‌మెంట్ నంబర్ 1060లో 510 చదరపు అడుగుల విస్తీర్ణంలో గ్రామనాథం సర్వే నంబర్ 144లో కింది సరిహద్దుల్లో. మరియు 660 చదరపు అడుగులు లేదా 9 అంకణం మరియు 12 చదరపు అడుగులు లేదా 73.33 చదరపు గజాలు లేదా 61.59 చదరపు మీటర్లు మరియు ప్రస్తుత RCC టెర్రస్ భవనం బేరింగ్ అసెస్‌మెంట్ నంబర్ 1060లో 510 చదరపు అడుగుల విస్తీర్ణంలో. గ్రామనాథం సర్వే నెం. 144లో, తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: పంచాయతీ స్థలం, ఉత్తరం: కంటెపల్లి సీనయ్య ఇల్లు, దక్షిణం: గంగిపంగి హరికృష్ణ ఇల్లు. | | |
| (లోన్ ఏ/సి నెం.), 22630000042522, చుక్కా హరీష్, చుక్కా అనూష | 27-ఆగస్టు-25 6,63,104/- రూ. ఆరు లక్షలు అరవై మూడు వేల నూట నాలుగు మాత్రమే 26-ఆగస్టు-25 నాటికి | 21-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** తూర్పు గోదావరి జిల్లా నల్లజెర్ల మండలం అనంతపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అయ్యవరం గ్రామం మరియు పంచాయతీ హౌస్ దూబచెర్ల ఆర్ఎస్ నెం 81/3 పరిధిలో 193.6 చదరపు గజాల స్థలం, ఆర్‌సిసి బిల్డింగ్‌తో దాని లోపల D నెం 3-120 అసెస్‌మెంట్ నెం 360 కలిగిన RCC భవనంతో, పైన పేర్కొన్న సరిహద్దులలో 193.6 చదరపు గజాల స్థలం D నెం 3-120 కలిగిన RCC భవనంతో, అన్ని సాధారణ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో, తూర్పు: చుక్కా నాగేశ్వరరావు స్థలం, పశ్చిమం: చుక్కా హరీష్ స్థలం, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: ముత్తా దుర్గారావు మరియు ఇతరుల స్థలం. | | |
| (లోన్ ఏ/సి నం.), 21660000491287, మోచర్ల రాజు, మోచర్ల రజిని | 29-ఏప్రి-25 2,21,960/- రూపాయలు రెండు లక్షల ఇరవై ఒక్క వేల తొమ్మిది వందల అరవై మాత్రమే 25-ఏప్రిల్-25 నాటికి | 21-ఫిబ్రవరి-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** కృష్ణా జిల్లా మండవల్లి ఎస్ఆర్ఓ ముదుతల్లపాడు గ్రామ పంచాయతీ ప్రాంతం మండవల్లి మండలం ఆర్ఎస్ నెం 28-ఇందులో 218 చదరపు గజాల ఆస్తిలో అన్ని సౌలభ్యం హక్కులు సరిహద్దులుగా ఉన్నాయి: తూర్పు: పంచాయతీ రోడ్, పశ్చిమం: పంటబోదె, ఉత్తరం: దుంగా విమ్మవ స్థలం, దక్షిణం: కోటేశ్వరావు స్థలం | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు చట్టం 2002లి సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది"

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ: 26/02/2026 స్థలం: ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

వార్త

ప్రపంచం తాలూకు రహస్యాల్ని అర్థం చేసుకోవాలంటే దీర్ఘకాలం పాటు శిక్షణాభ్యసనం సాగించాలి.

-అలివర్ గోల్డ్‌స్మిత్

# పౌష్టికాహార లేమిలో భారతావని!

ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపంనుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికే దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవైఐదు శాతంపైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు ఏనాటి నుంచో ఘోషిస్తున్నాయి. ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో దాదాపు నలభై శాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో దాదాపు ఆరేడు శాతం మంది పిల్లలు పుట్టిన ఐదేళ్లలోపు మరణిస్తున్నారని ఎన్నో నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ భూమ్మీద పుట్టిన వారు ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైనా సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సింది పాలకపెద్దలే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వలేకపోవడం పాలకుల బాధ్యతారాహిత్యం కిందకే వస్తుంది. అందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతే పోయారు. ఉన్న పథకాలను ఏ మేరకు అమలు చేస్తున్నారో అర్హులైన వారిలో ఎంత మందికి అందిస్తున్నారో అవి ఏ మేరకు వారికి అందుతున్నాయో అధ్యయనం చేయడమే కాదు, పర్యవేక్షణ కూడా అవసరం. పర్యవేక్షణాలోపం కారణంగానే తల్లీబిడ్డలకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారి పడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగు చూసినా నిర్దిష్టమైన చర్యలు లేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా పౌష్టికాహార లోపం పెచ్చరిల్లిపోతున్నదనే చెప్పొచ్చు. ఇటీవల ప్రపంచ ఆహార నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం పౌష్టికాహార లోపంతో బాధపడేవారి సంఖ్య దాదాపు ఎనభైకోట్లకుపైగా ఉంది. 2014తో పోలిస్తే ముప్పైశాతం అధికం. భారత్‌లో పౌష్టికాహారంలో ప్రధానంగా సూక్ష్మ పోషకాహార సమస్య అధికంగా ఉంది. 2018-20 మధ్యకాలంలో ముప్పైశాతం, భారత్‌లో పదహారుశాతం పాకిస్థాన్‌లో పదిహేడు శాతం ప్రజలు పోషకాహార సమస్యను ఎదుర్కొంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపంతో బాధపడుతున్న వారిలో మూడోవంతు భారత్‌లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడిస్తున్నది. భారత్‌లో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ఆనాటి కేంద్ర పాలకులు సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకం తదితర కార్యక్రమాలెన్నో కొనసాగుతున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు పిల్లలకు కోడిగుడ్లు కూడా అందిస్తున్నారు. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నా భారత్‌లో పోషకాహారలోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022లో ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 121 దేశాల్లో 107వ స్థానంలోఉంది. పౌష్టికాహార లోపం కారణంగానే ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళలల్లో, చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో ముప్పై శాతానికి పైగా వయసుకు తగిన ఎత్తు పెరగడం లేదు. మరో పంతొమ్మిది శాతం తగిన బరువు ఉండడం లేదు. ముప్పైరెండు శాతం పిల్లలు ఎదుగుదల లోపాన్ని ఎదుర్కొంటున్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర, అస్సాం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో పౌష్టికాహార సమస్యలు అధికంగా ఉన్నాయి. ఇంకోవైపు పదిహేనేళ్ల బాలికల నుండి యాభై యేళ్లలోపు ఉన్న మహిళలలో దాదాపు యాభైఏడు శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. ఎనభైశాతానికి పైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని అందించే కార్యక్రమం కొనసాగుతూనే ఉన్నది. పిల్లల్లో తీవ్రంగా ఉన్న పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు ఒడిశా ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని ప్రకటించి అమలు చేస్తున్నది. పథకాలు, ఉద్దేశాలు అన్ని సక్రమంగా ఉన్నా సంతృప్తికలిగే విధంగా కన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి చాలావరకు లోటుపాట్లతో మునిగితేలుతున్నాయి. దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో గత దశాబ్దకాలంగా ఆహార ధాన్యాల ఉత్పత్తులకు కొరత లేదు. రికార్డుస్థాయిలో దిగుబడులు వస్తున్నాయి. ప్రభుత్వాలు కూడా ఉచిత పథకాల ద్వారా నిరుపేదలకు చేయూతను అందిస్తూనే ఉన్నాయి. అయినా అందరికి రెండు పూటలా ఆకలి తీర్చుకునేందుకు తిండి గింజలు అందించలేకపోతున్నారు. మరొకపక్క పాఠశాలల్లో పారిశుద్ధ్య సౌకర్యాలు లేకపోవడంవంటి కారణాలతో అంటువ్యాధులు కేంద్రాలుగామారుతున్నాయి. మరుగుదొడ్లు లేకపోవడం, కనీస పరిశుభ్రత పాటించకపోవడంతో సమస్యలు విస్తరిస్తున్నాయి. ఇక సమగ్రశిశు అభివృద్ధి పథకం కింద మతాశిశు సంరక్షణ కోసం పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని 'కాగ్' ఏనాటినుంచో హెచ్చరిస్తూనే ఉంది. క్షేత్రస్థాయిలో జరుగుతున్న అవకతవకలను, పక్కదారి పడుతున్న పథకాల గూర్చి ఎప్పటికప్పుడు వివరిస్తూనే ఉన్నది. అయినా ఆ నివేదికను పట్టించుకునేవారు లేరు. ఇవి పాలకులకు తెలియంది కాదు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త పథకాలగూర్చి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లోని లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే కొంతవరకైనా లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం.

# ట్రంప్‌పై అభిశంసన?

**గతంలో కూడా ఇలాగే న్యాయమూర్తులను విమర్శించినప్పుడు హద్దు దాటితే అధ్య క్షుడినైనా అరెస్టు చేస్తామంటూ హెచ్చరించిన విషయాన్ని మరచి ట్రంప్ దిగజారుడు వ్యాఖ్యలు చేయడం అమెరికా అత్యున్నత న్యాయవ్యవస్థను, చారిత్రాత్మక ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమే కాగలదు. తనకున్న అధికారాలను, చట్టాలలోని అనుకూలమైన సెక్షన్లను ఉపయోగించి, అన్నిదేశాల దిగుమతులపై 15శాతం టారిఫ్‌లు విధించి, భారత్ కూడా ఈ కోవలోకే వస్తుందని, తాము భారత్‌కు సుంకాలు చెల్లించబోమని, భారత్ మాత్రం తమకు సుంకాలను చెల్లించాలనే వితండవాదంతో ట్రంప్ ఇంకా అహం భావంప్రదర్శిస్తున్నారు. ఏదిఏమైనా ట్రంప్ పాలన అమెరికా చరిత్రలోఒక దుస్స్వప్నంగా మిగిలిపోయే అవకాశముంది.**



సుంకవల్లి సత్తిరాజు

అమెరికా న్యాయ వ్యవస్థ అధర్మంపై గర్జించింది. అన్యాయంపై తిరగబడింది. నడుస్తున్న అమెరికా అర్థరహిత టారిఫ్ చరిత్రకు అర్థవంతమైన ముగింపు నిచ్చింది. 9 మంది న్యాయమూర్తులు గల అమెరికా ధర్మాసనం 6:3 వ్యత్యాసంతో అమెరికా ప్రభుత్వం విధించిన టారిఫ్‌లు చెల్లవంటూ విస్పష్టమైన తీర్పు నిచ్చింది. సుప్రీం తీర్పు ట్రంప్ అహంకారంపై సంధించిన అస్త్రంగా భావించాలి. ట్రంప్ విధానాలు అమెరికా భవిష్యత్తుకు శరాఘాతంగా మారిన నేపథ్యంలో వెలువడిన సుప్రీం నిర్ణయాన్ని ట్రంప్ శిరోధార్యంగా భావించక తప్పదు. అయితే తాజా పరిణామాలు ట్రంప్ అహాన్ని దెబ్బతీయడంతో చేసేదేమీ లేక పైకి డాంబికం ప్రదర్శిస్తూ, సుప్రీం తీర్పును తప్పుబడుతూ, సరికొత్త టారిఫ్‌లతో మరో నాటకానికి తెరదీసి, తన అహాన్ని సంతృప్తి పరచుకోవడానికి నానా అగచాట్లు పడుతున్నారు. ఎంతో చారిత్రక నేపథ్యమున్న అమెరికా ప్రజాస్వామ్య చరిత్రకు, రాజ్యాంగ వ్యవస్థకు డోనాల్డ్ ట్రంప్ పాలన ఒక మాయని మచ్చగా మారింది. ట్రంప్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా పరిణమించింది. పరుల పొట్టగొట్టి తన దేశ ఆర్థిక సౌధానికి పునాదులు వేసుకోవాలనుకోవడం అనుచితం. ఇతర దేశాల బలహీనతలను తమకు అనుకూలంగా మలచుకుని, టారిఫ్‌లతో బెదిరించి, దారికి తెచ్చుకోవడం అత్యంత దుర్మార్గం. న్యాయమూర్తులను కూడా బెదిరించి, ఏదో సాధించాలనుకున్న ట్రంప్‌కు తీవ్ర నిరాశ ఎదురైనది. ట్రంప్ నామినేట్ చేసిన ఇరువురు న్యాయమూర్తులు కూడా టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ న్యాయాన్ని నిలబెట్టడంలో నిష్పక్షపాతంగా వ్యవహరించారు. ట్రంప్ విధించిన టారిఫ్‌లవలన అమెరికాలో ధరలు ఆకాశాన్నంటాయి. ద్రవ్యోల్బణం వేగం పుంజుకుంది. అమెరికా ప్రజల బ్రతుకులు పెనం మీద నుంచి పొయ్యిలో పడిన చందంగా మారిపోయాయి. అమెరికాలో నిరుద్యోగం ప్రబలింది. ఈ అంశాలను పక్కన బెట్టి తాను విధించిన ప్రతీకార సుంకాల వలనే అమెరికా ఆర్థిక వ్యవస్థ బలపడిందని ట్రంప్ బుకాయించడం విడ్డూరం. భారతీయ వస్తువులపై అమెరికా 50శాతం సుంకాలు విధించగా, అందులో 25 శాతం రష్యా నుండి చమురు కొంటున్నందుకు భారత్ పై అమెరికా అదనంగా విధించినసుంకం. ఇటీవల ఇండో యు.ఎస్‌ల మధ్య కుదిరిన ట్రేడ్ డీల్‌లో రష్యా చమురు కొనుగోలు నిలిపి వేస్తామనే కారణంగా భారత్ ఎగుమతి చేసే వస్తువులపై సుంకాన్ని 18 శాతానికి తగ్గించడం జరిగింది. అయితే ఇప్పుడు వెలువడిన తీర్పు వలన భారత్‌పై 15 శాతం సుంకాలు వర్తిస్తాయని అమెరికా చెబుతున్నా, ఆఖరికి జీరో సుంకాలే భారత్‌కు వర్తించే పరిస్థితులు రావచ్చు. అయితే ఇంకా సంతకాలు కూడా జరగని ట్రేడ్‌డీల్ కు సంబంధించిన ఫ్రేమ్‌వర్క్ లో మార్పులకు భారత్ పట్టుబడుతుందా? లేక ట్రంప్ వత్తిడికి తలొగ్గి ట్రేడ్‌డీల్ యథాతథంగా కొనసాగిస్తుందా? అనే అంశం పై త్వరలోనే స్పష్టత రావచ్చు. ప్రపంచ దేశాలపై విధించిన టారిఫ్‌లపై అమెరికా న్యాయస్థానంలో వాదనలు ముగిసి తీర్పు వచ్చే తరుణంలో అమెరికాతో భారత్ హడావిడిగా ట్రేడ్ డీల్ కుదుర్చుకోవడంలో భారత్ వ్యూహాత్మక తప్పిదం చేసింది. అనేక దేశాలు ఇప్పటికే ట్రంప్‌ను లెక్కచేయకుండా, ట్రంప్ వత్తిడికి లొంగకుండా వేచి చూసే ధోరణిలో ఉన్నారు. ఇప్పటివరకు ట్రంప్ విధించిన టారిఫ్‌లు అంతిమంగా అమెరికా ప్రజలను కకావికలం చేసాయి. ట్రంప్ టారిఫ్ వ్యూహాల ఫలితంగా ఇప్పటివరకు సుమారు 175 బిలియన్ డాలర్లు అమెరికా ఖాతాలో చేరినట్టు అంచనా. ఈ మొత్తం అమెరికా రీఫండ్ చేస్తుందా? ఎవరికి రీఫండ్ చేస్తుంది? అమెరికా ప్రజలకా? దిగుమతి చేసిన దేశాలకా? కంపెనీలకా? ఒకవేళ సుంకాలను తిరిగి చెల్లిస్తే, ఇప్పటికే అప్పులతో, డాలర్ ఆధిపత్యంతో బెదిరిస్తూ నెట్టుకొస్తున్న




అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదముంది. అమెరికా ప్రజలు దారుణ పరిస్థితుల్లోకి నెట్టబడ్డారు. ఈ డబ్బంతా తిరిగి ఇవ్వగలిగే స్థితిలో అమెరికా లేదు. ఇప్పటికే ట్రంప్ టారిఫ్‌లతో హడలెత్తిపోయిన అమెరికా ప్రజలు సుప్రీం తీర్పుతో తమపై విధించిన పన్నులను రీఫండ్ చేయాలని వాదిస్తున్నారు. పలు కార్పొరేట్ కంపెనీలు, అమెరికాలోని వివిధ రాష్ట్రాలు రీఫండ్ కోసం డిమాండ్ చేస్తున్నాయి. అయితే ట్రంప్ మాత్రం టారిఫ్‌ల భారం అమెరికా ప్రజలపై పడలేదని, అమెరికాకు తమ వస్తూత్పత్తులను ఎగుమతి చేసిన దేశాలపై మాత్రమే పడిందని చెప్పడం అతిశయోక్తిగా చెప్పక తప్పదు. తనకు వ్యతిరేకంగా తీర్పు వెలువడిన నేపథ్యంలో తీవ్రమైన భావోద్వేగంలో ట్రంప్ న్యాయమూర్తులను అభ్యంతరకరమైన, పరుష పదజాలంలో దూషించడం తగని పని. న్యాయస్థానం మీద కోపంతోట్రంప్5 నెలలపాటు అమల్లో ఉండేలా విదేశీ వస్తువులపై 15శాతం సుంకాలు విధిస్తూ హడావిడిగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేసారు. ఈ నేపథ్యంలో భారత్ అమెరికాల మధ్య జరగవలసిన వాణిజ్య చర్చలు వాయిదా పడ్డాయి. తమకు భారత్ 15శాతం సుంకాలు చెల్లించాలని, తమకు మాత్రం జీరో సుంకాలు వర్తిస్తాయని ట్రంప్‌చెప్పడం వాణిజ్య ఒప్పందంలోనిఅన్యాయాన్ని, అసమతుల్యతను సూచిస్తున్నది. అమెరికాకు చెందిన ప్రఖ్యాత ఆర్థికవేత్త జెఫ్రీ సాచ్స్ తాజా పరిణామాల దృష్ట్యాభారత్ పాత ఒప్పందాన్ని వదిలేసి, అమెరికాతో సరికొత్త ఒప్పందం కుదుర్చుకోవాలని చేసిన సూచనను భారత్ పరిగణలోకి తీసుకోవాలి. ట్రంప్ కూడా టారిఫ్‌ల విషయంలో పట్టువిడుపు ధోరణి ప్రదర్శించడం మంచిది. ఇప్పటికే అమెరికా ప్రజలు, రిపబ్లికన్ పార్టీ ప్రతినిధులు ట్రంప్ పట్ల విసిగి వేసారి పోయారు. కొద్దినెలల్లో జరిగే యునైటెడ్ స్టేట్స్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ చాప చుట్టేసే అవకాశముంది. రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్ సంవత్సర కాలంలోనే ప్రజల మద్దతు కోల్పోయారు. కేవలం 39 శాతం ప్రజల మద్దతు గల ట్రంప్ చరిత్రలో అత్యంత చెడ్డ వ్యక్తిగా మిగిలి పోయే అవకాశముంది. ఏదిఏమైనా ట్రంప్ పూర్తికాలం అధికారంలో కొనసాగడం దుర్లభం. ట్రంప్‌ను ఇంపీచ్ చేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రస్తుత తీర్పుకేవలం అమెరికన్లకు మాత్రమే కాకుండా అమెరికాకు తమ వస్తువులు ఎగుమతి చేస్తున్న పలుప్రపంచ దేశాలకు భారీ ఊరట కలిగించిందనే చెప్పాలి. సుంకాలను విధించే హక్కు కాంగ్రెస్‌కే ఉందని, అధ్యక్షుడికి లేదని అమెరికా సుప్రీం కోర్టు పేర్కొన్న నేపథ్యంలో భారత దేశం ఈ విషయంలో ఏం చేస్తుందో చెప్పలేం. వాణిజ్యఒప్పందం పై భారత్ పునరాలోచించాలి. ఇరు పక్షాలు జీరో సుంకాలనే అమలు చేయాలి. మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా పేర్కొంటున్న భారత్‌ఈయూ దేశాల మధ్య కుదిరిన ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ వెంటనే అమలు జరగాలని, వీలైతే ఈ జూలై నుంచే అమల్లోకి రావాలని ఈయూ దేశాలు బలంగా వాంఛిస్తున్నాయి. భారత్ అమెరికాల మధ్య కుదిరిన ఇంటిరిమ్ ట్రేడ్ డీల్ పరిస్థితి దోలాయమానంగా మారింది. ప్రస్తుత పరిస్థితులను విశ్లేషిస్తున్నామని, భారత్ పేర్కొన్నా, భారత్ పై 15శాతం టారిఫ్‌లు కొనసాగుతాయని ట్రంప్ ట్రూత్ సోషల్ లో పేర్కొన్నారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో భారత్ ఇందుకు అంగీకరిస్తుందా?లేదా ఫ్యాక్ట్ షీట్‌లో ట్రంప్‌మరిన్ని మార్పులు చేస్తారా? వేచిచూడాలి. టారిఫ్‌ల వలన అమెరికాలో నిరుద్యోగం తగ్గిందని, స్టాక్ మార్కెట్లు దూసుకు పోతున్నాయని, సుప్రీం తీర్పు అమెరికా ప్రయోజనాలకు భంగకరమని, ఇందులో విదేశీ ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయని పేర్కొంటూ, న్యాయమూర్తులను మూర్ఖులుగాను, స్వప్రయోజనాల కోసం లొంగిపోయి తీర్పు నిచ్చారని వాదించడం ట్రంప్ మూర్ఖత్వానికి పరాకాష్ట. గతంలో కూడా ఇలాగే న్యాయమూర్తులను విమర్శించినప్పుడు హద్దు దాటితే అధ్యక్షుడినైనా అరెస్టు చేస్తామంటూ హెచ్చరించిన విషయాన్ని మరచి ట్రంప్ దిగజారుడు వ్యాఖ్యలు చేయడం అమెరికా అత్యున్నత న్యాయవ్యవస్థను, చారిత్రాత్మక ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమే కాగలదు. తనకున్న అధికారాలను, చట్టాలలోని అనుకూలమైన సెక్షన్లను ఉపయోగించి, అన్నిదేశాల దిగుమతులపై 15శాతం టారిఫ్‌లు విధించి, భారత్ కూడా ఈ కోవలోకే వస్తుందని, తాము భారత్‌కు సుంకాలు చెల్లించబోమని, భారత్ మాత్రం తమకు సుంకాలను చెల్లించాలనే వితండవాదంతో ట్రంప్ ఇంకా అహం భావంప్రదర్శిస్తున్నారు. ఏదిఏమైనా ట్రంప్ పాలన అమెరికా చరిత్రలోఒక దుస్స్వప్నంగా మిగిలిపోయే అవకాశముంది. ●



ఎప్పుడైతే బాధ్యత మొత్తం మన భుజస్కంధాలపై మోపబడుతుందో అప్పుడు మనం అత్యుత్తమంగా, అత్యున్నతంగా పనిచేస్తాం.

స్వామి వివేకానంద



పోగొట్టుకున్న ధనాన్ని తిరిగి సంపాదించుకోవచ్చు. కానీ పోగొట్టుకున్న కాలాన్నితిరిగి సంపాదించలేం. కనుక ధనం కన్నా కాలం విలువైనది.

సైరన్

# ప్రజావాక్కు



## మంచి నీటి సౌకర్యం కల్పించాలి

ఉత్తరాంధ్రలో జిల్లాలో అతిసారంతో మూడు దినాల్లో76 కేసులు నమోదైఒకరి మరణంకూడా జరిగింది. ముఖ్యమంత్రి సత్వరఆదేశాలతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశారు. వెంటనే పదిలక్షలు పరిహారం చెల్లించారు. ఈ చర్య ఎంతో విలువైనది. పట్టణంలోని కొన్ని వీధులలో పైపుల ద్వారా నీరు వస్తుంది. కానీ ఆ పైపుల బిగింపు వేరుగా ఊడిపోవడం, లేక పైప్‌లైన్ పగలడం వల్ల మురికి నీరు మంచి నీటి పైపుల్లోకి వెళుతుంది. దీంతో త్రాగే నీరు పరిశుభ్రత ఉండదు. వీటిని మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగాలు వెంటనే రిపేర్లు చేయించాలి. గమనించిన ప్రజలు కూడా స్థానిక కార్యాలయానికి తెలియజేయాలి. అందరూ సహకరిస్తే సమస్య ఇంత మందికి ఒకేసారి రాదు.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

## నైతిక విలువలపై అవగాహన కల్పించాలి

ప్రతిరోజు ప్రతి విద్యా సంస్థలలో ప్రార్థన సమయంలో విద్యార్థులకు ఒక ముఖ్యమైన విషయం గురించి అవగాహన కల్పించాలి. విజ్ఞానం, పోటీపరీక్షలు, జనరల్ నాలెడ్జి, ఉన్నత విద్యా అవకాశాలు, ఆర్థిక సామాజిక రాజకీయ అంశాలు, నైతిక విలువలపై అవగాహన కల్పించాలి. నేటి విద్యార్థులను భవిష్యత్తులో భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి గాను విద్యార్థులకు ఆసక్తి అభిరుచి కలిగే విధంగా ప్రతిరోజు ప్రార్థన సమయంలో ఒక లెక్చరర్ టీచర్ టాక్‌గా ప్రతిరోజు బోధించాలి. ప్రతిరోజు టీచర్ టాక్‌లో మాట్లాడే వారిని ప్రోత్సహించే విధంగా ప్రిన్సిపాల్ ఇతర సిబ్బంది సన్మానించి గౌరవించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## కాలుష్య నియంత్రణ చేపట్టాలి

దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంది. ప్రభుత్వం ఎన్ని వాయుకాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టినా తగ్గినట్టుతగ్గి మళ్లీ పెరుగుతుంది. ఢిల్లీలో మాత్రమే కాకుండా ఇప్పుడు ముంబయిలో కూడా వాయుకాలుష్యం విపరీతంగాపెరుగుతుంది. దీనిని నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలుచేపట్టాలి. ప్రస్తుత పరిస్థితుల్లో గాలిలోకిప్రవేశించి వాతావరణాన్ని కలుషితం చేసే పొగలు చాలా ప్రమాదం.

- బి.రాజేశ్వర్, హైదరాబాద్

## మందుల ధరలు తగ్గించాలి

రోగం మనిషిని శారీరకంగా మాత్రమేకాకుండా ఆర్థికంగా కూడా దెబ్బతీస్తుంది. ఆ బలహీనతనేలాభంగా మార్చుకునే వ్యవస్థలు ఉన్నంతకాలం ఆరోగ్యం అనే భావన మాటలకే పరిమితం అవుతుంది. తాజాగా వెలుగులోకి వచ్చిన ఔషధవ్యాపారంలో అక్రమ లాభాల వ్యవహారం కొన్ని మందులపై వెయ్యి ఎనిమిది వందల శాతం వరకు లాభం వసూలు చేస్తున్నారన్న వాస్తవం మన ఆరోగ్య వ్యవస్థలోని దోపిడీని బయటపెట్టింది. ఔషధ ధరల నియంత్రణకు చట్టాలున్నప్పటికీ అవి ప్రజలరక్షణకు సరిపడేలా అమలవడం లేదు. ధరల నియంత్రణ, లాభాల పరిమితి, పంపిణీ పర్యవేక్షణ అన్నీకాగితాలకే పరిమితమయ్యాయి. తయారీదారుడి నుంచి చిల్లర విక్రేత వరకు ప్రతి దశలో లాభాలు పెంచుకుంటూ చివరికి రోగి జేబుపై భారాన్ని మోపుతున్నారు. మందు అనేది ఎంపికకాదు, అది ప్రాణాలతో ముడిపడి ఉంటుంది. ఆ అవసరాన్ని ఆసరాగా చేసుకుని ధరలు పెంచడం మానవీయంగా ఘోరమైన నేరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## గ్రామీణ రోడ్లను బాగు చేయాలి

గ్రామీణ రోడ్లుగుంతలమయంగా మారి, కంకరతేలి ప్రమాదాలు జరిగే విధంగా తయారయ్యాయి. అదే విధంగా రోడ్ల వెంట కంపచెట్లు పెరిగి వాహనదారులు గాయపడేవిధంగా ఉంటున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు గ్రామీణ ప్రాంతాలలో ప్రమాదకరంగా దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలి. కనీసం గుంతలలో మట్టినైనా నింపి వాహన దారులు ప్రమాదాలకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలి. వర్షాకాలం నాటికి రోడ్లు బాగుపడితే మంచిది. లేకుంటే ప్రజలు ఇంకా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. కనుక రోడ్లను వెంటనే బాగు చేయాలి.

-టి. యోగేందర్, నల్గొండ జిల్లా

## పేదలకు చేయూతనివ్వాలి

పేద ముస్లింలను ప్రభుత్వం ఆదుకోవాలి. చాలామంది ముస్లింలకు రెక్కాడితేకానీ డొక్కాడని పరిస్థితి ఉంది. చాలా మంది ముస్లింలు ఇంటి నుంచి బయటికి వెళ్లితే కానీ ఇల్లు గడవని పరిస్థితి ఉంది. చాలామంది చిరువ్యాపారాలు చేసుకుంటున్నారు. అలాంటి వారికి బ్యాంకురుణాలు మంజూరు చేస్తేచేయూత లభిస్తుంది. ఇప్పటివరకు చాలా మంది ముస్లింలకు సొంత ఇల్లు లేదు. అలాంటి వారిపైప్రత్యేక దృష్టిని పెట్టాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఇ ఓటింగ్.. ఒక విప్లవాత్మక అడుగు

ఎక్కులూరి నాగార్జున్ రెడ్డి

భారతీయ ప్రజాస్వామ్యంలో కీలక ఘట్టమైన ఎన్నికల ప్రక్రియను డిజిటల్ యుగానికి అనుగుణంగా మార్చడంలో బీహార్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక చారిత్రాత్మక ముందడుగు వేసింది. ఏఐ ఇంపాక్ట్ సమిట్ 2026లో కృత్రిమ మేధ ఆధారిత ఇ ఓటింగ్ వ్యవస్థను ప్రదర్శించి దేశవ్యాప్త చర్చనీయాంశం చేసిన ఈ మోడల్, ఇప్పటికే మున్సిపల్ ఉపఎన్నికల్లో విజయవంతంగా అమలు చేసి, రాబోయే శాసనసభ ఎన్నికలకు విస్తరించాలని సిద్ధమవుతోంది. ఇది విజయవంతమైతే ఇతర రాష్ట్రాలు కూడా ఈ మార్గం అనుసరించడం ఖాయం. ఇది కేవలం సాంకేతిక ఆవిష్కరణ కాదు, ప్రజాస్వామ్యాన్ని మరింత సమగ్రం, సమానం, సులభం చేసే సామాజిక న్యాయం. ప్రస్తుత ఎన్నికల వ్యవస్థలో ఓటు వేయాలనే కోరిక ఉన్నప్పటికీ అనివార్య పరిస్థితులు అడ్డుకుంటున్నాయి. వలస కార్మికులు, దూరప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు, వృద్ధులు, గర్భిణులు, వికలాంగులు – ఈ వర్గాలు పోలింగ్ బూత్‌లకు చేరుకోవడం కష్టం. ఫలితంగా పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తగ్గుతోంది. భౌతిక పరిమితులు ప్రజాస్వామ్యానికి ఆటంకం కాకూడదని బీహార్ ఎన్నికల సంఘం గుర్తించి, స్మార్ట్‌ఫోన్ ఆధారిత ప్రత్యేక యాప్ ద్వారా ఇంటి నుంచే ఓటు వేసే సౌలభ్యం కల్పించింది. ఇది డిజిటల్ ఇండియా దృష్టికోణానికి పూర్తిగా అనుగుణమైన అడుగు. ఓటు హక్కును జీవన వాస్తవాలకు అనుగుణంగా మార్చడం ద్వారా ప్రతి పౌరుడి భాగస్వామ్యాన్ని నిజం చేస్తుంది. ఈ వ్యవస్థ ఆధార్ లింక్‌కు బదులు ఎలక్షన్ ఫోటో ఐడెంటిటీ కార్డు (ఎపిక్) డేటాబేస్‌ను ఉపయోగించడం గోప్యతను కాపాడుతుంది. ఫేషియల్ రికగ్నిషన్, లైవ్‌నెస్ డిటెక్షన్, డివైస్‌లెవల్ వెరిఫికేషన్, బ్లాక్‌చెయిన్ ఆధారిత ఎన్‌క్రిప్షన్ – ఈ బహుళస్థాయి రక్షణ వ్యవస్థ నకిలీ ఓట్లకు అవకాశం ఇవ్వదు. ప్రతి ఓటు ఎన్‌క్రిప్ట్ అయి బ్లాక్‌చెయిన్‌లో రికార్డ్ అవుతుంది. కాబట్టి దాన్ని మార్చడం లేదా తొలగించడం అసాధ్యం. స్మార్ట్ కాంట్రాక్ట్స్ ఈవీఎం మాదిరిగా ఓట్ల





లెక్కింపును స్వయం చాలకంగా చేస్తాయి. ఎన్నికల అధికారి డిజిటల్ సిగ్నేచర్, టూఫ్యాక్టర్ అథెంటికేషన్, హ్యాష్ వెరిఫికేషన్ లేకుండా డీక్రిప్షన్ సాధ్యం కాదు. ఏఐ ఆధారిత ఓసీఆర్ లెక్కింపు వ్యవస్థ మానవ తప్పిదాలను తగ్గించి, ఫలితాలను సత్వరం వెలువరిస్తుంది. వీడియో రికార్డులు, ఆడిట్ లాగ్స్ ద్వారా ఏ దశలోనైనా ధ్రువీకరణ సాధ్యం. ఇలాంటి బహుళ రక్షణలు ఇ ఓటింగ్‌ను నమ్మదగినదిగా, పారదర్శకంగా చేస్తాయి. అయితే, ఏ వినూత్న వ్యవస్థ అయినా సవాళ్లు లేకుండా ఉండదు. డిజిటల్ లిటరసీ తక్కువగా ఉన్న బీహార్‌లో వృద్ధులు, తొలిసారి ఓటు వేసేవారికి యాప్ వినియోగం కష్టం కావచ్చు. పాత ఎపిక్ ఫోటోలు, మసక వెలుతురు, లోరెజల్యూషన్ కెమెరాలు, ఇంటర్నెట్ అంతరాయాలు ధ్రువీకరణలో అడ్డంకులు కలిగించవచ్చు. రిటర్నింగ్ అధికారులకు డీఎస్‌సీ టోకెన్లు, బ్యాలెట్ అన్‌లాక్ వంటి వాటిపై ప్రత్యేక శిక్షణ అవసరం. గోప్యత, పారదర్శకతపై రాజకీయ నాయకుల నుంచి వ్యతిరేకత రావచ్చు. కానీ బీహార్ ఎన్నికల సంఘం నమూనా ఓటింగ్, పబ్లిక్ డెమోల ద్వారా నమ్మకం సంపాదించడం చాలా సరైన వ్యూహం. ఈ సవాళ్లను అధిగమించడం ద్వారా ఈ వ్యవస్థ మరింత బలపడుతుంది. బీహార్ ఈ చొరవతో దేశ ఎన్నికల చరిత్రలో కొత్త అధ్యాయం రాస్తోంది. ఇది విజయవంతమైతే ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగి, నిజమైన ప్రజాసమ్మతి ప్రతిబింబిస్తుంది. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఈ మోడల్‌ను జాతీయ స్థాయిలో అధ్యయనం చేసి, ఎన్‌ఆర్‌ఐలు, వలస కార్మికులకు విస్తరించాలి. హైబ్రిడ్ మోడల్ (రిమోట్ + బూత్), నిరంతర సైబర్ ఆడిట్స్, సమగ్ర అవగాహన కార్యక్రమాలు చాలా అవసరం. డిజిటల్ ప్రజాస్వామ్యం కేవలం సాంకేతికత కాదు, అది ప్రతి పౌరుడి ఓటు హక్కును నిజం చేసే సామాజిక బాధ్యత. బీహార్ చూపిన మార్గం భారతదేశం మొత్తం అనుసరించాల్సిన మార్గం. జాగ్రత్తగా, పారదర్శకంగా అమలు చేస్తే ఇఓటింగ్ నిజమైన గేమ్ చేంజర్ కానుంది. ఈ అడుగు భారత ప్రజాస్వామ్యాన్ని 21వ శతాబ్దపు డిజిటల్ యుగానికి తీసుకెళ్లే చారిత్రక మైలురాయి అవుతుంది. ●

# పశు సంపద పెంచితేనే.. స్వచ్ఛమైన పాలు

మిద్దె సురేష్


ప్రస్తుతం ప్రచారంలో ఉన్న వార్త కల్తీ పాలు ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మదిలో మెదులుతున్న సందేహం పిల్లలు త్రాగే పాల మొదలు ఇంట్లో వంటకు వాడే పదార్థాల వరకు కల్తీనే అని చెప్పవచ్చు. పెద్ద పెద్ద హోటల్స్ కూడా ప్రామాణికాలు పాటించడం లేదని ఫుడ్ కమీషన్ వారే తెలిపారు. మనం తీసుకునే ఆహార పదార్థాల నుండి ఆరోగ్యానికై వేసుకునే మందుల వరకు కల్తీ దీంట్లో ఇప్పుడు ప్రధానమైన అంశం కల్తీ పాలు. వివిధ రసాయనాలతో నాసిరకం పదార్థాలతో పాలు తయారు చేస్తున్నారని ఆరోపణ, దాంట్లో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌లో కల్తీ పాలు తాగి ఆస్పత్రి పాలు అయిన చిన్నారుల, పెద్దల పరిస్థితి చూస్తూనే ఉన్నాం. అనారోగ్యులు శక్తి కోసం పాలు తీసుకుంటారు, ఆ పాలలో కూడా నాణ్యత లేదు అంటే వారి ఆరోగ్య పరిస్థితి ఏంటో మనమే అర్థం చేసుకోవాలి. పెరిగిన ప్రపంచీకరణలో అంతరించిపోతున్న పశు సంపద పెరుగుతున్న జనాభాకు సరిపోను మంచి పాలు అందడం లేదు. వీటిలో స్వచ్ఛమైన పాలు ఏవో కల్తీ ఏవో తెలియకా కల్తీ పాలు త్రాగి అనేక రోగాల బారిన పడుతున్నారు. స్వచ్ఛమైన గేదే పాలు చూద్దామన్న కనిపించడం లేదు. దాదాపు రెండు దశాబ్దాల క్రింతం గ్రామీణ ప్రాంతాల్లో పశు సంపద వ్యవసాయంతో తులతూగుతూ రైతులకు ఆర్థిక ఆదాయంతో వెన్నుదన్నుగా నిలిచింది. క్రమంగా పెరిగి ప్రపంచీకరణలో వ్యవసాయ భూమి తగ్గడంతో పాటు వ్యవసాయం చేసే వారు కూడా తగ్గుతున్నారు. రైతులకు జీవనాధారమైన వ్యవసాయం భూమిని నమ్ముకొని సాగు చేసిన అధిక దిగుబడి రాక తప్పని పరిస్థితులలో అనేక రసాయన ఎరువులు వాడుతున్నారు, ఇలా వాడకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సేంద్రియ ఎరువులు రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చి వాటిపై అవగాహన కల్పించాలి. రసాయనాలతో పండించిన పంటలో నాణ్యతతో పాటు రుచిని కూడా కోల్పోతుంది. ప్రస్తుత సమాజంలో కొంత మందికి వ్యవసాయ భూమి ఉన్న వ్యవసాయం చేయడానికి నామోషిగా భావిస్తూ ఉద్యోగాలకై పట్టణ ప్రాంతాలకు పరుగులు తీస్తున్నారు కానీ భవిష్యత్తు కాలంలో వ్యవసాయానికి ప్రాధాన్యత పెరుగుతుంది. దాంట్లో ముఖ్యంగా సేంద్రియ వ్యవసాయానికి డిమాండ్ పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే ఇప్పటికీ సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన కూరగాయలు, పంటకు అధిక ప్రాధా



న్యత ఇస్తున్నారు ప్రజలు. భవిష్యత్తు కాలంలో కూడా రసాయనాలు లేకుండా పండించిన పంటకు మంచి ఆధారణ ఉంటుంది. సేంద్రియ వ్యవసాయం పెరుగుతే పశు సంపద కూడా పెరుగుతుంది. ఎందుకంటే వ్యవసాయానికి పశు సంపదకు అవినాభావ సంబంధం ఉంటుంది. పశు సంపదను ప్రోత్సహించడానికి ప్రభుత్వాలు రైతులకు రాయితీలు ఇస్తున్న సద్వినియోగం చేసుకోవడము లేదు. భవిష్యత్తుతరం యువ రైతులదే కాబట్టి వారు సంపూర్ణ అక్షరాస్యులు. వారికి పరిజ్ఞానంతో అభివృద్ధి గడించాలని కోరుకుంటూ, రైతులు నష్టపోకుండా సేంద్రియ వ్యవసాయం, పశు సంపదను పెంచుతూపోతే లాభాల బాటలో ముందుకుపోయే అవకాశం ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్లాస్టిక్‌ను రసాయనాలను అదుపు చేయాలని చెప్పుతునే సేంద్రియ వ్యవసాయానికి పెద్దపీఠ వేస్తుంది, అదే విధంగా వ్యవసాయం చేయడానికి ముందుకు వస్తున్న యువతకు ప్రభుత్వాలు వెన్నుదన్నుగా నిలబడితే భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పాలు ఆహార పదార్థాలు అందించవచ్చు. పాడిరైతులకు అనేక రాయితీలు, సంక్షేమం ప్రభుత్వం అందిస్తున్న వాటిపై అవగాహన లేక ఉపయోగించుకోవడం లేదు. రైతులకు రాయితీ సంక్షేమం చేరువ చేసే బాధ్యత సంబంధించిన వ్యవసాయ అధికారులపైనే ఉంది. ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో రైతు సదస్సులు నిర్వహించాలి. పశు సంపద పెంపుదలకు లక్ష్యంతో పని చేయాలి ప్రభుత్వాలు. కల్తీని నియంత్రిస్తేనే నిజమైన పాడి. రైతులకు న్యాయం కూడా జరుగుతుంది. ప్రజా ఆరోగ్యం కుదట పడుతుంది. వ్యవసాయం లాభదాయకమైనప్పుడు వ్యవసాయ ఉత్పత్తులను చేయడానికి యువతరం ముందుకు వస్తుంది. కల్తీపాలతోపాటు కల్తీ ఆహార పదార్థాలను తయారు చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకునే విధంగా కొత్త చట్టాలు తీసుకువచ్చినప్పుడే ప్రజలకు నాణ్యమైన పోషకాహారం అందించగలం. ప్రపంచంలో 33 శాతం పశు సంపద భారత దేశంలో ఉన్న ప్రజలందరికి సహజమైన పాలు దొరకటం లేదు. యాంత్రిక పెరుగుదల వల్ల సాంప్రదాయ పశు సంపద, వ్యవసాయం క్రమంగా పల్లె ప్రాంతాలలో మందగిస్తుందని చెప్పాలి. వ్యవసాయ ఆధారిత ప్రాంతాలైన ఆంధ్ర, తెలంగాణలో కూడా స్వచ్ఛమైన పాలకొరత ఉందని చెప్పడానికి ప్రస్తుత సంఘటనలే నిదర్శనం. గేదే పాలు సాధారణమైన ధర ఉన్న ఆవు, మేక, గొర్రె పాలకు విపరీతమైన డిమాండ్ ఉంది, అందుకే పాడి పంటల వైపు యువత రావాలి. భవిష్యత్తులో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు పశు, వ్యవసాయంతో విరివియాలని ఆశిద్దాం. ●

# ఇన్‌స్టాలో మోడీ ఫాలోవర్లు 10 కోట్లు

## ప్రపంచ రికార్డు సృష్టించిన భారత ప్రధాని



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్‌లో సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించారు. 100 మిలియన్ల (10 కోట్లు) ఫాలోవర్ల మైలు రాయిని దాటిన తొలి ప్రపంచ నేతగా ఆయన చరిత్రకెక్కారు. 2014లో ఇన్‌స్టాగ్రామ్ లో చేరిన మోదీ, దశాబ్ద కాలంలో ఈ అరుదైన ఘనతను సాధించడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాధినేతలతో పోలిస్తే ప్రధాని మోదీ ఫాలోవర్ల సంఖ్య అత్యధికంగా ఉంది. రెండో స్థానంలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (43.2 మిలియన్లు) కంటే మోదీకి రెట్టింపునకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. తర్వాతి ఐదుగురు ప్రపంచ నేతల ఫాలోవర్ల సంఖ్యను కలిపినా కూడా మోదీ సంఖ్యను అందుకోలేకపోవడం గమనార్హం. ఈ జాబితాలో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో (15 మిలియన్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా (14.4 మిలియన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. దేశీయంగా కూడా ఇతర రాజకీయ నాయకుల కంటే మోదీ చాలా ముందంజలో ఉన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సుమారు 16.1 మిలియన్ల ఫాలోవర్లతో రెండో స్థానంలో ఉండగా, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 12.6 మిలియన్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు. ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలోనూ మోదీకి భారీ ఫాలోయింగ్ ఉంది. ఎక్స్ (ట్విట్టర్)లో ఆయనకు 106.2 మిలియన్ల మంది, ఫేస్‌బుక్‌లో 54 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. సోషల్ మీడియా లోనే కాకుండా, ప్రపంచ నేతల ఆమోద రేటింగుల్లోనూ మోదీ అగ్రస్థానంలో నిలుస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి ఆరంభంలో అమెరికాకు చెందిన మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన సర్వేలో మోదీ 67 శాతం అప్రూవల్ రేటింగ్‌తో మొదటి స్థానంలో నిలిచారు. ఇదే సర్వేలో ట్రంప్ 40 శాతం రేటింగ్‌తో 11వ స్థానంలో ఉన్నారు.

# ట్రంప్‌కు షాక్

## అక్రమ వసలదారుల తరలింపు అక్రమం

## తప్పుపట్టిన ఫెడరల్ కోర్టు



**వాషింగ్టన్, ఫిబ్రవరి 26:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు మరో ఎదురుదెబ్బ తగిలింది. అక్రమ వలసదారులను ఇతర దేశాలకు తరలించడాన్ని అక్కడి ఫెడరల్ కోర్టు తప్పుబట్టింది. ట్రంప్ కార్యవర్గం నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ మసాచుసెట్స్‌లోని యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి బ్రియాన్ మర్ఫీ ఈ మేరకు తీర్పునిచ్చారు. అధికారం చేపట్టినప్పటి నుంచి అక్రమ వలసదారులపై ట్రంప్ కొరడా ఝుళిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వలసదారులను యుఎస్ నుంచి గ్వాటమాల, దక్షిణ సూడాన్, కోస్టారికా వంటి ఇతర దేశాలకు తరలించారు. తరలింపు ఎదుర్కొంటున్న వలసదారులు దీనిపై కోర్టులో దావా వేయగా, తాజాగా న్యాయస్థానంలో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సరైన భద్రతా చర్యలు తీసుకోకుండా అక్రమ వలసదారులకు ముందస్తు నోటీసులు, తగిగన సమయం ఇవ్వకుండా వారికి సంబంధం లేని వేరే దేశాలకు తరలించడం చట్టవిరుద్ధమని తీర్పునిచ్చింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్ యంత్రాంగానికి 15 రోజుల పాటు సమయం ఇచ్చింది.

# కాలపరీక్షను తట్టుకొన్న భారత్-ఇజ్రాయెల్ బంధం

## ఇరుదేశాల మధ్య పలు అవగాహన ఒప్పందాలు

## ఇక ఇజ్రాయెల్‌లో కూడా యుపిఐ సేవలకు ఎంఓయు



**జెరూసలెం, ఫిబ్రవరి 26:** భారత్ ఇజ్రాయెల్ మధ్య సంబంధాలు సవాళ్లను తట్టుకుని కాలపరీక్షకు నిలిచాయని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. పరస్పర విశ్వాసం, ప్రజాస్వామ్య విలువలపై ఏర్పడిన ఈ బంధం ఎంతో బలమైనదని పేర్కొన్నారు. ఇరు దేశాల భాగస్వామ్యాన్ని శాంతి, ఆవిష్కరణ, శ్రేయస్సు కోసం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచుతూ చారిత్రక నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. జెరూసలేంలో గురువారం ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహుతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఇరుదేశాల మధ్య పలు కీలక అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) జరిగాయి. కృత్రిమ మేథ, క్వాంటం, క్రిటికల్ మినరల్స్ వంటి రంగాల్లో సహకారాన్ని వేగవంతం చేసేందుకు క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ పార్ట్‌నర్‌షిప్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇజ్రాయెల్‌లో యూపీఐ సేవలను వినియోగించేందుకు ఒప్పందం కుదరడం సంతోషంగా ఉందన్నారు. వ్యవసాయ రంగంలో సహకారానికి సుదీర్ఘ చరిత్ర ఉందని, దీన్ని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్లు ప్రధాని చెప్పారు. ఇజ్రాయెల్ సహకారంతో భారత్‌లో ఏర్పాటు చేసిన సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ విజయవంతం కావడంతో వాటి సంఖ్యను 100కు పెంచుతామన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి తుది రూపు ఇస్తామని పేర్కొన్నారు. మొత్తంగా 27 రంగాల్లో పరస్పర సహకారం అందించేందుకు ఉభయదేశాలు సిద్ధం కావడం హర్షణీయ మన్నారు. ఉగ్రవాదంపై ఇరుదేశాల వైఖరి స్పష్టంగా ఉందని, దానికి ప్రపంచంలో చోటు లేదని మోదీ స్పష్టంచేశారు. గాజా శాంతి ప్రణాళిక ద్వారా శాంతికి మార్గం ఏర్పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇచ్చిందని పునరుద్ఘాటించారు. తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ ఇజ్రాయెల్ చారిత్రక గడ్డపై అడుగుపెట్టడం గర్వంగా, భావోద్వేగంగా ఉందని మోదీ అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ నెస్సెట్‌లో ప్రసంగించే అవకాశం కల్పించినందుకు, స్పీకర్ మెడల్‌తో సత్కరించినందుకు ఆ దేశ ప్రధాని నెతన్యాహుకు, ఇజ్రాయెల్ ప్రజలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన చిన్నదే అయినప్పటికీ, అది అసాధారణంగా ఫలవంతమైందని, హృదయాలను కదిలించిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. గురువారం జెరూసలేంలో చర్చల అనంతరం ఏర్పాటు చేసిన మీడియా మీట్‌లో మాట్లాడుతూ ఒక అద్భుతమైన పర్యటన. పర్యటన ముగింపు కూడా అంతే అద్భుతంగా ఉంది. నిన్న ఇజ్రాయెల్ పార్లమెంట్ నెస్సెట్‌లో మోదీ చేసిన ప్రసంగం అందరి కళ్లను చెమర్చేలా చేసిందని నెతన్యాహుఅన్నారు. ఇరు దేశాల్లోని ప్రతిభావంతుల మధ్య సహకారం గురించి చర్చించామని, వాటిని నిర్దిష్ట ప్రణాళికలుగా మారుస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా భారత్‌లో ప్రభుత్వ స్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన ప్రకటించారు. భారత పర్యటనకు రావాలని ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహును ప్రధానిమోడీ ఆహ్వానించారు. ఇది ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. మోడీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం చాలా సమర్థవంతంగా పనిచేస్తోందని నెతన్యాహు కితాబిచ్చారు. ఆవిష్కరణలను అందిపుచ్చుకున్న వారికే భవిష్యత్తు ఉంటుంది. భారత్, ఇజ్రాయెల్ గర్వించదగిన ప్రాచీన నాగరికతలు భవిష్యత్తును అందిపుచ్చుకోవడానికి మేం నిశ్చయించుకున్నాం. కలిసికట్టుగా మరింత అభివృద్ధి సాధించగలమని అన్నారు. ప్రెసిషన్ అగ్రికల్చర్, ప్రెసిషన్ ఎడ్యుకేషన్ వంటి రంగాల్లో కలిసి పనిచేయడం ద్వారా ప్రతి ఒక్కరి సామర్థ్యాన్ని వెలికితీయవచ్చని నెతన్యాహు అన్నారు.

# స్వరం మార్చిన కెనడా




**ఒట్టావా, ఫిబ్రవరి 26:** జస్టిన్ ట్రూడో హయాంలో ఒడుదొడుకులకు గురైన భారత్–కెనడా సంబంధాలు మళ్లీ గాడిన పడుతున్నాయి. ప్రస్తుత ప్రధాని మార్క్ కార్నీ భారత్‌తో స్నేహానికి మొగ్గు చూపుతున్నారు. ఆయన మన దేశ పర్యటనకు రానున్నారు. ఇలాంటి సమయంలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. మన ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను కెనడా అధికారులు వెనక్కి తీసుకున్నారు. రెండేళ్ల క్రితం.. కెనడా ఎన్నికల్లో విదేశీ శక్తులు జోక్యం చేసుకున్నాయంటూ అక్కడి విపక్షాలు ఆరోపించాయి. దాంతో అప్పటి ట్రూడో ప్రభుత్వం ఒక స్వతంత్ర కమిషన్ ఏర్పాటు చేసింది. ఆ క్రమంలో జరిగిన దర్యాప్తులో భారత్ పేరును చేరుస్తూ కెనడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాంతో రెండు దేశాల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. అయితే ఈ ఆరోపణలను భారత్ ఖండించింది. ఇతర దేశాల ప్రజాస్వామ్య ప్రక్రియలో జోక్యం చేసుకోవడం భారత్ విధానం కాదని తేల్చి చెప్పింది. అది జరిగిన కొన్ని రోజులకే ట్రూడో ఎత్తులకు షాక్ తగిలింది. కెనడా రాజకీయాల్లో భారత్ ఎలాంటి జోక్యం చేసుకోలేదని దర్యాప్తులో తేటతెల్లమైంది. 2021 నాటి ఎన్నికలను ప్రభావితం చేసేలా న్యూఢిల్లీ ప్రయత్నాలు చేసినట్లు తమ దృష్టికి రాలేదని కెనడాలో ఎన్నికలను పర్యవేక్షించిన ఓ సీనియర్ అధికారి కమిషన్‌కు వెల్లడించారు. ఇప్పుడు ఆ ఎన్నికల జోక్యం అంశంపైనే కార్నీ ప్రభుత్వం స్పందించింది. తమ దేశ ప్రజాస్వామ్య ప్రక్రియలో భారత్ జోక్యాన్ని తాము విశ్వసించడం లేదని కెనడా అధికారి వెల్లడించారు. అదే విశ్వసిస్తే తమ ప్రధాని భారత పర్యటనకు వెళ్లే అవకాశమే లేదన్నారు. 'ఈ అంశాలపై మేం భారత ప్రభుత్వంతో సమగ్ర చర్చలు జరిపాం. విదేశీ జోక్యాన్ని నివారించేలా మా వద్ద మెరుగైన భద్రతా చర్యలు ఉన్నాయి' అని సదరు అధికారి మీడియాతో మాట్లాడారు.

# గంగమ్మ సాక్షిగా ఒక్కటైన మెక్సికో జంట



**వారణాసి, ఫిబ్రవరి 26:** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించేవాళ్లు ఈ ప్రపంచంలోని చాలా దేశాల్లో ఉన్నారు. తాజాగా రూయిజ్ కాబోల్ , గొంజాలో మిగ్వెల్ జంట సైతం ఇదే ఆలోచనతో మెక్సికోనుంచి వారణాసికి వచ్చింది. అస్సీ ఘాట్ వద్ద నీటిపై తేలుతున్న పడవలో వేదమంత్రాల నడుమ అగ్ని సాక్షిగా వివాహం చేసుకున్నారు. మెక్సికన్ సంప్రదాయానికి భిన్నంగా విన్నూత రీతిలో ఈ జంట వివాహం జరిగింది. వరుడు ధోవతి, కుర్తా వేసుకుని తలపాగా ధరించగా వధువు బనారస్ చీరలో మెరిసిపోయింది. ఆచార్య దీపక్ పాండే పెళ్లి మంత్రాలు చదివారు. దేశ విదేశీ పర్యా టకులు ఘాట్ వద్ద గుమికూడి ఈ వేడుకను ఆసక్తిగా తిలకించారు. కొత్తజంటపై పలువురు పూలవర్షం కురిపించారు.



# తొమ్మిదేళ్ల విద్యార్థిని గుండెపోటుతో మృతి

**జైపూర్, ఫిబ్రవరి 26:** రాజస్తాన్‌లోని నగౌర్ జిల్లాలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో చదువుతున్న 9 ఏళ్ల విద్యార్థిని గుండెపోటుతో మరణించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన సోమవారం ఉదయం గోటాన్ పట్టణంలో జరిగింది. తాల్నాపూర్‌కు చెందిన అయిదో తరగతి విద్యార్థిని దివ్య బపేడియా స్కూల్ మైదానంలో ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలింది. ఉదయం స్కూల్ ప్రార్థనలు జరగడానికి ముందు తోటి విద్యార్థులతో కలిసి ఆడుతూ కనిపించిన ఆ అమ్మాయి అకస్మాత్తుగా కిందపడిపోవడం అనుమానాలకు తావుతీసింది. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు ఆ బాలికను స్కూల్ సిబ్బంది తీసుకెళ్లింది. అప్పటికే ఆ చిన్నారి మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. బహుశా గుండె పోటు వల్ల ఆ అమ్మాయి మరణించి ఉంటుందని డాక్టర్లు అనుమానం వ్యక్తం చేశారు. స్కూల్ ఆవరణలో దివ్య ఆడుకుంటున్న సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు సేకరించారు. ఆడుతూనే ఆమె ఒక్కసారి కిందపడిపోయినట్లు ఆ ఫుటేజ్‌లో ఉన్నది. గతంలో ఆ విద్యార్థినికి ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవని, శరీరంపై గాయాలు కూడా లేవని, ప్రాథమిక అంచనా ద్వారా కార్డియాక్ అరెస్టు జరిగినట్లు తెలుస్తోందని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఇంచార్జీ డాక్టర్ సుక్రామ్ తెలిపారు. పోస్టుమార్టమ్ నిర్వహించేందుకు నిరాకరించడంతో ఆ బాలిక మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

# ఎన్సీఇఆర్టీ పుస్తకంపై తక్షణ నిషేధం

## సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను మంటగలిపేలా పాఠ్యపుస్తకాల్లో అభ్యంతరకర అంశాలను ప్రచురించిన ఎన్‌సీఈఆర్‌టీకి సుప్రీంకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ఎనిమిదో తరగతి సామాజిక శాస్త్ర పుస్తకంలో న్యాయ వ్యవస్థలోని అవినీతిపై చేర్చిన అధ్యాయాన్ని తీవ్రంగా పరిగణించిన అత్యున్నత న్యాయ స్థానం ఆ పుస్తకంపై తక్షణ నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది కేవలం పొరపాటు కాదు న్యాయవ్యవస్థను కించపరిచేలా చేసిన ఉద్దేశపూర్వక కుట్ర అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అత్యంత ఘాటైన పదజాలంతో విరుచుకుపడ్డారు. ఎన్‌సీఈఆర్‌టీ ప్రయోగించిన బుల్లెట్ తో న్యాయవ్యవస్థ రక్తం చిందిస్తోంది. కోర్టుల విశిష్ట చరిత్రను వివరించాల్సింది పోయి వ్యవస్థను అణచివేసేలా పాఠాలు రాయడం సరికాదు అని మండిపడ్డారు. యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పట్ల అగౌరవం కలిగించేలా ఈ పాఠ్యాంశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యులెవరో తేలేవరకు ఈ విషయాన్ని వదిలిపెట్టబోమని, జవాబుదారీతనం ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. కోర్టు ఆగ్రహాన్ని గమనించిన కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా బేషరుతుగా క్షమాపణలు కోరారు. ఈ పాఠ్యాంశాన్ని ప్రభుత్వం ఏమాత్రం సమర్థించడం లేదని, పబ్లిక్ నోటీసు ద్వారా క్షమాపణలు చెబుతామని వెల్లడించారు. ఇప్పటికే వివాదాస్పద పుస్తకాల పంపిణీని నిలిపివేసి, వెబ్‌సైట్ నుంచి కూడా ఆ పాఠాలను తొలగించామని కోర్టుకు వివరించారు. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎన్‌సీఈఆర్‌టీ డైరెక్టర్, స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీకి కోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వీలు ఈ వివాదాన్ని కోర్టు దృష్టికి తీసుకురావడంతో సుప్రీంకోర్టు దీనిని సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టింది. ఈ కేసులో తదుపరి పరిణామాలు మార్చి 11న జరిగే విచారణలో వెల్లడికానున్నాయి.

# ఆపరేషన్ సింధూర్ ఎస్-400 రిలీజ్ చేసిన ఎయిర్‌ఫోర్స్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** ఎస్400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్‌కు చెందిన లైవ్ యాక్షన్ వీడియోను గురువారం భారతీయ వైమానిక దళం విడుదల చేసింది. గత ఏడాది పాకిస్థాన్‌తో జరిగిన ఆపరేషన్ సింధూర్ సమయంలో ఎస్400 మిస్సైల్ వ్యవస్థ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అయితే తొలిసారి ఈ క్షిపణి ఫైరింగ్‌కు చెందిన వీడియోను రిలీజ్ చేస్తున్నట్లు ఐఏఎఫ్ పేర్కొన్నది. సైనిక చరిత్రలోనే ఈ మిస్సైల్ వ్యవస్థ ఓ రికార్డును స్థాపించినట్లు పేర్కొన్నది. చాలా దూరం నుంచి గగనతలం లోనే విమానాన్ని షూట్ చేసినట్లు ఐఏఎఫ్ తన వీడియో ద్వారా వెల్లడించింది. రష్యా తయారీకి చెందిన ఎస్400 డిఫెన్స్ సిస్టమ్ ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్ వైమానిక దళానికి చెందిన ఓ యుద్ధ విమానాన్ని నేల కూల్చింది. సుమారు 300 కిలోమీటర్ల దూరం లో ఉన్న టార్గెట్‌ను ఎస్400 క్షిపణి కూల్చినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ భూభాగంలో ఆ విమానాన్ని కూల్చివేసినట్లు అంచనా వేస్తున్నారు. అయితే ఆ ఘటనకు చెందిన రాడార్ దృశ్యాలను ఈ వీడియో ద్వారా రిలీజ్ చేశారు. వాస్తవానికి ఈ వీడియోలో ఉన్నది ఆపరేషన్ సింధూర్‌కు చెందిన ఒరిజినల్ మిస్సైల్ ఫుటేజ్ కాదని, కానీ వాయు శక్తి విన్యాసాల ప్రమోషన్ కోసం ఈ వీడియోను రూపొందించినట్లు తెలుస్తోంది. రాజస్థాన్‌లోని పోక్రాన్‌లో ఫిబ్రవరి 27వ తేదీ నుంచి వాయు శక్తి విన్యాసాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రమోషనల్ వీడియోను రిలీజ్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకి స్థాన్‌కు చెందిన డజన్ విమా నాలను కూల్చినట్లు గత అక్టోబర్‌లో ఐఏఎఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ పేర్కొన్న విషయం తెలిసిందే.

# సంక్షిప్తంగా..

## నేడు ప్రచండ్ యుద్ధ హెలికాప్టర్‌లో ముర్ము గగన విహారం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం రాజస్థాన్‌లో పర్యటించనున్నారు. పర్య టనలో భాగంగా శుక్రవారం ఆమె జైసల్మేర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌ను సందర్శించనున్నారు. ఈ సందర్భంగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తేలికపాటి యుద్ధ హెలికాప్టర్ ప్రచండ్‌లో గగన విహారం చేయనున్నారు. అనంతరం భారత్ – పాకిస్థాన్ సరిహద్దు సమీపంలోని పోఖ్రాన్‌లో వైమానిక దళం ఆధ్వర్యంలో వాయు శక్తి పేరిట నిర్వహించనున్న విన్యాసాలను వీక్షించనున్నారు.

## రన్యారావుకు మరిన్ని చిక్కులు



**బెంగళూరు, ఫిబ్రవరి 26:** అక్రమంగా బంగారం తరలించిన కేసులో అరెస్టయిన కన్నడ నటిరన్యారావు మరిన్ని చిక్కుల్లో పడింది. మొత్తం రూ.102 కోట్ల బంగారం స్మగ్లింగ్ కేసులో ఆమెపై ఆరోపణలు రాగా తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో ఆమె పేరు కూడా ఉంది. స్మగ్లింగ్ సిండికేట్ ఒక ఏడాదిలో 127 కిలోల బంగారాన్ని భారత్‌కు స్మగ్లింగ్‌చేసిందని ఆరోపణలువచ్చాయి. తమ హ్యాండ్లర్లు, ఆభరణాల వ్యాపారులు దానిని దేశీయమార్కెట్‌లోకి చొప్పించారని ఈడీ దర్యాప్తులో గుర్తించింది. దాంతో బెంగళూరులోని పీఎంఎల్‌ఏ కోర్టులో ఈడీఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అందులో రన్యారావు పేరుతోపాటు ఆమె సహాయకుడిగా భావిస్తోన్న తరుణ్ కొండూరు, బళ్లారికి చెందిన గోల్డ్ డీలర్ సాహిల్ జైన్ పేర్లను చేర్చింది.

## కేరళ స్టోరీ2 సినిమా విడుదలపై హైకోర్టు స్టే




**తిరువనంతపురం, ఫిబ్రవరి 26:** కేరళ స్టోరీ2 సినిమా విడుదలపై కేరళ హైకోర్టు స్టేవిధించింది. శుక్రవారం విడుదల కావాల్సిన కేరళ స్టోరీ2 సినిమాను నిలిపివేసింది. సెన్సార్ బోర్డు తీరుపై కేరళ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సినిమాలో వివాదాస్పద అంశాలు ఉన్నాయని, సినిమా సరిగ్గా చూడకుండానే అనుమతి ఎలా ఇచ్చారంటూ సెన్సార్ బోర్డుపై కోర్టు మండిపడింది. ఫిర్యాదులను సెన్సార్ బోర్డు పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించింది. పిటిషనర్లు ఇంటీరియమ్ అప్లికేషన్ ద్వారా అదనపు డాక్యుమెంట్స్ సబ్‌మిట్ చేయడానికి అవకాశం కల్పించింది. 30 నిమిషాలకు పైగా వాదోపవాదాలు నడిచాయి. అనంతరం కోర్టు విచారణను వాయిదా వేసింది.

## ఇరాన్‌కు జెడి వాన్స్ వార్నింగ్




**వాషింగ్టన్, ఫిబ్రవరి 26:** ఇరాన్–అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో యుఎస్ ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. సైనిక చర్యకు సంబంధించి తమ బెదరింపులను ఇరాన్ సీరియస్‌గా తీసుకోవాలన్నారు. వాన్స్‌ఫ్యాక్స్ న్యూస్‌తో మాట్లాడుతూ చెత్త పాలకుల చేతుల్లో అణ్వాయుధాలు ఉండటం సరికాదంటూ ఇరాన్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. దౌత్య చర్చలను అమెరికా బలహీనతగా చూడొద్దంటూ హెచ్చరించారు. తమ అధ్యక్షుడు ట్రంప్ దౌత్యపరమైన మార్గాలనే ఇష్టపడతారంటూనే.. ఆయన వద్ద మరిన్ని ఎంపికలు కూడా ఉన్నాయంటూ బెదరింపులకు పాల్పడ్డారు. ఈ క్రమంలోనే గురువారం జెనీవాలో ఇరుదేశాలు మరోమారు చర్చలకు సిద్ధమయ్యాయి.

## మోడీ పర్యటన ముగిసిన వెంటనే ఇరాన్‌పై అమెరికా దాడి: ఒవైసీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి26:** రెండు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా ఇజ్రాయెల్ వెళ్లిన ప్రధానమంత్రి మోడీపై స్వదేశంలో రాజకీయ వేడి రాజుకుంది. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ప్రధాని పర్యటన తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని పర్యటన ముగిసిన వెంటనే అంతర్జాతీయంగా పెనుమార్పులు సంభవించే అవకాశం ఉందంటూ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పర్యటన ముగిసిన వెంటనే ఇరాన్‌పై అమెరికా దాడి చేసే అవకాశం ఉందని అన్నారు.

## కొత్తరాజకీయ పార్టీపేరు త్వరలోనే వెల్లడిస్తా: శశికళ



**చెన్నై, ఫిబ్రవరి 26:** తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి వి.కె. శశికళ తన రాజకీయ పునరాగమనాన్ని ఖాయం చేస్తూ సంకేతాలిచ్చారు. వారం రోజుల్లో తన కొత్త రాజకీయ పార్టీ పేరును వెల్లడిస్తానని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని ఆమె స్పష్టం చేశారు. చెన్నై విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడిన ఆమె, పార్టీ ప్రారంభానికి ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

# 20యేళ్ల స్నేహానికి గుర్తుగా అరుదైన పుష్పానికి మోడీ పేరు



**జెరూసలెం, ఫిబ్రవరి 26:** భారత ప్రధాని నరేంద్ర మోడీకి మరో అరుదైన గౌరవం దక్కింది. ఇజ్రాయెల్‌లోని ఓ ఫ్లవర్ గార్డెన్‌లో కొత్తగా అభివృద్ధి చేసిన వేగంగా పెరిగే తెల్లని క్రిసాన్తిమం అనే పుష్పానికి ప్రధాని గౌరవార్థం 'మోడీ' అని నామకరణం చేశారు. 2017లో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇజ్రాయెల్‌కు వెళ్లిన మొదటి ద్వైపాక్షిక సందర్శన సందర్భంగా జరిగిన ప్రత్యేక సంజ్ఞగా పరిగణించబడింది. ప్రధాని మోడీ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో కలిసి ఎయిర్ పోర్టు నుంచి జెరూసలెంకు వెళ్లే మార్గంలో ఈ ఫ్లవర్ ఫార్మ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆ ఫామ్‌లో కొత్తగా అభివృద్ధి చేసిన క్రిసాన్తిమమ్ అనే పుష్పానికి ప్రధాని గౌరవార్థం మోడీ అనే నామకరణం చేశారు. అనంతరం ఆయనకు పుష్పం మొదటి గుత్తిని అందచేశారు. ఇది ఇరు దేశాల మధ్య స్నేహం, వ్యవసాయ సహకారానికి చిహ్నంగా నిలిచింది. ఇక తాజాగా ప్రధాని మోడీ మరోసారి ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. రెండో రోజు పర్యటనలో భాగంగా ఆయన బిజీబిజీగా గడుపుతున్నారు. జెరూసలెంలో హోలోకాస్ట్ మెమోరియల్‌ను సందర్శించారు. నాజీల నరమేధంలో బలైన యూదులకు ఘన నివాళి అర్పించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహుతో కీలక చర్చలు జరుపుతున్నారు మోడీ. కీలక ఒప్పందాలపై ఇరుదేశాలు సంతకాలు చేయబోతున్నాయి.

# ఛాబహార్‌కు నిధులు కేటాయింపులు సున్నా

## భారత్ బడ్జెట్ కేటాయింపులపై ఇరాన్ అసంతృప్తి



**టెహ్రాన్, ఫిబ్రవరి 26:** భారత వ్యూహాత్మక ప్రయోజనాలకు అత్యంత కీలకమైన ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు ప్రాజెక్టు భవిష్యత్తుపై సందేహాలు మొదలయ్యాయి. కేంద్ర బడ్జెట్ 2026-27లో ఈ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపును పూర్తిగా తొలగించడంపై ఇరాన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హిందూ మహాసముద్రాన్ని మధ్య ఆసియాతో అనుసంధానించే ఈ బంగారు ముఖద్వారం విషయంలో భారత్ తీసుకున్న నిర్ణయం నిరాశపరిచిందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వ్యాఖ్యానించారు. గత బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టు కోసం మొదట రూ.100 కోట్లు కేటాయించి, ఆ తర్వాత సవరించిన అంచనాల్లో దాన్ని రూ.400 కోట్లకు పెంచిన కేంద్రం, ఈసారి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దౌత్య వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ ఆరోపణలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. తాము నిధులు నిలిపివేయలేదని, 10 ఏళ్ల ఒప్పందంలో భాగంగా చెల్లించాల్సిన 120 మిలియన్ డాలర్ల మొత్తాన్ని ఇప్పటికే పూర్తిగా చెల్లించేశామని స్పష్టం చేసింది. అందువల్ల ప్రస్తుతానికి కొత్తగా నిధులు కేటాయించాల్సిన అవసరం లేదని వివరించింది. ఈ నిర్ణయం వెనుక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన ఆంక్షల ప్రభావం ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై కఠినంగా వ్యవహరిస్తామని ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో భారత్ ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. చాబహార్ ప్రాజెక్టుకు ఉన్న ఆంక్షల మినహాయింపు గడువు కూడా ఏప్రిల్ 26తో ముగియనుండటం ఈ వాదనలకు బలం చేకూరుస్తోంది. పాకిస్థాన్‌తో సంబంధం లేకుండా ఆఫ్ఘనిస్థాన్, మధ్య ఆసియా దేశాలకు సరుకు రవాణా చేయడానికి భారత్‌కు చాబహార్ పోర్టు అత్యంత కీలకం. ఈ ప్రాజెక్టు నుంచి భారత్ వెనక్కి తగ్గితే, ఆ ప్రాంతంలో చైనా తన ప్రాబల్యాన్ని మరింత పెంచుకునే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



అసెంబ్లీ మీడియా పాయింట్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కూటమి కౌన్సిల్ సభ్యులు

# వైకాపా కౌన్సిల్ సభ్యుల తీరు, చైర్మన్ ఏకపక్ష ధోరణి బాధాకరం

## ప్రభుత్వ విప్ పంచుమర్తి అనురాధ

**సచివాలయం,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** గత కొన్ని రోజులుగా కౌన్సిల్‌లో వైసీపీ సభ్యులు ఏ రకమైన నాటకాలు ఆడుతూ ప్రభుత్వం చెప్పే సమాధానాలు వినకుండా విచ్చలవిడిగా వ్యవహరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తెలిపారు.గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సెషన్స్ అన్నీ కూడా వాళ్ళు తీసి పక్కన పెడుతూ సబ్జెక్టు దారి మళ్ళిస్తున్నారని తెలిపారు.తిరుపతి కల్తీ లడ్డూపైన షార్ట్ డిస్కషన్స్ జరగాల్సి ఉంది ప్రభుత్వం తరపున దేవదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్టేట్‌మెంట్ ఇవ్వాల్సి ఉంది. మంత్రి స్టేట్‌మెంట్ కాపీలు 150తయారుచేసి సభ్యులకు ఇవ్వండి అని చెప్పి చైర్మన్ నోటీస్ కూడా ఇవ్వడం జరిగింది.ఇంత జరిగిన తర్వాత మంత్రి స్టేట్‌మెంట్ ఇవ్వడానికి వీల్లేదు ముందు వైసీపీ పభ్యులు మాట్లాడాతారు అని మంత్రిని అవమానించే విధంగా ప్రభుత్వాన్ని అవమానించే విధంగా వైసీపీ సభ్యుల ప్రవర్తన దానికి చైర్మన్ చప్పట్లు కొట్టారు.క్వశ్చన్ హావర్ కూడా వన్ అండ్ హాఫ్ చేసిన చైర్మన్,పనికట్టుకొని వాయిదాల మీద వాయిదాలువేస్తూ క్వశ్చన్ హావర్ కూడా జరగనివ్వకుండా చేశారు.కౌన్సిల్లో ఓ పెద్దాయన బిజేపిలో సుదీర్ఘకాలం పనిచేసిన వ్యక్తి,బిజేపి రాష్ట్ర ప్రెసిడెంట్‌గా పనిచేసిన సోము వీర్రాజు కి ఒక స్టేటస్ ఉంది.ఆయన క్వశ్చన్ హావర్ జరిపించండి అని చైర్మన్ అడిగిన ఆయనపై మూకుమ్మడి దాడికి తెగబడ్డారు.చేతులు జోడించి చైర్మన్ ని ఆయన అడగడం మాకే బాధ అనిపించింది.ఇంత పెద్దాయన ఇంత రిక్వెస్ట్ చేయాల్సిన పరిస్థితి ఈ వైసీపి సభ్యులు తీసుకొచ్చారు. తిరుపతి లడ్డూ కల్తీల విషయం మీద మేము వెనక్కి వెళ్ళే ప్రసక్తేలేదు ప్రభుత్వం తరపున ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టంచేశారు.ఒకటి కాదు రెండు కాదు ఐదారు సార్లు కౌన్సిల్లో చెప్పడం జరిగింది అయినా కూడా వాళ్ళు వినిపించుకోలేదు.దేవాలయాల్లో కల్తీ నెయ్యితో భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వైసీపీ ప్రవర్తించింది.బయట మార్కెట్లో కిలో ఆవునెయ్యి దాదాపు రూ.2000లు ఉంది,అలాంటిది కేవలం కిలో రూ.329లకే కొన్నారంటే అది ఖచ్చితంగా కల్తీ నెయ్యేనని స్పష్టం చేశారు.ఇకనైనా ప్రభుత్వం అన్ని దేవాలయాలకు ఒక నిర్దిష్ట ధరకు నెయ్యి కొని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిన్న పులివెందులలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి నందిపల్లిలోని శ్రీనందీశ్వరాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట,కుంభాభిషేక మహోత్సవాల్లో పాల్గొన్నారు.అక్కడి పూజారి ఇచ్చినటువంటి తీర్థాన్ని స్వీకరించకుండా కిందకి వదిలేయడం అదేవిధంగా గోత్రనామాలు చెప్పకుండా అవహేళన చేయడం అగ్ని గుండంలో వేయాల్సినటువంటి వస్తువుల్ని తిరిగి మళ్ళీ పూజారికి ఇవ్వడం జరిగింది.

## అసైన్డ్ భూముల చట్ట సవరణకు శాసనసభ ఆమోదం

**విజయవాడ.ఫిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** అసైన్డ్ భూముల చట్ట సవరణకు శాసనసభ ఆమోదం తెలిపింది.సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టిన రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతె క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టు లకు లీజు ద్వారా అసైన్డ్ భూముల కేటాయింపు చేస్తున్నట్లు తెలిపారు. ఏడాదికి రూ.31 వేలు.. రెండేళ్లకోసారి 5 శాతం వరకు పెంపు చేసా మన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు క్లీన్ ఎనర్జి చాలా కీలకమని అనగాని అన్నారు. క్లీన్ ఎనర్జి ప్రాజెక్టుల ఏర్పాటుకు కొన్నిచోట్ల అసైన్డ్ భూములు అవసరం అన్నారు. అసైన్‌దారుల పూర్తి అనుమతితోనే లీజు తీసుకుంటామని తెలిపారు.భూముల లీజు ద్వారా అసైన్‌దారులకు అదనపు ఆదాయం వస్తుందని మంత్రి అన్నారు. అసైన్డ్ భూముల చట్ట సవరణతో రూ.10 లక్షల కోట్ల విలువైన క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు అవకాశం ఉందని అనగాని తెలిపారు. ప్రాజెక్టుల ఏర్పాటుతో 7.5 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని మంత్రి అనగాని వివరించారు.ఈ బిల్లుపై పలువురు శాసన సభ్యులు మాట్లాడిన తరువాత ఏకగ్రీవంగా ఆమోదించారు.

## సీమ ఎత్తిపోతల దుష్ప్రచారంపై శివమెత్తిన మంత్రి నిమ్మల

**సచివాలయం,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** రాయలసీమ ఎత్తిపోతల పథకం మధ్యలో ఆగిపోవడానికి ముమ్మాటికి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కారణమని రాష్ట్ర జల వనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తాడు.గురువారం మండలిలోల వైకాపా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి రామానాయుడు సుదీర్ఘ సమాధానం చెప్పారు.రాయలసీమ లిఫ్ట్ పేరు చెప్పి గుంతలు,మట్టివంటి పనులుచేసి,ఐదేళ్ళలో ఒక్క చుక్క నీరు కూడా తీసుకురాలేదు.గాలేరు-నగరికి హంద్రీనీవా లింక్ పేరు చెప్పి,పైపులు తెచ్చి ప్రాజెక్టు సైట్‌లో పెట్టారు.తర్వాత మట్టి పనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారు.ఇక్కడ కూడా ఒక్క చుక్క నీరు ఇవ్వలేక పోయారని ఎద్దేవ చేశారు. రాయలసీమలోని 17లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టులను కంటిన్యూ చేస్తున్నామని,రూ.3850కోట్ల వ్యయంతో హంద్రీ నీవా ద్వారా కృష్ణా జాలలని 730కిమీ తీసుకెళ్ళి శివారు భూములను సైతం సశ్యశ్యామలంగా చేస్తున్నామన్నారు.మంత్రి నిమ్మల రామానాయుడు.నేడు సీమలోని జలాశయాలన్ని నిండుకుండల్లా జలకళతో చూడముచ్చటగా ఉన్నాయన్నారు.నాటి కృష్ణదేవరాయల కాలంలో తటాకాలన్నీ ఏమాదిరిగా ఉన్నాయో నేడు చంద్రబాబునాయుడు హాయాంలో కూడా రిజర్వాయర్లు అన్నీ అదే మాదిరిగా ఉన్నాయని సీమ ప్రజలు జేజేలు పలుకుతున్నారని రామానాయుడు చెప్పారు.

## శాసనసభలో గ్రామ, వార్డు సచివాలయాల చట్ట సవరణ బిల్లుకు ఆమోదం

**విజయవాడ,ఫిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో గ్రామ, వార్డు సచివాలయాల చట్ట సవరణ బిల్లుకు ఆమోదం లభించింది. ఈ బిల్లు ద్వారా రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాల యాలను ఇకపై స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా పిలుస్తారు. గురువారం మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంతో పనిచేస్తోందని, ఈ విజన్‌కు అనుగుణంగా సచివాలయాల విధుల్లో మార్పులు చేశామని మంత్రి వివరించారు. అందుకు తగినట్లుగా సచివాలయాల పేర్లను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా మారుస్తూ చట్ట సవరణను ప్రతిపాదించినట్లు తెలిపారు. దీనిపై ఈ ఏడాది జనవరిలో గవర్నర్ గెజిట్ ద్వారా ఆర్డినెన్స్ జారీ చేశారన్నారు మంత్రి. సచివాల యాలు చాలా చోట్ల అద్దె భవనాల్లో నడుస్తు న్నాయని, ప్రభుత్వ భవనాలున్న చోటికి వాటిని మారుస్తున్నామని మంత్రి తెలిపారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బందికి పదోన్నతులు కల్పిస్తామని, అన్ని విభాగాల్లో సిబ్బందికి పదోన్నతులు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారిని గవర్నింగ్ బాడీగా నియమించామని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. రాయ దుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లా డుతూ.. వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు ఈ చట్ట సవరణ ఉపయోగపడు తుందన్నారు. స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డుల పేర్లు ప్రజలను మానసికంగా సిద్ధం చేస్తాయని అన్నారు. రాయలసీమలో ఉద్యాన పంటలు ఎక్కువగా ఉండటంతో అక్కడి సిబ్బందిలో హార్టికల్చర్ నిపుణులను నియమించవచ్చని సూచించారు. అభివృద్ధికి అసలైన చిరునామాగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చాలన్నారు. సంపద సృష్టించే క్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు అన్నారు.

## రాష్ట్ర సచివాలయం, హెచ్ఒడి టవర్లలో శాఖలకు స్థలం కేటాయింపు

**విజయవాడ.ఫిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పలు హెచ్ఓడీ (విభాగాధిపతులు)ల భవనాలు, సచివాలయం, కార్యాలయాల టవర్లలో ఏ శాఖకు ఎంత స్థలం కేటాయించాలన్న అంశంపై కీలక కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందు కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఈ నెల 13న సమావేశమైంది. ఈ క్రమంలో ఆయా విభాగాలు, శాఖల్లో సిబ్బంది (కేడర్ స్ట్రెంగ్త్) వివరాలు సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ఆ శాఖలు, విభాగాధిపతుల కార్యాలయాల్లో మంజూరు చేసిన అధికారులు, సిబ్బంది పోస్టులు (శాంక్షన్డ్ స్ట్రెంగ్త్), ప్రస్తుతం పని చేస్తున్న అధికారులు, సిబ్బంది సంఖ్య (వర్కింగ్ స్ట్రెంగ్త్) వివరాల్ని గురువారం నాటికి పంపించాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె. విజయానంద్ సర్క్యులర్ జారీ చేశారు. మంత్రులు, విభాగాధిపతులు, కార్యదర్శులు, మిడిల్ లెవెల్ అధికారులు ఇలా వివిధ కేటగిరీల వారీగా కేటాయించే ప్రామాణిక స్థల విస్తీర్ణాన్ని ఆ సర్క్యులర్‌లో పొందుపరిచారు.

ఆయా శాఖలు, విభాగాల్లో కేటగిరీల వారీగా వర్కింగ్ స్ట్రెంగ్త్ , శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ వివరాలకు అనుగణంగా దేనికోసం ఎంత స్థలం కేటాయించాలనే దానిపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులు చేస్తుంది. శాంక్షన్డ్, వర్కింగ్ స్ట్రెంగ్త్ వివరాల్ని పట్టిక రూపంలో సాధారణ పరిపాలనశాఖకు ఈ మెయిల్ ద్వారా పంపించాలని సంబంధిత అధికారులను సీఎస్ ఆదేశించారు.

# రైలు ఢీకొని ఒకరి మృతి

**తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా తిరుపతి- చంద్రగిరి రైల్వే స్టేషన్ల మధ్య రైలు ఢీకోనడంతో గుర్తుతెలియని వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. చంద్రగిరి రైల్వే మార్గంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయం సమీపంలోని పట్టాలపై ఈ సంఘటన గురువారం ఉదయం జరిగింది. మృతుడు వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. చిత్తూరు ప్రభుత్వ రైల్వే పోలీ సులు సమాచారం అందుకుని మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రైలు ఢీ కొనడంతో వ్యక్తి శరీర భాగాలు చెల్లాచెదురుగా పడ్డాయి. మృతుడి వివరాలు తెలిస్తే చిత్తూరు రైల్వే పోలీసులను గానీ, ప్రభుత్వ రైల్వే పోలీస్ ఎస్ ఐ సమాచారం అందించాలని కోరారు.

## చత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

### - ఇద్దరు మావోయిస్టులు మృతి

**చర్ల, ఫిబ్రవరి26,( ప్రభాతవార్త ) :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు.ఘటనా స్థలం నుండి భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు.జంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంద్రావతి నది ప్రాంత అటవి ప్రదేశంలో మావోయిస్టులు ఉన్నారన్నా సమాచారంతో భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడటంతో కాల్పులు జరిగాయి.ఈ కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు.మృతిచెందిన మావోయిస్టుల డెడ్ బాడీలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.ఈ ఎన్ కౌంటర్ ను బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ స్వీకరించారు.

## కల్తీపాలు బాధితులకు మంత్రి దుర్గేష్ పరామర్శ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 ప్రభాత వార్త:** రాజమహేంద్రవరం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కల్తీ పాల ఘటన బాధితులను రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గురువారం పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న మంత్రి దుర్గేష్ వెంటిలేటర్లపై ఉన్న వారికి ధైర్యం చెప్పారు. కన్నీరుమున్నీరవుతున్న బాధిత కుటుంబాలను ఓదార్చి, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఘటన అత్యంత హృదయవిదారకం. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులతో సహా మొత్తం 15 మంది ఈ ప్రభావానికి లోనయ్యారు. ప్రస్తుతం 8 మంది బాధితులు చికిత్స పొందుతుండగా, అందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ కోలుకునే సూచనలు కనిపిస్తు న్నాయి అన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సాక్షిగా బాధితులకు రూ10 లక్షల పరిహారం , వైద్యానికి అయ్యే ప్రతి పైసా ప్రభుత్వమే భరిస్తుంది అని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

డాక్టర్ సుధాకర్ కిమ్స్ ఆస్పత్రిలోబాధితులకు మెరుగైన వైద్యం అందించగా ఈ విభాగంలో నిపుణుడైన డాక్టర్ రవిరాజా బాధితులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.ఇటువంటి సమస్యలకు సమర్థవంతంగా పనిచేసే ఖిఫోమి ఫీజోల్‌ఖి అనే డ్రగ్ వాడకం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఎంతో చొరవ చూపి ఈ మెడిసిన్ అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. కల్తీకి కారణమైన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎవరినీ వదిలే ప్రసక్తి లేదన్నారు. నిర్దేశిత ప్రమాణాలను పాటించాల్సిందే. నిబంధనలు అతిక్రమిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. విశాఖలో చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందడం బాధాకరం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతుందన్నారు.



చేనేత వస్త్రాలు కొనుగోలు చేస్తున్న మంత్రి కొలసు పార్థసారధి

## చేనేత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### - మంత్రి కొలసు పార్థసారధి

**విజయవాడ, ఫిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. నేతన్నలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు చేనేత ఉత్పత్తుల విక్రయాలు పెంచేలా ఎగ్జిబిషన్లు, స్టాళ్లు ఏర్పాటు చేస్తోందన్నారు.ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లను మంత్రి కొలుసు పార్థసారథి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ జిల్లాల నుంచి వచ్చిన చేనేత ఉత్పత్తులను, వాటి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల స్పందనతో అమ్మకాల గురించి ఆరా తీశారు.



# అధైర్య పడొద్దు.. అండగా ఉన్నాం

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

- దయేరియా ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి
- సాధారణ స్థితికి పరిస్థితులు : కలెక్టర్ కార్యాచరణ భేష్
- ఆసుపత్రులలో రోగులను పరామర్శించిన రామ్మోహన్ నాయుడు
- కూటమి సర్కారు తోడుగా ఉందని, ధైర్యంగా ఉండాలని అభయం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** అనూహ్యంగా శ్రీకాకుళం నగరాన్ని డయేరియా వ్యాధి ఇబ్బంది పెడితే జిల్లా యంత్రాంగం దాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని తిరిగి నాలుగు రోజుల్లోనే సాధారణ స్థితికి తీసుకువచ్చారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. గురువారం శ్రీకాకుళం నగరంలో డయేరియా ప్రభావిత ప్రాంతాలైన మంగువారితోట దగ్గరలోని కంద్ర వీధి, దమ్మల వీధి ప్రాంతాలలో వ్యాధి బారిన పడ్డ వారిని, ఇటీవల ఆసుపత్రి నుండి డిశ్చార్జి అయిన వారిని, అదేవిధంగా వ్యాధి కారణంగా మృత్యువాత పడ్డ కంద్ర వీధికి చెందిన సురేష్ కుటుంబాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్‌లతో పాటుగా పరామర్శించారు. అనంతరం కిమ్స్, జేమ్స్, రిమ్స్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారికి అందుతున్న వైద్య సదుపాయాల గురించి ఆరా తీశారు. అన్ని రకాలుగా తోడ్పాటు అందిస్తామని ధైర్యంగా ఉండాలని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో కేంద్ర మంత్రి మాట్లాడుతూ శ్రీకాకుళం నగరంలో నాలుగు రోజుల క్రితం డయేరియా కేసులు నమోదు ప్రారంభమైతే రాష్ట్ర ప్రభుత్వం సత్వరం స్పందించి క్షేత్ర స్థాయిలో నిరంతర పరిశీలన, సమీక్షలు చేస్తూ నిన్నటికే సాధారణ స్థితికి తీసుకొచ్చారని అన్నారు. తాజాగా నేడు శ్రీకాకుళం నగరంలోని ప్రభావిత ప్రాంతాల్లో తాను సైతం పర్యటించానని అధికార యంత్రాంగం సత్వరం స్పందించారని తెలిపారు. డయేరియా కారణంగా మృతి చెందిన సురేష్ కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని ధైర్యాన్ని ఇచ్చినట్టు స్పష్టం చేశారు. ప్రస్తుతానికి జెమ్స్, కిమ్స్, రిమ్స్, జి.జి.హెచ్ ఆసుపత్రులలో నిన్నటికి 124 కేసులు ఉండగా అందులో ఇరవై రెండు డిశ్చార్జి కావడంతో 102 కేసులు ఉన్నాయని అన్నారు. ఇందులో కొన్ని మాత్రమే ఇబ్బంది ఉండగా మిగిలిన వారి పరిస్థితి బాగానే ఉందని తెలిపారు. తొలి కేసు నమోదు అయిన నాటి నుండే కలెక్టర్ స్వప్నిల్ దినకర్ సత్వరం స్పందించారని క్షేత్ర స్థాయిలో పర్యటనలు జరిపి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని అన్నారు. డయేరియా తరహాలో చిన్న ఇబ్బంది ఉన్నా వారికి ఆసు పత్రులలో మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. మంచినీటి సమస్యపై ఇప్పటికే శాంపిల్‌లను కూడా తీసుకుని పరీక్షల కోసం పంపించామని ఫుడ్ ద్వారా ఇబ్బంది జరిగిందా అన్న కోణంలో కూడా విశ్లేషణ జరుపుతున్నారని అన్నారు. అన్ని దిశల్లో దర్యాప్తు చేసి వ్యాధి ఉధృతికి గల అసలు కారణాన్ని తెలియపరుస్తామని అన్నారు. ఇంకోవైపు నగరంలో మంచినీటి సరఫరాపై కూడా మంత్రి నారాయణ క్షేత్ర స్థాయిలో పర్యటన చేసి పూర్తి పరిశీలన చేశారని అన్నారు. ఆయన పలు సూచనలు చెయ్యగా ఆ దిశగా అభివృద్ధి పనులు కూడా కార్యరూపం దాల్చాయని అన్నారు. గతంలో కార్పోరేషన్‌ను సిండికేట్‌గా మారి దగా పరిచారని వాటికి స్వస్తి పలుకుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన స్వచ్ఛాంధ్ర పిలుపుతో శానిటేషన్, ఇతర శుభ్రత కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని ఎవ్వరూ ఆందోళన చెందవద్దని హామీ ఇచ్చారు. మంత్రి నారాయణ తెలిపిన మేరకు సుమారు 100 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల ద్వారా కార్పోరేషన్ అభివృద్ధి దిశగా సమూల మార్పులు చేస్తూ అభివృద్ధికి పథకరచన చేశామనియా అన్నారు. సుడా ద్వారా మరో 12కోట్ల రూపాయల ద్వారా డ్రేయిన్లను ఆధునీకరిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, డిఎంహెచ్ఓ డాక్టర్ కె.అనిత, జిజిహెచ్ సూపరిండెంట్ ఎల్.ప్రసన్న కుమార్, రిమ్స్ ప్రిన్సిపల్ ఎస్.అప్పలనాయుడు ఉన్నారు.

## మ్యాక్ స్పీడ్ ఇండియా సైన్స్ ఒలింపియాడ్ పురస్కారాల ప్రదానం

**తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణాంధ్ర ప్రాంతంలోని విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, విశ్లేషణాత్మక సామర్థ్యాన్ని వెలికితీసేందుకు మాక్‌స్పీడ్ ఎడ్యుకేషన్ ఇండియా నిర్వహించిన దక్షిణాంధ్ర మ్యాథ్స్ సైన్స్ ఒలింపి యాడ్ - 2026 పురస్కార ప్రదానోత్సవం జరిగింది. తిరుపతిలోని ఎపిపవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ హాల్‌లో జరి గిన ఈ వేడుకలకు దక్షిణాంధ్రలోని ఆరు జిల్లాల నుండి విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాలల ప్రతినిధులు తరలివచ్చారు. ఈ ఒలింపియాడ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 64 మంది విద్యార్థులను సంస్థ ఘనంగా సత్కరించింది. ఇందులో దక్షిణాంధ్ర మ్యాథ్స్ ఒలింపి యాడ్‌లో 32 మంది, దక్షిణాంధ్ర సైన్స్ ఒలింపి యాడ్‌లో 32 మంది విజేతలుగా నిలి చారు. ఒకటినుండి ఐదవ ర్యాంకులు సాధించిన ఈ విద్యార్థులకు మెడల్స్, ట్రోఫీలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థుల మధ్య నెలకొన్న పోటీతత్వం, అకడమిక్ ప్రతిభ ఈ వేడుకల్లో ప్రతి బింబించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి గణితం, సైన్స్ వంటి ప్రాథమిక సబ్జెక్టులపై పట్టు సాధించడం ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరో హించ వచ్చని తెలిపారు. కేవలం పరీక్షల కోసమే కాకుండా, నిజజీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి



అనలిటికల్ థింకింగ్ అలవరు చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి, వారి కెరీర్ ప్రణాళికలపై కీలక సూచనలు చేశారు. మాక్‌స్పీడ్ ఎడ్యుకేషన్ ఇండియా సిఇఒ అశోక్ కుమార్ రెడ్డి ,విద్యార్థులు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

- 200 యూనిట్‌ల ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలి - హెరిటేజ్ పై వైసీపీ అసత్య ప్రచారాలు మానుకోవాలి
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం

**వరదయ్యపాల్యెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 నెలల పాలనలో నాయీ బ్రాహ్మణుల సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం చెప్పారు. గురువారం కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో పర్యటించారు. వరదయ్యపాలెంలో సెలూన్ షాపులకు 200 యూనిట్లు ఉచితం విద్యుత్ అమలవుతున్న తీరును పరిశీలించారు. ఆ ప్రాంత విద్యుత్ శాఖ అధికారులతోను పథకం అమలుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అధోగతిపాలైందని చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పుల ఊబిలో చిక్కుకున్న రాష్ట్రాన్ని ప్రగతి వైపు పరుగులు పెట్టిస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందని తెలియజేశారు. ఇందులో భాగంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుపై ప్రజలు సైతం సంతృప్తిగా ఉన్నారని వెల్లడించారు. 2026-27 బడ్జెట్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయించడం జరిగిందని తెలియజేశారు. గత బడ్జెట్లో కన్నా ఈ ఏడాది నిధులు శాతం పెంచడం హర్షణీయమన్నారు. వీటిని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అసత్యాలను ప్రచారం చేస్తూ తమ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. తిరుమల కు కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో సిట్ నివేదిక వాస్తవాలను బయట పెడితే దాని నుండి తప్పించుకోవడానికి శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాలను పాదరక్షలు వేసుకుని ప్రదర్శన పెట్టడం దారుణం అన్నారు. అంతే కాకుండా కల్తీ నెయ్యి వ్యవహారం తమ మెడకు చుట్టు కుంటుందని భయపడి నాణ్యత ప్రమాణాలతో ప్రజలకు స్వచ్ఛమైన పాల ఉత్పత్తులు అందిస్తున్న హెరిటేజ్ సంస్థ పై బురద చల్లడానికి కూడా వీరు వెనకాడటం లేదన్నారు. వైసీపీ



నేతలు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల సెలూన్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే కూటమి ప్రభుత్వం ఆదరణ 3 కింద అధునాతన పరికరాలను అందించనుం దనివివరించారు. కె వీర రాఘవులు కన్వీనర్ కోట చంద్రశేఖర్, వి భాస్కర్, వి చిన్న,పసుపులేటి శేషు, కే కృష్ణ, పి.అశోక్, సిహెచ్ సాయిప్రకాష్, కేశేఖర్, సిహెచ్‌శ్రీనివాసులు, ఉమేష్, రాజా, శ్రీను పాల్గొన్నారు.

# లిక్విడ్ గంజాయి తయారీ కేంద్రం గుట్టురట్టు

### - ఎఒబి సరిహద్దుల్లో గంజాయి ప్రొసెసింగ్ యూనిట్ పై ఒడిశా పోలీసుల దాడులు - 200 కోట్ల విలువచేసే 1800 లీటర్ల లిక్విడ్, గంజాయి స్వాధీనం - పోలీసుల అదుపులో నలుగురు నిందితులు

**ముంచంగిపుట్టు ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):** ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల్లో గుట్టుగా సాగుతున్న భారీ లిక్విడ్ గంజాయి తయారీ కేంద్రం గుట్టును కోరాపుట్టు పోలీసులు భగ్నం చేశారు. కూరపుట్టు జిల్లా ఎస్పీ రోహిత్ వర్మ నేతృత్వంలో పడవలపై ఘటనా స్థలానికి చేరుకుని లిక్విడ్ గంజాయి తయారీ కేంద్రంపై దాడి చేశారు. కోరాపుట్ పోలీసులు జిల్లాలో అంతర్రాష్ట్ర హాషీష్ ఆయిల్ ( ద్రవ గంజాయిని) తయారీ కర్మాగారాన్ని ఛేదించడం ద్వారా చారిత్రాత్మక ఘనతను సాధించారు. పాడు వా పోలీసులు అందించిన వివరాల ప్రకారం ఒడిశా ఆంధ్ర సరిహద్దులోని పాడువా పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని జోలాపుట్ రిజర్వాయర్ సమీపం లోని అటవీ ప్రాంతంలో ఈ అక్రమ లిక్విడ్ గంజాయి ప్రొసెసింగ్ యూనిట్ పనిచే స్తున్నట్లు సమాచారం అందడంతో గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ వర్మ నేతృత్వంలో ప్రత్యేక పోలీసు బృందం దాడులు జరిపి 1800 లీటర్లకు పైగా హాషీష్ ఆయిల్‌ను(లిక్విడ్ గంజాయి) స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ దాదాపు రూ. 200 కోట్లు ఉంటుందని అంచనా. దీనితో పాటు, 1000 కిలోలకు పైగా ముడి సరుకు గంజాయిని కూడా స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ దాదాపు రూ. 5 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఆపరేషన్ సమయంలో, తాత్కాలిక తయారీ యూనిట్ నుండి వివిధ వస్తువులను కూడా పోలీసులు స్వాధీనం చేసుకు న్నారని డిఐజి కన్వర్ విశాల్ సింగ్ విలేకరులకు తెలిపారు. నిఘా సమాచారం ఆధారంగా కోరాపుట్ ఎస్పీ రోహిత్ వర్మ నేతృత్వంలో ఈ దాడి జరిగిందని పేర్కొన్నారు. రోడ్డు మార్గాలను ఉపయోగించకుండా, పడవ మరియు కాలినడకన రహస్యంగా ఆ ప్రదేశానికి పోలీసు బృందం చేరుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితులను గుర్తించామని, వారిని త్వరలో అరెస్టు చేస్తామని ఆయన వెల్లడించారు. హాషీష్ ఆయిల్ తయారీలో అంతర్రాష్ట్ర సంబంధం ఉందని ప్రాథమిక ఆధారాలు లభించాయి. పాడువా పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తు కొనసాగుతున్నందున మరిన్ని వివరాలు తర్వాత తెలియజేస్తామని కోరాపుట్ ఎస్పీ రోహిత్ వర్మ



తెలిపారు. అదేవిధంగా ఆంధ్రాలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం బిర్రిగూడ ప్రాంతం నుండి ఒడిస్సా మీదుగా నంద పూర్ వైపు రెండు బొలెరో వాహనాల్లో అక్రమంగా రవాణా చేస్తున్న 1,144 కిలోల గంజాయిని ఒడిస్సా పోలీసులు పట్టుకున్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని రెండు బొలెరో వాహనాలను సీట్ చేశారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న నలుగురు నిందితులను ఒడిస్సా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రెండు చోట్ల పట్టుబడిన లిక్విడ్ గంజాయి విలువ 200 కోట్లు ఉంటుందని ముడి సరుకు గంజాయి విలువ ఐదు కోట్ల రూపాయలు ఉంటుంది.

# పాలకేంద్రాలపై ఆహార భద్రతాధికారుల తనిఖీలు ముమ్మరం

**విజయవాడ.ఫిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్‌లో పాల అమ్మకం దారులు. చిన్న తరహా డైయిరీలను నుంచి బ్రాండెడ్ మిల్క్ ప్రాజెక్ట్ యూనిట్లులో ఆహార భద్రతాధికారులు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. పాల నమునాలను సేకరించి రసాయన పరీక్షలు జరుపుతున్నారు. విజయవాడ, విశాఖ, గుంటూరు, కాకినాడ. రాజమహేంద్రవరం, భీమవరం, ఒంగోలు తదితర ప్రాంతాల్లో పాల దుకాణాల్లో తనిఖీలు చేసారు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో జరిగిన కల్తీ పాల ఘటన రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను భయాందోళనలకు గురి చేసింది. ఏకంగా ఊపిరి తీసే స్థాయిలో జరిగిన ఈ కల్తీ ఉదంతం కలవరం రేపుతోంది. అయితే మహానగరం విశాఖలో పరిస్థితి ఎలా ఉంది? అని ఎంతో మందిలో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు ఇటీవల సుమారు 40 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.

నాణ్యత ప్రమాణాలు సరిగ్గా పాటించని కొందరు అమ్మకందారులపైన పలు కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. వేరే రాష్ట్రాల నుంచి వచ్చిన కొన్ని ముఠాలు కల్తీ విధానాలు అనుసరిస్తూ, కృత్రిమంగా పాల ఉత్పత్తులు తయారు చేస్తున్నట్లు అధికారుల తనిఖీల్లో బయట పడింది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఈ మోసగాళ్లు ఇళ్లు అద్దెకు తీసుకుని ఈ నిర్వాకానికి పాల్పడుతున్నట్లు తెలుస్తుంది.

**కల్తీకి అడ్డా:** అడ్డదారిలో డబ్బు సంపాదనకు మరిగిన కొందరు, కల్తీ నెయ్యి తయారు చేస్తూ విక్రయాలు సాగిస్తున్నారు. పూర్ణ మార్కెట్ ప్రాంతంలో ఈ కార్యకలాపాలు చేపడతున్నట్లు బట్టబయలయ్యింది. వీళ్లు కొన్ని పాల పౌడర్‌ను డబ్బాల్లో వేసి వాటిల్లో పామాయిల్ కలిపి నిల్వ చేస్తున్నారు. తర్వాత ఆ మిశ్రమానికి పలు ప్రమాదకర రసాయనాలను కలిపి ఉంచుతున్నారు. ఆపై దాన్నంతటినీ ఒక ముద్దలా వచ్చాక ఆ పదార్థాన్ని వేడి చేస్తున్నారు. ఇంతే అసలు పాలే లేకుండా ఇలా వాళ్లు నెయ్యి తయారు చేసి సీలు ప్యాకింగ్‌తో విక్రయానికి సిద్ధం చేశారు. కర్ణాటక నుంచి వచ్చిన కొందరు వ్యక్తులు ఈ విధంగా కల్తీకి పాల్పడుతున్నట్లు ఆహార భద్రతాధికారులు తనిఖీల్లో అధికారులు గుర్తించినట్లు తెలిపారు. వీరి దగ్గర పెద్ద మొత్తంలో పామాయిల్ ప్యాకెట్లు సహా కల్తీ ఉత్పత్తుల తయారీ కోసం వినియోగించే నిల్వ చేసిన ఇతర రసాయనాలు ఉన్నాయి. ఆ పదార్థాల నమూనాలను ప్రయోగశాలకు పంపగా వాళ్లు తయారు చేసిన పదార్థాలు సురక్షితం కాదని తేలింది. ఈ ఉదంతానికి పాల్పడ్డ వారిపై కేసు నమోదు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. సదరు వ్యక్తులకు ఇప్పటికే నోటీసులు పంపారు.

> అడ్డదారిలో డబ్బు సంపాదనకు మరిగిన కొందరు, కల్తీ నెయ్యి తయారు చేస్తూ విక్రయాలు సాగిస్తున్నారు. పూర్ణ మార్కెట్ ప్రాంతంలో ఈ కార్యకలాపాలు చేపడతున్నట్లు బట్టబయలయ్యింది. పాల పౌడర్‌ను డబ్బాల్లో వేసి వాటిల్లో పామాయిల్ కలిపి నిల్వ చేస్తున్నారు.

**అప్రమత్తత అవసరం:** మీ ఇంటికే వచ్చి పాలను ఇచ్చినప్పటికీ వాటిల్లోని కల్తీ జరిగే ప్రమాదం లేకపోలేదని ఆహార భద్రత అధికారులు హెచ్చరిస్తున్నారు. వివిధ హానికారక రసాయనాలతో కల్తీ పాలను తయారు చేయడమే కాకుండా వాటిని నిజమైన వాటిలా చూపించడానికి పాల పౌడర్లలో యూరియా కలుపుతున్నారు. కృత్రిమంగా తయారు చేసిన పాలు అనే సందేహం రాకుండా ఉండటానికి, స్వచ్ఛమైనవిగా నమ్మించడానికి నురుగు వచ్చేలా కూడా చేస్తారని అధికారులు వివరిస్తున్నారు. పాల కల్తీ కేసులు విశాఖ నగరంలో ఇటీవల నమోదవ్వనప్పటికీ, ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మధ్య వర్తులు రైతుల నుంచి కొనుగోలు చేసిన పాలను ఇంటింటికీ సరఫరా చేస్తారు. అలాంటి సందర్భాల్లో పాల నిల్వ కేంద్రాల్లో పలు రకమైన మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నట్లు సమాచారం. విశాఖలో 85 శాతం మంది ప్యాకెట్ పాలే వినియోగిస్తున్నట్లు అధికార గణాంకాల్లో తెలిసింది.

**తనిఖీలు ముమ్మరం:** తూర్పు గోదావరి జిల్లాలో జరిగిన కల్తీ పాల వ్యవహారంతో అప్రమత్తమయి నట్లు ఆహార భద్రత సహాయ తనిఖీ అధికారి కల్యా ణచక్రవర్తి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో వారు విశాఖ, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లా ల్లోని పాల సేకరణ కేంద్రాలు, నిల్వ పాయింట్ల నుంచి నమూనాలు సేకరించాలని తనిఖీ అధికారు లను ఆదేశించామన్నారు. నిర్వహణ కేంద్రాల్లో శాస్త్రీయ పద్ధతులు సహా, శుభ్రత పాటిస్తున్నారా లేదా అనేది తనిఖీ చేస్తామని ఆహార భద్రత సహాయ తనిఖీ అధికారి పేర్కొన్నారు.

## సిఎంకు వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వివరణ

జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికి జిల్లాలో కల్తీ పాల ఘటన వివరాలు తెలియ చేస్తూ, ఈ సమాచారం తెలిసిన వెంటనే తగిన చర్యలు చేపట్టామన్నారు. ఘటన జరిగిన నేపథ్యంలో స్థానిక కిమ్స్ ఆసుపత్రిలో ఒకే కుటుంబానికి చెందిన వృద్ధులు నలుగురు ఫిబ్రవరి 22న అడ్మిషన్ అయ్యారని తెలిపారు. బాధితులు అనూరియా, వాంతులు, కడుపు నొప్పి, డయాలసిస్ అవసరమయ్యే తీవ్రమైన మూత్రపిండ వైఫల్యంతో చౌడేశ్వరనగర్, స్వరూపనగర్, లాలా చెరువు ప్రాంతాల నుండి వివిధ ఆసుపత్రుల్లో చేరారనీ తెలిపారు. ప్రాథమిక క్లినికల్ ఫలితాల ఆధారంగా, విషపూరిత పాల కారణంగా కిడ్నీ పనితీరు తగ్గినట్లు, సీరం క్రియేటినిన్ స్థాయిలు పెరగడం వల్ల తీవ్రత ఎక్కువ ఉంటుందని వైద్యులు సూచనలు చేయడం జరిగిందనీ తెలిపారు. ఎపిడెమియోలాజీ పరిశీలనలో పాల వినియోగం, కేసుల మధ్య ప్రబలమైన సంబంధంగా ప్రాథమికంగా గుర్తించబడిందనీ, పరీక్షల వివరాలు వచ్చిన తర్వాత వాస్తవ కారణాలుపై స్పష్టత వస్తుందని అన్నారు. పాల సరఫరా నియంత్రణలో వరలక్ష్మి మిల్క్ డైరీ నరసాపురం, కోరుకొండ నుండి సరఫరా నిలిపి, పాల కల్తీకు సంబంధించి అడ్మిషన్లు 20 కాగా వారిలో 5 మరణాలు సంభవించాయనీ, 15 మంది చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. క్షేత్ర స్థాయిలో 9 వైద్య బృందాలు 110 గృహాలను సందర్శించి 315 రక్త నమూనాలను సేకరించామన్నారు. విస్తృత స్థాయిలో జిల్లాలో ప్రత్యేక విజిలెన్స్ కమిషనర్ రాహుల్ మీనా ఆధ్వర్యంలో 14 సర్వైవల్ బృందాల ద్వారా 957 కుటుంబాలను ప్రతిరోజూ స్క్రీనింగ్ చేస్తున్నామన్నారు. సిఎం ఆదేశాల మేరకు ప్రజల ప్రాణాలను కాపాడడం, వెంటనే వైద్య చర్యలు చేపట్టడం, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలను నివారించడం ప్రధాన లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయడం జరుగుతుందని తెలియ చేశారు. శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు. అత్యాధునిక వైద్య సేవలు అందించే క్రమంలో విజయవాడ రైన్ బో ఆసుపత్రి సహకారంతో బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. బాధితుల నష్ట పరిహారం చెల్లించడం, మెరుగైన వైద్య సేవలను భవిష్యత్తులో కూడా క్షేత్రస్థాయిలో అమలు చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని చెప్పారు.

## తిరుమల సమాచారం



### శ్రీరామచంద్రమూర్తిగా తెప్పపై విహారం

#### గోవిందనామస్మరణల మధ్య తొలిరోజు తెప్పోత్సవం

**తిరుమల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఫాల్గుణ మాసం, దశమిన గురువారం సాయంత్రం తిరుమలలో శ్రీవారి పవిత్రపుష్కరిణిలో సాలకట్ల తెప్పోత్సవం ప్రారంభమైంది. సర్వాంగసుందరంగా తీర్చిదిద్దిన తెప్పపై శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి తొలిరోజు సాయంత్రం సీతా లక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తి అలంకారంలో మాఢవీధుల్లో ఊరేగుతూ పుష్కరిణి వద్దకు వేంచేశారు. ఇక్కడ మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవమూర్తులను తెప్పపై కొలువుదీర్చారు. పుష్కరిణిలో నిరీక్షిస్తున్న భక్తులు, టిటిడి ఉద్యోగులు, గృహస్థభక్తులు గోవింద నామస్మరణలు చేయగా దేవదేవుడు అధిరోహించిన తెప్ప పుష్కరిణిలో పవిత్రమైన తీర్థంలో కదిలింది. రాత్రి 7 గంటలకు మొదలైన తెప్ప మూడు సార్లు ప్రదక్షణ చేసింది. అన్నమయ్య ప్రాజెక్టు కళాకారులు సంకీర్తనలు ఆలపించగా భక్తులు స్వరం కలిపారు. పుష్కరిణి గోవింద నామాలతో పులకించింది. పుష్కరిణి చుట్టూ విద్యుద్దీపకాంతులు కనువిందు చేశాయి. తొలిరోజు తెప్పోత్సవం ప్రశాంతంగా ముగిసింది.



### శ్రీవారి అనుగ్రహంతో శుభాలు

**తిరుమల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ప్రముఖులు ఆకాంక్షించారు. గురువారం ఉదయం స్వామివారి నైవేద్య విరామసమయంలో తెలంగాణ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, నేవీ చీఫ్ సంజయ్ బల్ల, సినీ కొరియోగ్రాఫర్ లారెన్స్, సినీనటి మనీషాశ్రీ కుటుంబంతో కలసి శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### మార్చి 11న దత్తాత్రేయ మాలధారణ ఉత్సవం



**తిరుపతి, ఫిబ్రవరి 26ప్రభాతవార్త ప్రతినిధి:** మొగలిచెర్ల అవధూత దత్తాత్రేయ స్వామి మండల దీక్ష (41 రోజుల పాటు) మాలధారణ మహోత్సవం మార్చి 11 నుండి మూడురోజులు జరగనుంది. దీక్షను స్వీకరించే భక్తులు ఆయా తేదీలలో ప్రకాశం జిల్లా లింగసముద్రం మండలం మొగిలిచెర్ల్లలోని దత్త మందిరం వద్దకు చేరుకుని దీక్షను స్వీకరించవచ్చని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. దత్తాత్రేయ స్వామి బృందావనం వద్ద ప్రత్యేకముగా అర్చన జరిపించిన దత్తాత్రేయ దీక్ష మాలలు (చందన, తులసి, రుద్రాక్ష) దత్త మందిరంలోనే భక్తులకు అందిస్తారు. దీక్షకు అవసరమైన కాషాయరంగు దుస్తులు, ఇతర సామగ్రి మందిర ప్రాంగణంవద్ద భక్తులకు అందుబాటులో ఉంటాయన్నారు. వైశాఖ శుద్ధ సప్తమి ఏప్రిల్ 23వ తేదీ దత్త మందిరం వద్దనే దీక్ష విరమణ ఉంటుంది. దత్తాత్రేయ దీక్ష వివరాలకు 9908973699, 91828826 32, 7288014563 నంబర్లను సంప్రదించాలని విష్ణుకౌశిక్ తెలిపారు.



### తిరుపతి జిల్లా కోర్టు సముదాయాలకు నూతన భవనాలు

**తిరుపతి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి జిల్లాకు తలమానికంగా అత్యాధునిక జిల్లా కోర్టు సముదాయం నిర్మాణం చేపట్టేందుకు అసవరమైన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా కేంద్రంలో నిర్మించతలపెట్టిన నూతన జిల్లా న్యాయస్థానాల భవన సముదాయ స్థలాన్ని తుడ చైర్మన్ సి. దివాకర్ రెడ్డి గురువారం ఉదయం తుడ, రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. న్యాయ వ్యవస్థకు కావాల్సిన అన్ని హంగులతో, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంగణాన్ని అభివృద్ధి చేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆశయాల మేరకు తిరుపతిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే జిల్లా కోర్టుల నిర్మాణం పారదర్శకంగా, పటిష్టంగా జరిగేలా పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. కోర్టు సముదాయం కోసం కేటాయించిన భూమిని క్షుణ్ణంగా పరిశీలించి, భవన నిర్మాణ ప్లాన్, ప్రవేశం, నిష్క్రమణ మార్గాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో తుడ కార్యదర్శి శ్రీకాంత్, ఎస్.ఇ. రవీంద్రయ్య ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### మణిపూర్ సిఎంతో శ్రీనివాస వర్మ భేటీ..

**విజయవాడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈశాన్య రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు, కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పూర్వోత్తర్ సంపర్క్ సేతు కార్యక్రమంలో భాగంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మూడు రోజుల మణిపూర్ పర్యటన చేపట్టారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన రాష్ట్రంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పరిశీలించడంతో పాటు ప్రభుత్వ అధికారులతో కీలక సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నారు. ఇంఫాల్ చేరుకున్న కేంద్రమంత్రి శ్రీనివాస వర్మకు స్థానిక నాయకులు, అధికారులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం మణిపూర్ సీఎంతో కేంద్ర మంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఇరువురు సమీక్షించారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ నరేంద్ర మోదీ సమర్థవంతమైన నాయకత్వంలో ఈశాన్య ప్రాంత (అష్టలక్ష్మి) సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది అన్నారు. ఇక్కడి అపారమైన సహజ వనరులను సద్వినియోగం చేసుకుని, పారిశ్రామికంగా రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సమన్వయంతో అడుగులు వేస్తున్నాయి అని పేర్కొన్నారు.

#### వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 7 వరకు

### గోదావరి పుష్కరాలు 2027: కె. వెట్రిసెల్వి

**ఏలూరు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 26:** జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి వివరిస్తూ జిల్లాల్లో ప్రస్తుతం ఉన్న 20 ఘాట్లతో పాటు కొత్తగా 16 క్రొత్త ఘాట్ల నిర్మాణం చేపట్టాలని, పాత ఘాట్లులో 2 ఘాట్లు విశాలంగా తీర్చిదిద్దు తున్నామని అన్నారు. నదీ తీరం వెంబడి పొడవున 36 ఘాట్ల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి చర్యలు చేపట్టామన్నారు. వృద్ధులు, మహిళలు, వికలాంగులు పుష్కర పుణ్యస్నానాలు చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు, భక్తులకు, యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భక్తులు సౌకర్యార్థం ప్రత్యేక కంట్రోల్ రూమ్ లు, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్‌లు, సీసీ, డ్రోన్ కెమెరాలు పర్యవేక్షణ, హెల్ప్ సెంటర్లు, ఫైర్ అండ్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్స్, స్వచ్ఛత సిబ్బంది, వాలంటీర్లను సమన్వయంతో పనిచేయించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.



ఆమెరికా క్లైమాన్స్‌తో తిరుపతి ఐఐటి ఒప్పందం

# అమెరికా క్లైమాన్ విశ్వవిద్యాలయంతో తిరుపతి ఐఐటి ఎంఓయు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తికి సమీపంలోని తిరుపతి ఐఐటి అమెరికాలోని క్లైమాన్ విశ్వవిద్యాలయంతో ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు గురువారం రెండు యూనివర్శిటిలు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ గ్లోబల్ అకడమిక్ సహకారాన్ని బలోపేతం చేయటానికి తిరుపతి ఐఐటి ఒప్పందం చేసుకుందని వివరించారు. విద్యాభాగస్వామాన్ని అధికారికం చేయటానికి ఈఒప్పందం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రెండు సంస్థల మధ్య అంతర్జాతీయ పరిశోధన సహకారం, విద్యామార్పిడి సంస్థాగత నిశ్చితార్థం ముందుకు తీసుకెళ్ళటానికి ఈ ఒప్పందం కీలకమన్నారు. మూడు నెలలుగా జరిగిన నిరతంతర చర్చల తర్వాత ఈ ఒప్పందంపై సంతకం చేసామన్నారు. క్లైమన్స్ విశ్వవిద్యాలయం నుంచి అంతర్జాతీయ సంబంధాల కార్యాలయం నుంచి బ్రియాన్ వాట్కిన్స్, డాక్టర్ మెలిస్సాక్రాతి స్మిత్, డాక్టర్ కపిల్ చలిల్ మడతిల్, డాక్టర్ కళ్యాణ్‌రామ్ పిరట్ల ఇంజనీరింగ్ కళాశాల నుంచి డాక్టర్ దివ్యశ్రీనివాసన్ బృందం హాజరయ్యారు. అమెరికా బృందం పర్యటన ప్రపంచ సహకారాన్ని పెంపొందించటం పరిశోధన, విద్యలో సహకార అవకాశాలను విస్తరించటం వైపు ఒక ముఖ్యమైన అడుగును వేసిందని డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు. వచ్చిన బృందాన్ని తిరుపతి ఐఐటి డైరెక్టర్ ప్రొఫేసర్ కలిదిండి ఎన్ సత్యనారాయణ, డీన్ ప్రొఫేసర్ శశిధర్‌గుమ్మ, సలహాదారు డాక్టర్ వనీత్‌కశ్యపలతో వివరణాత్మక చర్చలుజరిపింది. డీన్ మరియు విభాగాధిపతులు అధికారిక సంభాషణలుజరిపారు. పర్యావరణ, మౌలిక సదుపాయాల స్థిరత్వం, బ్యాటరీ టెక్నాలజీస్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ రోబోటిక్స్ అప్లైడ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి సంబావ్య సహకారానికి గుర్తించబడిన ముఖ్యమైన సహకారానికి ఈ ఒప్పందం జరిగిందన్నారు. తిరుతపిఐఐటి నాయత్వం పటిష్టమైన సాంకేతిక, సామాజిక సవాళ్ళను పరిష్కరింటంలో ప్రాముఖ్యతను వివరించారు. క్లైమన్స్ విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం జ్ఞాన మార్పిడిని సులభతరం చేస్తుందని అభిప్రాయపడ్డారు. అంతర్ విభాగ పరిశోధనలను ప్రోత్సహిస్తుందని అంతేకాక ఆవిష్కరణ-ఆధారిత ఫలితాల కోసం మార్గాలను సృష్టిస్తుందని వివరించారు. అంతర్జాతీయ పాద ముద్రను విస్తరించటానికి ప్రముఖ ప్రపంచ సంస్థలతో బలమైన విద్యా నెట్‌వర్క్‌లను నిర్మిచటానికి తిరుపతిఐఐటి నిరంతరనిబద్ధతను ఈ అవగాహన ప్రతిబింబిస్తుందని వివరించారు.

### అమరావతికి మార్చి 1న భారత ప్రధాన న్యాయమూర్తి రాక..

**విజయవాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి మార్చి 1వ తేదీన అమరావతి రానున్నారు. మధ్యాహ్నం 4 గంటలకు ఏపి జ్యుడిషియల్ అకాడమీ భవనం, ఎపి హైకోర్టు అతిథి గృహం శంకుస్థాపన, హైకోర్టు న్యాయమూర్తుల రెసిడెన్షియల్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు.

### రేపు ఏపీ సీఎస్ పదవీ విరమణ..

**విజయవాడ,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఈ నెల 28న పదవి విరమణ చేస్తున్నారు. 3 నెలల క్రితమే ఆయన పదవి కాలం ముగిసింది. ప్రభుత్వ పదవి కాలం పెంచింది. విజయానంద్ స్థానంలో ఇప్పటికే నూతన సీఎస్‌గా సాయి ప్రసాద్‌ను నియమించింది. శనివారమే ఆయన బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. విజయానంద్ సేవలు మరికొంత కాలం ఉపయోగించుకునే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉంది.

## యువత రాజకీయాల్లోకి రావాలి... మాతృభాషను మరువొద్దు

– స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**విజయవాడ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** చట్టసభల పనితీరు, ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే దిశగా కొనసాగుతున్న ఏపీ అసెంబ్లీ విజ్ఞాన యాత్రలో భాగంగా గురువారం 495 మంది విద్యార్థులు శాసనసభను సందర్శించారు. గత పది రోజులుగా ఉత్సాహంగా సాగుతున్న ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు 107 పాఠశాలలకు చెందిన 3,718 మంది విద్యార్థులు అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. చిన్న వయసులోనే సభా కార్యక్రమాలను చూసే అవకాశం దక్కడం పట్ల విద్యార్థులు అమితానందం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో భాగంగా నర్సీపట్నం రిషి వ్యాలీ స్కూల్‌కు చెందిన 120 మంది విద్యార్థులు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడిని ప్రత్యేకంగా కలిశారు. సభా విరామ సమయంలో వారితో ఆత్మీయంగా ముచ్చటించిన స్పీకర్ విద్యార్థులు అడిగిన పలు ఆసక్తికరమైన సందేహాలను ఓపికగా నివృత్తిచేశారు. అసెంబ్లీని సందర్శిం చిన ఈ విద్యార్థులందరికీ త్వరలో రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెకు ను సైతం చూసే అవకాశం కల్పిస్తా మని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. యువత కేవలం చదువు, ఉద్యోగాలు, కుటుంబం వరకే పరిమితం కాకండుడా సమాజానికి మెరుగైన సేవలు అందించేం దుకు రాజకీయాల్లోకి అడుగుపెట్టాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు పిలుపునిచ్చారు. ఇదే క్రమంలో మాతృభాష ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. ఇళ్లలో ఆంగ్లం కాకుండా తెలుగులోనే మాట్లాడాలని, మమ్మీ, డాడీ అనడానికి బదులుగా మన సంస్కృతి ఉట్టిపడేలా అమ్మ నాన్న అని అప్యాయంగా పిలవాలని విద్యార్థులకు సూచించారు. మన తెలుగు భాషను, మూలాలను ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోకూడదని ఆయన హితబోధ చేశారు.

## రాష్ట్రంలో 7926 గ్రామాల్లో రీ సర్వే పూర్తి

- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్
- మరో 2998 గ్రామాల్లో కొనసాగుతున్న రీ సర్వే
- ఇప్పటి వరకు 19 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



**విజయవాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇప్పటి వరకు 19 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేసినట్లు రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలో 7926 గ్రామాల్లో రీ సర్వే పూర్తి అయినట్లు వివరించారు. శాసనసభలో గురువారం టీడీపీ ఎమ్మెల్యేలు రీ సర్వేపై అడిగిన ప్రశ్నకు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ . స్టాంప్స్ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సమాధానమిచ్చారు. గత ప్రభుత్వంలో తొందరపాటు కారణంగా తప్పుల తడకగా రీ సర్వే సాగిందని అన్నారు. రీ సర్వే 1.0పై గ్రామ సభలు నిర్వహిస్తే 2.79 లక్షల ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. వీటిల్లో విస్తీర్ణం తేడాలకు సంబంధించి ఇప్పటికే 98 శాతం సమస్యలను పరిష్కరించామని చెప్పారు. దాదాపు 7.5 లక్షల జాయింట్ జాయింట్ ఎల్పీఎమ్ ల సమస్యలు వచ్చాయని, వాటిల్లో 2.98 లక్షలు పరిష్కరించామన్నారు. మిగిలిన వాటిని మార్చి నెలాఖరు లోపు పరిష్కరిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం రీసర్వే 1.0 లో ప్రభుత్వ భూముల రీసర్వేకు మాత్రమే రోవర్స్ ను ఉపయోగించిందని, ప్రయివేట్ భూముల రీసర్వేలో రోవర్లను ఉపయోగించకుండా కేవలం డ్రోన్ల ద్వారా తీసిన డిజిటల్ ఇమేజస్ (ఒఆర్ఐ)ల ఆధారంగా మాత్రమే రీసర్వే చేసిందని, దీంతో చాలా చోట్ల ప్రయివేట్ భూముల విస్తీర్ణంలో తేడాలు వచ్చాయని తెలిపారు. దీనికి తోడు రీసర్వేలో భాగంగా గ్రౌండ్ త్రూటింగ్(భూమిపై సర్వే) నిర్వహించే ముందు, నిర్వహించిన తర్వాత భూ యజమానులకు సరైన సమాచారం ఇవ్వలేదన్నారు. రీసర్వే కాలం మొత్తాన్ని కేవలం 90 రోజుల్లోనే పూర్తి చేశారని, దీంతో సరైన ప్రమాణాలు పాటించకుండా హడావిడిగా రీసర్వే చేశారని అన్నారు. రీసర్వే చేసే సమయంలో భూయజమానులు లేకపోవడం, వారి భూమి హద్దులు స్పష్టంగా చెప్పేవారు లేకపోవడంతో అధిక సంఖ్యలో జాయింట్ ల్యాండ్ పార్శిల్ మ్యాప్ లు ఏర్పడ్డాయన్నారు. రీసర్వే పూర్తయినప్పటికీ కారణంగా రైతులు ప్రభుత్వం నుండి పొందాల్సిన రుణాలు, రాయితీలను పొందలేకపోయారు. దీంతో రీసర్వే 1.0 పట్ల రైతులు ఆందోళన చెందారన్నారు. తన ప్రచార పిచ్చి కోసం జగన్ రెడ్డి రీసర్వే భూముల సరిహద్దు రాళ్లపై తన పేరు, బొమ్మను ముద్రించుకున్నారని, దీని వల్ల 660 కోట్ల రూపాయాల ప్రజాధనాన్ని మట్టిపాలు చేశారని అన్నారు. దాదాపు 77,98,516 సర్వే రాళ్లను సేకరించి ఒక్కొరాయికి దాదాపు 846 రూపాయలు ఖర్చు చేశారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం రీ సర్వే 2.0ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 19 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాల పంపణీ చేశామని, రీ సర్వే పూర్తయిన వరకు మరో 14 లక్షల పాస్ పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉందలన్నారు. కొత్త పాస్ పుస్తకంపై రాజముద్రతోపాటు డైనమిక్ క్యూర్ కోడ్ ను ముద్రించినట్లు చెప్పారు. మొత్తం 15 రకాల రక్షణ అంశాలను పాస్ పుస్తకాల్లో చేర్చినట్లు చెప్పారు. రీ సర్వే చేసిన గ్రామాల్లో తప్పులు సరిదిద్దేందుకు, రీ సర్వే చేయబోయే గ్రామాల్లో పకడ్బందీగా నిర్వహించేందుకు ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

### అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

– రూ. 18 లక్షల సొత్తు స్వాధీనం

**నెల్లూరు క్రైం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** రైలు ప్రయాణికుల నుంచి బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్లు దొంగిలిస్తున్న సోదరులైన ఇద్దరు నిందితులను నెల్లూరు రైల్వే పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు రూ. 18 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. రాజమండ్రికి చెందిన కందుల శ్రీహర్ష(25), కందుల కోమల్(24). వీరు స్వయానా అన్నదమ్ములు. నిందితులు రాత్రి కానీ తెల్లవారు జామున కానీ రైళ్లలో ఏసీ, స్లీపర్ కోచ్‌లలో ప్రయాణికులు నిద్రపోతున్న సమయంలో వారి హ్యాండ్ బ్యాగులను అపహరిస్తారు. దొంగిలించిన బంగారు ఆభరణాలను రాజమండ్రి తీసుకువెళ్లి అక్కడ కరిగించి, ముడి బంగారంగా మార్చి విక్రయిస్తుంటారు. వీరి కదలికలపై నిఘా ఉంచిన రైల్వే పోలీసులు కావలి రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో వీరిని అదుపులోకి తీసుకుని పలు రైళ్లలో చోరీ చేసిన సుమారు రూ. 18 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

## డిజిటల్ పేమెంట్స్‌లో శ్రీవారి హుండీ కానుకలు

- "ముడుపు పత్రం" పేరుతో నూతన విధానం
- రేపటి టిటిడి బోర్డు సమావేశంలో నిర్ణయం

**తిరుమల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వర స్వామికి భక్తులు కానుకలుగా హుండీకి సమర్పించుకునే ఆదాయం నగదు, ఆభరణాల రూపంలో రోజువారీగా సుమారు రూ.3.50-4 కోట్లు చేకూరుతుంది. ప్రతినెలా సరాసరి రూ.130కోట్లు హుండీ ద్వారానే టిటిడి ఆదాయం సముపార్జించుకుంటుంది. ఏటా ప్రవేశపెట్టే వార్షిక బడ్జెట్‌లోనూ టిటిడి ఆదాయం రూ.ఐదువేల కోట్ల పైమాటగానే ఉంటుంది. ఇందులో హుండీ కానుకలే రూ.1,700 కోట్ల వరకు చేకూరుతుంది. దేశవిదేశాల నుండి రోజుకు సరాసరి 80 వేల మంది వరకు భక్తులు తిరుమలకు వచ్చి స్వామి వారిని దర్శించుకునే వాళ్ళు నగదు రూపంలో, బంగారు, వెండి ఆభరణాలు, నిలువు దోపిడీలు ఇలా హుండీకి చెల్లించుకొంటున్నారనేది టిటిడి అంచనా. సామాన్య భక్తులు శ్రీవారిని దర్శించుకుని కొన్ని సందర్భాల్లో తమ కానుకలను హుండీలో వేయలేక ఆలయం వెలుపలకు వచ్చి సమర్పించుకు నేందుకు ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరు భక్తులు తమవెంట పెద్దమొత్తంలో నగదు తీసుకువచ్చి హుండీలో సమర్పించ డం కూడా కొంత సమస్యగా మారిందని టిటిడికి విన్నవించిన సందర్భాలు ఉన్నాయి. భక్తుల నుండి అభిప్రాయ సేకరణలో కూడా హుండీ కానుకలకు యుపిఐ చెల్లింపులు చేస్తే బావుంటుందని అభిప్రాయం వ్యక్తమైంది. వీటన్నిటినీ పరిగణనలోనికి తీసుకున్న టిటిడి అధికారులు ఇప్పుడు డిజిటల్ చెల్లింపులకు అనుగుణంగా వెంకన్న హుండీకి కానుకలు సమర్పించేందుకు యుపిఐ విధానం అమలు చేయాలని భావిస్తున్నారు. ఈ విధానం తిరుమల ఆలయంలోని ఆనందనిలయం వెలుపల ఉన్న గోవిందుని హుండీల్లో యుపిఐ ద్వారా చెల్లించిన నగదు లావాదేవీల "ముడుపు పత్రం" రూపంలో ఒక వినూత్న విధానాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చి మొక్కు తీర్చుకునే అవకాశం కలిగించనుంది. నగదు తీసుకురాని భక్తులు ఈ విధానం సులభంగా ఉపయోగించుకునేలా టిటిడి అధికారులు మరింత సౌలభ్యం చేయనున్నారు. రేపు తిరుమలలో జరిగే టిటిడి బోర్డు సమావేశంలో ఈ అంశంపై చర్చించి అందుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను, ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసే దిశగా కూడా ముందుకు కదలనున్నారు. ఈ ప్రత్యేక కౌంటర్లను ఆలయం వెలుపల ఎదురుగా ఉన్న ప్రాంతంలోనే భక్తులకు సులభంగా ఉండేలా చూడాలని భావిస్తున్నారు. ఈ నూతన విధానం అమలైతే ఏ రోజు కానుకలు ఆరోజు యుపిఐ విధానంలో స్వీకరించేలా ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ప్రత్యక్షంగా భక్తులు ఇష్టదైవాన్ని దర్శించుకుని కానుకలను హుండీలో సమర్పించుకుంటున్నారు. ఇక రానున్న రోజుల్లో యుపిఐ చెల్లింపులు ద్వారానే భక్తులు ముడుపు పత్రం రూపంలో స్వామివారికి కానుకలు సమర్పించుకునే వెసులుబాటు కలగనుంది. ఈ నూతన విధానంపై ఇప్పటికే భక్తులు కూడా సానుకూలంగా స్పందించడంతో ఇక అమలుచేయ డమే తరువాయిగా టిటిడి భావించింది. తిరుమలలో ఆలయం లోపల ప్రధాన హుండీ ఒకటైతే ఆ తరువాత మూడు స్టీల్ హుండీలు ఏర్పాటు చేశారు. ఆలయం వెలుపల బేడి ఆంజనేయస్వామి గుడి వద్ద ఒక హుండీ ఏర్పాటు చేశారు. ఎవరైనా భక్తులు ఆ స్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించడం మరచిపోయినా, లేక దర్శనం చేసుకోకున్నా మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా వెలుపల కూడా హుండీలు ఉన్నాయి. రేపటి బోర్డు సమావేశంలో శ్రీవారి భక్తులకు టిటిడి ఒక శుభవార్త చెప్పనుంది. భక్తులు ఈ నూతన విధానంలో ఏర్పాటుకాను న్న కౌంటర్లలో తమ తమ మొక్కుబడి, పరిస్థితులను బట్టి వంద రూపాయల నుండి ఒక లక్ష రూపాయల వరకు యూపీఐ (ఫోన్‌పే, గూగుల్‌పే), క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా చెల్లించుకునే సదుపాయం కలగనుంది. చెల్లింపు పూర్తయిన తర్వాత, భక్తులకు ఒక ముడుపు పత్రం అందజేస్తారు. ఈ పత్రాన్ని భక్తులు గర్భాలయం వెలుపల ఉన్న శ్రీవారి హుండీల్లో వేసి తమ మొక్కులను చెల్లించుకోవచ్చు. ఇప్పటికే శ్రీవారి భక్తులు డిజిటల్ విధానంలో కానుకలు చెల్లించినప్పుడే ఆ మొత్తం టిటిడి ఖాతాకు ఆన్‌లైన్‌లో జమవుతుంది.

# రోడ్ల నిర్మాణాన్ని గత ప్రభుత్వం ఆపేసింది : మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి



**విజయవాడ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నాయకులు వైన్, మైన్ ద్వారా వచ్చే సొమ్ములు చాలవన్నట్లుగా తమ కమీషన్ల కోసం ఎన్‌డీబీ సహకారంతో చేపట్టే రోడ్ల నిర్మాణాన్నీ నిలిపేశారని రాష్ట్ర రహదారులు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిని ప్రాధాన్య క్రమంలో చేపట్టామని వివరించారు. వైకాపా హయాంలో ఏపీలో రోడ్లు గుంతలమయంగా ఉన్నాయంటూ నాటి సీఎం జగన్ మోహన్‌రెడ్డి స్నేహితుడైన కేటీఆర్ హేళన చేశారని పేర్కొన్నారు. 2026-27 ఏడాదికి రహదారులు, భవనాలశాఖకు నిధుల కోసం అభ్యర్థనపై చర్చ అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 43,505 కి.మీ ఆర్‌అండ్‌బీ రహదారులు ఉంటే గత ప్రభుత్వ హయాంలో 23 వేల కి.మీ మేర నడిచే పరిస్థితి కూడా లేనంతగా దెబ్బతిన్నాయి. రోడ్ల నిర్వహణ గాలికొదిలేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి సంక్రాంతిలోపే రూ.861 కోట్లతో 20600 కి.మీ మరమ్మతులు పూర్తి చేశాం అని వివరించారు. పీపీపీ విధానంలో 12 రహదారుల పరిధిలోని 712 కి.మీ విస్తరణకు రూ.5231 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు. రహదారుల నిర్మాణంలో అధునాతన సాంకేతికత వినియోగిస్తున్నామని మంత్రి వివరించారు. సకాలంలో మరమ్మత్తులు నిర్వహించేందుకు వీలుగా టెండర్ల విధానంలో సంస్కరణలు అమలు చేశామన్నారు. రహదారుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు రూ.2526 కోట్లు కేటాయించారని ఉమ్మడి రాష్ట్రంలోనూ ఇంత కేటాయింపు లేదని పేర్కొన్నారు.

వైకాపా ప్రభుత్వం కాంట్రాక్టర్లకు పెట్టిన బకాయిలను కూటమి ప్రభుత్వమే చెల్లించిందన్నారు. 2024-25లో రూ.11325 కోట్లతో 770 కి.మీ జాతీయ రహదారులు నిర్మించాం. రూ.55506 కోట్లతో 2,487 కి.మీ పనులు జరుగుతున్నాయి. 2025-26లో రూ.98635 కోట్లతో 1902 కి.మీ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించాం అని తెలిపారు.

# అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణపై ముందుకెళ్లొదు: హైకోర్టు

**విజయవాడ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** అనధికారిక, అక్రమ నిర్మాణాలు క్రమబద్ధీకరణ కోసం వచ్చిన దరఖాస్తుల ఆధారంగా తాము తదుపరి ఉత్తర్వులిచ్చే వరకు ముందుకెళ్లొద్దని పురపాలక శాఖ అధికారులకు హైకోర్టు స్పష్టం చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలనిఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. అనధికారిక, అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణ నిమిత్తం 2025 నవంబర్ 12న పురపాలక శాఖ ఇచ్చిన జీవో 225, ఏపీ పురపాలక చట్టాన్ని సవాలు చేస్తూ ప్రకాశం జిల్లా చంద్రారెడ్డిపల్లికి చెందిన సీహెచ్ హరికృష్ణ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. బుధవారం జరిగిన విచారణలో పిటిషనర్ తరఫున న్యాయవాది వివేకానంద విరూపాక్ష వాదనలు వినిపిస్తూ జీవో 225 సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధం.

ఇప్పటికే పలుమార్లు అనధికారిక నిర్మాణాలను క్రమబద్ధీకరించారు అని తెలిపారు. దీనిపై కౌంటర్ దాఖలుకు సమయం కావాలని ప్రభుత్వ సహాయ న్యాయవాది విజ్ఞప్తి చేశారు. కౌంటర్ వేయాలని గతేడాది డిసెంబర్ 31న ఉత్తర్వులిచ్చినా, ఇంకా వేయకపోవడమేంటని ధర్మాసనం ప్రశ్నించింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ తదుపరి విచారణను ఏప్రిల్ 1కి వాయిదా వేసింది.

# కనకదుర్గ మహాకుంభాభిషేకానికి జగద్గురు కంచి పీఠాధిపతులకు ఆహ్వానం



అడ్వకేట్ జనరల్‌కు దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో త్వరలో నిర్వహించ తలపెట్టిన అత్యంత పవిత్రమైన మహాకుంభాభిషేక మహోత్సవానికి కంచి కామకోటి పీఠాధిపతులను శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ వికె శీనా నాయక్, దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు ఆహ్వానించారు. కంచిలో నెలవైయున్న కంచిపీఠానికి స్వయంగా వెళ్లిన వారు కంచి మహాస్వామి జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామికి మహాకుంభాభిషేక ఆహ్వాన పత్రికను అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతో జరగనున్న ఈ మహాక్రతువుకు విచ్చేసి భక్తులను అనుగ్రహించాలని వారు మహాస్వామి వారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మర్యాదలతో మహాస్వామి వారికి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేశారు.

**- కంచిలో పల్లకీ ఉత్సవంలో పాల్గొన్న ఇఓ, చైర్మన్ :** ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో అత్యంత వైభవంగా నిర్వహించ తలపెట్టిన మహాకుంభాభిషేకఖ మహోత్సవానికి ఆహ్వానించేందుకు కంచి క్షేత్రానికి వెళ్లిన దేవస్థాన ఈవో వి.కె. సీనా నాయక్ (స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ కలెక్టర్), చైర్మన్ బొర్రా రాధాకృష్ణ లు జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారిని దర్శించుకుని ఆహ్వాన పత్రికను అందజేసిన అనంతరం, అక్కడ నిర్వహించిన స్వామివారి పల్లకీ ఊరేగింపు సేవలో వారు స్వయంగా పాల్గొన్నారు. అనంతరం వారు సాక్షాత్తు కంచి పరమాచార్యుల పల్లకీ సేవలో పాల్గొనే భాగ్యం కలగడం మా పూర్వజన్మ సుకృతమని, ఇది మహాకుంభాభిషేక మహోత్సవానికి లభించిన శుభ సంకేతం" అని హర్షం వ్యక్తం చేశారు.

**- దుర్గమ్మవారి సేవలో ఏపి అడ్వకేట్ జనరల్:** దుర్గమ్మవారిని ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ గురువారం దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అధికారులు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**- దాతల విరాళాలు:** దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి వుయ్యూరుకు చెందిన పొపూరి పద్మజ కుమార్తె రాధాకృష్ణమూర్తి రూ.1,08,116 విరాళాన్ని వైష్ణవి, శశాంక్ పేరిట గురువారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అధికారులు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# వెంకటాచలంలో రోడ్డు ప్రమాదం
## యువకుడు దుర్మరణం, వ్యక్తికి తీవ్ర గాయాలు

**వెంకటాచలం (నెల్లూరు), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** వెంకటాచలం మండల పరిధిలోనే గొలగమూడి రోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైక్ లో వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు కారును తప్పించబోయి లారీని ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందగా ఒక వ్యక్తికి తీవ్ర గాయాలతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. వివరాలు మనుబోలు మండలం కొమ్మలపూడి గ్రామానికి చెందిన అఖిల్ నిరంజన్, నెల్లూరు కరెంట్ ఆఫీస్ సెంటర్ వద్ద ఉన్న కార్ జోన్ లో పనిచేస్తున్నారు. ఉదయం 9 గంటల సమయంలో కొమ్మలపూడి నుండి నెల్లూరుకు బయలుదేరగా గొలగమూడి రోడ్డు వద్దకు రాగానే కారును తప్పించిపోయి లారీని ఢీకొనడంతో అఖిల్ అక్కడికక్కడే మృతిచెందగా, నిరంజన్ కు కాళ్ల చేతులు విరిగి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.

కొమ్మలపూడి గ్రామంలో విషాదం అప్పటివరకు హాయిగా అందరితో కలిసి తిరిగిన ఇద్దరు యువకులు ఒక వ్యక్తి దుర్మరణం చెంది ఇంకో వ్యక్తి తీవ్ర గాయాలుతో కొమ్మలపూడి గ్రామంలో విషాద ఛాయలు చోటుచేసుకున్నాయి. ప్రమాద విషయం తెలుసుకున్న వెంకటాచలం సుబ్బారావు ఎస్ఐ ఆంజనేయులు, సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేసి ముతిచ్చిందిన వ్యక్తిని నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మార్చి 1న గుంటూరుకు సిజెఐ!

**గుంటూరు ఫిబ్రవరి 26 ప్రభాత వార్త ప్రతినిధి :** భారత సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ మార్చి 1వ తేదీన గుంటూరు జిల్లాకు రానున్నారు. రాజధాని అమరావతిలో మార్చి 1వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఏపి జ్యుడిషియల్ అకాడమీ భవనానికి, ఎపి హై కోర్టు అతిథి గృహ భవనానికి శంకుస్థాపన తోపాటు హై కోర్టు న్యాయమూర్తుల రెసిడెన్షియల్ ఎన్‌క్లేవ్ ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. సీజేఐ పర్యటన నేపథ్యంలో సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామల రావు గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ లకు సూచనలు చేశారు.

# సామాజిక బాధ్యతగా కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలి

**- ప్రభుత్వానికి సహకారాన్ని అందించాలి - ప్రభుత్వాసుపత్రుల్లో రూ. 1.15 కోట్లతో అల్ట్రా సౌండ్ స్కానర్లు ఏర్పాటు - డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మా ప్రతినిధుల్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు**



**విజయవాడ,ఫిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక బాధ్యతగా ప్రభుత్వానికి తమ వంతు సహకారాన్ని అందించేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ (సియస్ఆర్) లో భాగంగా డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మాసుటికల్స్ ప్రతినిధులు వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో మంత్రిసత్యకుమార్ యాదవ్ ను గురువారం నాడు గౌరవపూర్వకంగా కలిశారు. దాదాపు రూ. 1.15 కోట్లు విలువైన 5 అల్ట్రా సౌండ్ స్కానర్లను ఏర్పాటు చేసినట్లు వారు మంత్రి కి తెలిపారు. ఈ రెండు సంస్థలు ఏపీఎంఎస్ ఐడిసి నిర్ణయించిన రేటు ప్రకారం వీటిని కొనుగోలు చేసి ఏర్పాటు చేశాయి. ఈ రెండు సంస్థల ప్రతినిధుల్ని మంత్రి శ్రీ సత్యకుమార్ శాలువతో సత్కరించారు. మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయాల్ని, అధునాతన యంత్రాల్ని కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున సమకూర్చుతోందని, కార్పొరేట్ సంస్థలు కూడా ముందుకొచ్చి సహాయాన్ని అందించడం అభినందనీ యమన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రులతో పాటు తన స్వంత నియోజకవర్గమైన ధర్మవరంలోని ప్రభుత్వాసుపత్రుల్లో కూడా సియస్ఆర్ కింద సహాయాన్ని అందించేందుకు ముందుకు రావాలని మంత్రి కోరగా అందుకు వారు అంగీకరించారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ డైరెక్టర్ ఎస్. శ్రీనివాస్, గ్లాండ్ ఫార్మా జనరల్ మేనేజర్ గణేష్ కుమార్ మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

**శ్రీకాకుళం జిల్లాలోని ప్రభుత్వాసుపత్రులకు 5 అల్ట్రా సౌండ్ స్కానర్లు..** శ్రీకాకుళం జిల్లాలోని కొత్తూరు, పలాస, ఇచ్ఛాపురం సామాజిక ఆరోగ్య కేంద్రాలకు(సిహెచ్‌సిలు ఒక్కొక్కటి చొప్పున, నరసన్నపేట ఏరియా ఆసుపత్రికి 2 అల్ట్రా సౌండ్ స్కానర్లు చొప్పున మొత్తం 5 స్కానర్లు ఏర్పాటు చేశారు. యాంటీ నేటల్ స్క్రీనింగ్, పెద్దలు, పిల్లల్లో వైద్య చికిత్సలకు సంబంధించి డయగ్నోసిస్ చేసేందుకు, గ్రామీణ ప్రాంతాల రోగులకు అత్యవసర ఆరోగ్య సంరక్షణ కల్పించేందుకు ఈ స్కానర్లు ఎంతగానో ఉపకరిస్తాయి. అత్యాధునిక ఈ స్కానర్ల ద్వారా ముందుగానే పరీక్షి ంచి మాతృ శిశు మరణాల్ని తగ్గించేందుకు కూడా చర్యలు తీసుకునేందుకు వీలుపడుతుంది.

# అసైన్డ్ భూముల చట్టం సవరణకు శాసనసభ ఆమోదం : మంత్రి అనగాని

**సచివాలయం,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** రాష్ట్రాభివృద్ధి,యువతకు ఉపాధితోపాటు అసైనీదారులకు స్థిరమైన,అదనపు ఆదాయం కల్పించడం కోసం అసైనీ చట్టానికి సవరణ తీసుకొస్తున్న రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్,స్టాంప్స్ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.గురువారం ఆయన చట్టసవరణ ప్రతిపాదనను శాసనసభలో ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదించారు.రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు,విశాఖలో డేటా సెంటర్ల ఏర్పాటుకు పునరుత్పాదక విద్యుత్ పరిశ్రమల ఏర్పాటు చాలా కీలకమన్నారు.దేశంలోనే మొదటి సారిగా అనకాపల్లిలో గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీని ప్రారంభించామని,అదేవిధంగా కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్‌ను కూడా ప్రారంభించామన్నారు.క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలంటే కొన్ని చోట్ల అసైన్డ్ భూములు అవసరమని,అందుకు లీజు ప్రాతిపదికన ఆ భూములు తీసుకునేందుకు చట్ట సవరణ చేస్తున్నట్లు చెప్పారు.స్వర్ణాంధ్ర 2047విజన్‌లో భాగంగా నెట్ జీరో కార్బన్‌స్థాయికి చేరుకోవాలన్న లక్ష్యసాధనకే ఈ చట్ట సవరణ దోహద పడుతుందన్నారు. అసైనీదారులు పూర్తి సమ్మతితో వారి అంగీకరించిన తర్వాతే వారి వద్ద నుండి భూములు లీజుకు తీసుకుంటామన్నారు.ఈ భూములు లీజుకు ఇవ్వడం ద్వారా ఎకరానికి రూ.31వేలు నికర ఆదాయం అసైనీదారులకు లభిస్తుందని, ఏడాదంతా వారి పొలంలో కష్టపడి పనిచేసినా ఖచ్చితంగా ఆదాయం వస్తుందో రాదో తెలియని పరిస్థితని,మరో వైపు ప్రతి రెండేళ్ళ కోసారి 5శాతం లీజు పెంచడం జరుగుతుందన్నారు.అసైన్డ్ భూముల్లో చాలా చోట్ల బంజరు భూములున్నాయని,వీటిని లీజుకు ఇవ్వడం ద్వారా అసైనీలకు అదనపు ఆదాయం వస్తుందని మంత్రి సత్యప్రసాద్ తెలిపారు.

# విశాఖ వేదికగా దక్షిణాది రాష్ట్రాల ఎమ్మెల్యేల క్రీడాపోటీలు : స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**విజయవాడ,ఫిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎమ్మెల్యేల క్రీడా సంబరాలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, గత రెండు రోజులుగా క్రీడల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎంతో చురుగ్గా పాల్గొన్నారని, ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేలు మైదానంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచారని కొనియాడారు. నిత్యం రాజకీయ ఒత్తిళ్లతో బిజీగా ఉండే ప్రజాప్రతినిధులు, ఆ టెన్షన్లను పక్కనపెట్టి పూర్తిస్థాయి క్రీడాకారుల్లా మైదానంలో రాణించడం ఎంతో సంతోషాన్నిస్తుందని ఆయన పేర్కొన్నారు. అందరిలో కనిపిస్తున్న ఈ క్రీడా స్ఫూర్తితోనే తనకొక వినూత్న ఆలోచన వచ్చిందని, త్వరలోనే దాన్ని ఆచరణలో పెడతామని ఆయన స్పష్టం చేశారు. దక్షి ణ భారతదేశంలోని ఆరు రాష్ట్రాలకు చెందిన శాసనసభ్యులతో విశాఖపట్నం వేదికగా భారీ క్రీడాపోటీలను నిర్వహించనున్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక ప్రకటన చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పాండిచ్చేరి రాష్ట్రాల ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానించి భారీ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖలో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియంతో పాటు, బీచ్ వాలీబాల్, కబడ్డీ వంటి క్రీడలకు కూడా అనుకూలమైన వాతావరణం ఉందన్నారు. ఈ మెగా క్రీడా సంబరాల ద్వారా దక్షి ణాది రాష్ట్రాల మధ్య ఐక్యతను చాటడమే కాకుండా, రాజకీయంగా ఎలాంటి సమస్యలు, భిన్నాభిప్రాయాలు ఉన్నా క్రీడాస్ఫూర్తితో అంతా ఒకే వేదికపైకి వస్తామనే బలమైన సందేశాన్ని దేశం మొత్తానికి చాటిచెప్పవచ్చని ఆయన ఆకాంక్షి ంచారు.

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా జరగనున్న ఈ ప్రతిష్టాత్మక సౌత్ జోన్ ఎమ్మెల్యేల క్రీడా పోటీలను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్షులు కేశినేని చిన్ని ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహిస్తామని స్పీకర్ వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహించ తలపెట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పత్రికా, మీడియా ప్రతినిధులతో పాటు రాష్ట్ర ప్రజలందరి సహకారం, ఆశీస్సులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అంగరంగ వైభవంగా ఉరవకొండలో చంద్రమౌళీశ్వరుని మహా రథోత్సవం

**- చంద్రమౌళీశ్వస్వామి, గవిసిద్ధేశ్వరస్వామివార్లకు ప్రత్యేక పూజలు - రథోత్సవానికి వివిధ రాష్ట్రాలు ప్రాంతాలు నుండి వేలాదిగా భక్తులు - 45 నిమిషాలపాటు ఏకధాటిగా కొనసాగిన రథోత్సవం**



చంద్రమౌళీశ్వరస్వామి వార్ల ఉత్సవమూర్తులను ఊరేగింపులో పాల్గొన్న ఉత్తరాధికారి జగద్గురు కరిబసవరాజేంద్రస్వామి, సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్

**ఉరవకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని గవిమఠ సంస్థానంలో వెలసిన చంద్రమౌళీశ్వరస్వామి మహా రథోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పాల్గుణ శుద్ధ దశమి గురువారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. మహా రథోత్సవం సందర్భంగా ఉదయం నుండి చంద్రమౌళీశ్వరునికి, గవిసిద్ధేశ్వరునికి, మఠం తొలి పీఠాధిపతి కర్తృ కరిబసవస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం సాంప్రదాయం ప్రకారం చంద్రమౌళీశ్వరుడి ఉత్సవమూర్తిని మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ గవిమఠం సంస్థానం 8వ పీఠాధిపతులు జగద్గురు చెన్నబసవరాజేంద్ర మహాస్వామి ఆధ్వర్యంలో ఉత్తరాధికారి జగద్గురు డాక్టరు కరిబసవరాజేంద్రస్వామి, ఆదోని చౌకీ మఠం కళ్యాణస్వామి, సహాయ కమీషనర్, మేనేజర్ గంజి మల్లికార్జున ప్రసాద్, వివిధ మఠాల పీఠాధిపతులు వెంటరాగా ఊరేగింపుగా తీసుకొచ్చి అత్యంత శోభాయమానంగా పూలు, బొమ్మలు, అరటి గెలలు, మామిడి తోరణాలతో అలంకరించిన బ్రహ్మరథంలో కొలువుదీర్చారు. అనంతరం బలిహరణ, ఇత్యాది సాంప్రదాయ పూజా కార్యక్రమాలు జరిపి బ్రహ్మ రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మేళతాళాలు బాజా భజంత్రీల నడుమ బాణా సంచా పేల్చి గజలక్ష్మి ముందు నడుస్తుండగా 'హరహర మహాదేవ శంభో శంకర' చంద్రమౌళీశ్వర పాహిమాం అంటూ రథాన్ని ఎదురుబసవన్న గుడి వరకు లాగి అక్కడ బసవేశ్వరుడి ఆలయంలో పూజల అనంతరం తిరిగి యథాస్థానానికి చేర్చారు. దారిపొడవునా రథంపై భక్తులు చీనీ, అరటి కాయలను విసిరి తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. రథోత్సవ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు హాజరుకావడంతో మఠం ప్రాంగణం కిక్కిరిసి కనిపించింది. ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయితీ ద్వారా సంప్రదాయం ప్రకారం చ ంద్రమౌళీశ్వరస్వామి వార్ల బ్రహ్మ రథానికి భారీ పూలమాలలను సమర్పించారు. కాగా చంద్రమౌళీశ్వరస్వామి రథం ఎదురు బసవన్న గుడివద్ద నుండి వెనక్కు వచ్చే సమయంలో కొద్దిసేపు మోరాయించగా మఠం ఏనుగు గజలక్ష్మి సాయం అందించింది. రథం ఎదురుబసవన్న గుడి వరకు సాఫీగానే చేరుకొని అక్కడి నుండి తిరిగి వేగంగానే యథాస్థానానికి చేరుకునే సమయంలో కొంతసేపు మోరాయించింది. గణపయ్య సాయంతో ఎక్కడా ఎలాంటి ఆటంకం లేకుండా రథోత్సవ కార్యక్రమం సాఫీగా సాగడం విశేషంగా చెప్పాలి. బ్రహ్మరథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ట్రైనీ ఐపీఎస్ అశ్విన్ మన్‌దీప్, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉరవకొండ, గుంతకల్లు, కూడేరు, వివిధ సర్కిళ్లకు చెందిన వందలాది మంది పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులతో ఉరవకొండ యుపీఎస్ సీఐలు బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు బృందం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పాటిల్ భోగనగౌడ్, మఠం ఏజెంటు పి.రాజన్నగౌడ్, వివిధ ఆలయాల కార్యనిర్వహణ అధికారులు అంగదాల క్రిష్ణయ్య, సాకే రమేష్‌బాబు, బి.విజయ్‌కుమార్, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వన్నూరుస్వామి, ఏసీ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రామతులసి, వీరశైవ సమాజం బాధ్యులు, మఠం సిబ్బంది, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంతో కొండ బిట్రగుంట

**- శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి గిరిప్రదర్శణ - గోవింద.. గోవింద ..నామస్మరణలతో మారుమోగిన కొండ బిట్రగుంట - అన్నమయ్య కీర్తనలు,కోలాటాల నడుమ భక్తుల కాలినడక ప్రదక్షిణ కుటుంబ సమేతంగా భారీగా పాల్గొన్న భక్తులు - భక్తి పారవశ్యంతో సాగిన పవిత్ర యాత్ర స్వామివారి దర్శనంతో ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయిన భక్తజనం - ఎమ్మెల్యే డివి క్రిష్ణారెడ్డి పర్యవేక్షణలో ఆలయ అధికారులు,కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు**



**బిట్రగుంట (నెల్లూరు), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** బోగోలు మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండ బిట్రగుంట బిలకూట క్షేత్రంలో వెలసియున్న శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక ఉత్సాహంతో కొనసాగుతున్నాయి. ఈ మహోత్సవాలలో భాగంగా గురువారం నిర్వహించిన గిరి ప్రదక్షిణ కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో జరిగింది.ఉదయం నుంచే వేలాది మంది భక్తులు "గోవింద.. గోవింద.." నామస్మరణలతో కొండను మారుమోగించారు. అన్నమయ్య కీర్తనలు ఆలపిస్తూ, కోలాటాలు ఆడుతూ, స్వామివారి జయజయధ్వానాల మధ్య భక్తులు కొండ చుట్టూ కాలినడకన ప్రదక్షిణ చేసి స్వామివారిని దర్శించుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా కుటుంబ సమేతంగా పాల్గొన్న భక్తులు ఈ పవిత్ర యాత్రను భక్తి పారవశ్యంతో సాగించారు.బిలకూట క్షేత్రంలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి కలియుగ దైవంగా భక్తుల కోరికలను తీర్చే వేంకటరమణుడిగా ప్రసిద్ధి చెందారు. స్వామివారి కృపా కటాక్షం లభిస్తే జీవితంలో శాంతి, సౌఖ్యాలు, ఐశ్వర్యాలు చేకూరుతాయని భక్తుల విశ్వాసం. గిరి ప్రదక్షిణలో పాల్గొనడం ద్వారా పాప విమోచనం కలిగి, సకల శుభఫలాలు లభిస్తాయని శాస్త్రోక్తంగాశాస్త్రోక్తంగా భావిస్తారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించగా, పుష్పాలతో సింగారించిన స్వామివారి దర్శనం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి, ఉత్సవ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమాల ఏర్పాట్లను కావలి శాసనసభ్యులు కృష్ణారెడ్డి, ఆలయ అధికారులు మరియు నూతన దేవస్థాన కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. తాగునీరు, పారిశుద్ధం, భద్రత తదితర సౌకర్యాలు సమృద్ధిగా ఏర్పాటు చేయడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే కృష్ణారెడ్డి,ఆలయ అధికారులు,కమిటీ సభ్యులు అద్భుతమైన ఏర్పాట్లు చేశారు. ఇలాంటి భక్తి వాతావరణంలో గిరి ప్రదక్షిణ చేయడం మా పూర్వజన్మ సుకృతం" అని పలువురు భక్తులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.మొత్తంగా, కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగమైన గిరి ప్రదక్షిణ కార్యక్రమం భక్తి, వైభవం, ఆధ్యాత్మికతల సమ్మేళనంగా విజయవంతంగా జరిగింది...గిరిప్రదర్శణ ఉభయకర్తలుగా దార్ల సుదర్శన్ రెడ్డి, గుడ్లదొన వారి కుటుంబ సభ్యులు,యస్,మురళీ కృష్ణ, దుప్పగుంట వెంకటేశ్వర్లు..ఈ కార్యక్రమం ఆలయ అధికారులు, అర్చకులు,ఆలయ కమిటీ సభ్యులు, ఉభయకర్తలు,భక్తులు భారీగా పాల్గొన్నారు.

# నెల్లూరులో మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు ఘనస్వాగతం

**- వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సిఎం**

**నెల్లూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక విపిఆర్ కన్వెన్షన్‌లో గురువారం నిర్వహించిన రైల్వేకోడూరుకు చెందిన మాజీ స్కిల్ డెవలెప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి కుమారు ప్రతుల్య రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త సుబ్బారెడ్డి కుమార్తె సుష్మల వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి నెల్లూరుకు విచ్చేశారు. ఈ సందర్భంగా జగన్‌కు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. కనుపర్తిపాడు ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దనుండి వైకాపా జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా నాయకులు, కార్యర్తలు మండపానికి చేరుకున్నారు. అక్కడ పార్టీ శ్రేణులు జగన్‌కు గజమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జగన్ మోహన్‌రెడ్డి విహహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

అనంతరం జగన్ మండపం నుండి తిరిగి హెలీప్యాడ్ కు చేరుకుని బెంగుళూరులకు పయనమైయ్యారు. జగన్ వస్తున్నారన్న సమాచారంతో



అవాంచనీయ సంఘటనలను తలెత్తకుండా పోలీసులు దారి పొడవుగా గట్టి బందోబస్తును ఏర్పాటుచేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం

**ప్రతిపక్షాలు మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలి: మంత్రి లక్ష్మణ్‌కుమార్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేయడంతో పాటు కోట్లు రూపాయాలు కమీషన్లు తీసుకొని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేశారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం గాంధీ భవన్లో. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మీడియా సెల్ కన్వీనర్ సామ రామ్మోహన్ రెడ్డి ,లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి ఎలక్ష్మన్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో అప్పులు తీసుకువచ్చిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనికి రూ. 47వేల కోట్లు వడ్డీ రూపంలో చెల్లించాల్సి వచ్చిందని మంత్రి అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో కమీషన్లు దండుకుందని అన్నారు. దేశంలోనే, ప్రపంచంలోనే ఎక్కడ లేని చెప్పారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఒక్క చుక్క నీరు ఇవ్వలేదని మంత్రి అన్నారు. కాళేశ్వరంలో చేసిన అవినీతికి ఇతర దేశాల్లో అయితే కఠిన శిక్షలు విధించే వారని మంత్రి అన్నారు.

# పనిని నాణ్యతగా చేద్దాం !



ఎంత పనిచేశాం అన్నది ముఖ్యం కాదు.. ఎంత బాగా చేశాం అన్నది ముఖ్యం. మరి ఆఫీసులో, ఇంట్లో గుట్టలుగా పేరుకున్న పనిని పద్ధతిగా, నాణ్యంగా చేయడం ఎలా అని ఎప్పుడైనా ఆలోచించారా? ఆలోచించండి. లేదంటే పనిని ఆస్వాదించడం మానేసి, ఒత్తిడిగా భావిస్తారు. ✦ ఒకదాని తర్వాత మరొకటి చేసుకుంటూ వెళ్లిపోవడం కాకుండా మీపనిని విభజించుకోండి. అరగంటలోపు పూర్తయ్యేవి చిన్నవి. అంతకన్నా ఎక్కువ సమయం పట్టేవి పెద్దవి. ముందు పెద్దవి చేసేస్తే చిన్నవేముంది. చకచకా చేసుకుంటూ వెళ్లొచ్చు అనిపిస్తుంది కదా! కానీ చిన్నవే తొలుత పూర్తిచేయండి. ఏముందిలే అనుకుంటాం కానీ వీటినే త్వరగా మర్చిపోతాం. ✦ మన ఆడవాళ్ల పరిస్థితే విచిత్రం. ఆఫీసులో పని చేయాలి. ఇంటి బాధ్యతలనూ ఓ కంట కనిపెట్టుకోవాలి. ఆ రోజు భర్త, పిల్లలకు గుర్తు చేయాల్సినవి ఏమైనా ఉన్నాయా? ఇంట్లో గమనించుకోవల్సిన విషయాలు, పిల్లలు పూర్తిచేయాల్సిన హోంవర్క్‌లు వంటివి ఏమైనా ఉంటే ముందుగానే వాళ్లకో మెసేజ్ పెట్టేయండి. పని మీద నుంచి దృష్టి పక్కకు మళ్లదు. ✦ ఆఫీసులో కొన్ని మీరే పూర్తి చేయాలి. వాటితో సమస్య ఉండదు. మరికొన్ని ఇతర విభాగాలతో కలిసి చేసేవి ఉంటాయి. ఇలాంటి వాటి విషయంలో వాళ్లతో ఎలా చేయాలన్నది ముందుగానే మాట్లాడండి. ఆఖరి నిమిషంలో హడావుడి, పొరపాట్లకు తావుండదు. మర్చిపోతామని జాబితాగా రాసుకుని పెట్టుకోవడం చాలామందికి అలవాటే! మంచిదే కానీ అది కళ్ల ముందు కనిపిస్తోంటే తెలియకుండానే ఒత్తిడి పెరుగుతుందట. కాబట్టి, పక్కన పెట్టేయండి.

# ముఖం అందంగా ఉండాలంటే ..



ముఖం అందంగా ఉండాలంటే పార్లర్ల వద్దకే వెళ్లాల్సిన పనిలేదు. మన ఇంట్లో దొరికే వాటితోనే చక్కటి నిగారింపును సొంతం చేసుకోవచ్చు. పైగా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అందుకోసం ముఖంపై కాస్త శ్రద్ధ పెట్టి ఇంట్లో ఉంటే సహజసిద్ధమైన వాటిని అప్లై చేసి మచ్చలేని చందమామలా ఉండే ముఖాన్ని సొంతం చేసుకుండి. అందకు ఈ సింపుల్ రెమిడీస్‌ని ఫాలోకండి. • రోజూ పెదవులకు కాస్తంత మీగడ రాసిన సున్నితంగా మర్దన చేస్తే పదవులు పగడలకుండా గులాబీ రేకుల్లా మెరుస్తాయి. • ముఖాన్ని రోజుకు రెండు మూడుసార్లు గోరువెచ్చటి నీటితో కడుక్కుని పొడి టబల్‌తో చక్కగా తుడిచేస్తే మొటిమల వంటివిరావు. • లేత కొబ్బరిని మెత్తగా మెదిపి ముఖానికి ప్యాక్‌లా వేసుకుని, ఆరిన తర్వాత కడిగేసుకుంటూ ఉండాలి. ఇలా చేస్తుంటే ముఖం చక్కగా అందంగా కనబడుతుంది. •. రకరకాల షాంపూల బదులు కుంకుడు కాయరసం లేదా సీకాయ పొడితో తలస్నానం చేయడం వల్ల చుండ్రు, కేశ సంబంధమైన సమస్యలు రాకుండా జుట్టు ఆరోగ్యంగా నిగనిలాడుతుంది. •. తల స్నానం పూర్తయిన తర్వాత, చివరి మగ్గు నీటిలో కొంచెం నిమ్మరసం కలిపి తలమీద పోసుకుంటే జుట్టు, చర్మ

## చిన్న వయస్సులో పీఠాధిపతి

శృంగేరీ 34వ పీఠాధిపతి చంద్రశేఖర భారతీ తీర్థ మహాస్వామి. కర్ణాటకలోని శృంగేరీ వాస్తవ్యులు గోపాలశాస్త్రీ, లక్ష్మమ్మ దంపతుల 14వ సంతానం చంద్రశేఖర భారతీస్వామి. అసలు పేరు నరసింహ శాస్త్రి, మిగిలిన 13 మంది అనారోగ్యంతో బాల్యదశలోనే చనిపోయారు. ఈ బాలుడైనా బతికితే చాలనుకున్న తల్లిదండ్రులు.. తాము పెంచకుండా శృంగేరీ మఠాధిపతి శ్రీ కంఠశాస్త్రికి అప్పజెప్పారు. అతడు చిన్నతనంలోనే దైవంపట్ల అపార భక్తితో ఉంటూ ఎక్కువ సమయం దేవాలయంలోనే ఏకాంతంగా గడిపేవాడు. శృంగేరీలో విద్యనభ్యసిస్తున్న ఆ బాలుడిపై అప్పటి పీఠాధిపతి సచ్చిదానంద శివాభినవ నృసింహ భారతీ స్వామి దృష్టి పడింది. ఆయన సూచన మేరకు శృంగేరీ పీఠం నిర్వహిస్తున్నారు వేద పాఠశాలలో చేర్చారు. అక్కడ వేదాధ్యయనం పూర్తయిన తర్వాత, తర్క, మీమాంస శాస్త్రాలు అభ్యసించేందుకు వారి ఆధ్వర్యంలో బెంగళూరు వేద పాఠశాలకు పంపారు. అతడి అపార తెలివితేటలను గుర్తించిన పీఠాధిపతి తదుపరి ఉత్తరాధికారిగా నియమించాలని నిర్ణయించారు. ఈలోగా పీఠాధిపతి సచ్చిదానంద శివాభినవ నృసింహభారతీ స్వామి తమకి నిర్యాణ కాలం సమీపిస్తున్నదని గ్రహించారు. వెంటనే నరసింహ శాస్త్రిని బెంగళూరు నుంచి తీసుకురమ్మని వర్తమానం పంపారు. ఆయన వచ్చేలోగా ఉత్తరాధికారిగా నియమిస్తున్నట్లు మైసూర్ మహారాజుకు, తల్లిదండ్రులకు, పీఠంలోని మఠాధిపతికి సమాచారం ఇచ్చారు. బతికివున్న ఒక్కగానొక్క కొడుకును దైవ సేవకు అంకితం చేయడం తల్లిదండ్రులకు బాధకలిగించినా వ్యతిరేకించలేదు. నరసింహ భారతీ తీర్థ స్వామి పొందారు. ఆయన అంత కుముందే తన నిర్ణయం వెల్లడించినందున సమస్య ఉత్పన్నం కాలేదు.

# తన రచనల్ని లోక్ సభలో చదివి వినింపించారు !



విన‌యన

పెన్ను సరిగ్గా పట్టుకుని నాలుగు అక్షరాలు రాయలేదు. కానీ, ప్రేమ... కలలు... లక్ష్యాలు... ఇలా ఆమె కవితల్లో జాలువారే అంశాలెన్నో! నాలుగు అడుగులు వేయాలన్నా కష్టమే. అయితేనేం తన కలలకు రెక్కలు కట్టి, కావాల్సిన తీరాలకు తీసుకెళ్లగలదు. మాట సరిగ్గా రాదు... కానీ ఎంతోమందిలో స్థైర్యం నింపగలదు. వినయనా ఖురానా... స్ఫూర్తికి చిరునామా ఆమె!

ప్రతి ఒక్కరికీ జీవితంలో సవాళ్లు ఉంటాయి కదా! నా విషయంలో మాత్రం జీవితమే సవాలు అంటుంది వినయన. అవును మరి నడవలేదు. చేతులతో ఏది సరిగ్గా పట్టుకోలేదు. అంతెందుకు, మాట కూడా స్పష్టంగా చెప్పలేదు. దీనికి తోడు జాలి చూపులు, ఈ అమ్మాయి ఎలా బతుకుతుంది? ఎవరు పెళ్లి చేసుకుంటారంటూ మాటలు. వినయనాకి సెరిబ్రల్ పాల్సీ అయితేనేం, అది నన్ను ఆపలేదు అంటుందీమె. వినయనది ఢిల్లీ. సెరిబ్రల్ పాల్సీ కారణంగానే కాళ్లు, చేతులూ, మాట సమస్యలు. చిన్నప్పుడు నడవడం అసాధ్యం అన్నారు డాక్టర్లు. అలాగని ప్రయత్నించకుండా ఉండలేక పోయాను. రోజూ గోడ కుర్చీ పట్టుకుని సాధన చేసేదాన్ని. ఇప్పటికీ అడుగులు వేయ గలను కానీ, ఎక్కువ దూరాలు నడవలేను. 11ఏళ్ల కష్టమది. అంటే... ప్రయత్నించే ఏదైనా మార్చొచ్చు అనేగా! కన్ను, చేయి సమన్వయం కష్టమే అయినా తినడం, తాగ డం, రాయడం ప్రయత్నిస్తుంటా. రాయడం కష్టమవుతోందని కంప్యూటర్ వాడినా... చాలా త్వరగా అలసిపోతుంటా. ఎందుకంటే వేళ్లతో సాధ్యం కాదని ముక్కునీ ఉపయోగిస్తే నొప్పికి తోడు కీబోర్డు మీద ఒక్కో అక్షరం చూసుకుని నొక్కడానికి చాలా సమయం తీసుకుంటుంది. దాంతో విపరీతంగా కోపమొచ్చేది. అయినా పట్టుదలగా కొనసాగిస్తా. అప్పుడే నా ఆలోచనలు, భావోద్వేగాలు ప్రపంచానికి తెలియజేయగలిగేది అనే వినయన... కవితలు, చిన్న కథలు బాగా రాస్తూ పేరు తెచ్చుకుంది. పుస్తకాలూ రాసింది. తన రచనల్ని లోక్ సభలోనూ చదివి వినిపించారు. టీవీ ద్వారా అవి అందరికీ చేరువైనప్పుడు సాధించా అనకుండట వినయన. ఆ క్షణం నిస్సహాయత ఆవరించింది. తనకంటూ గుర్తింపు తెచ్చుకుంటున్నా అనుకున్నప్పుడు మరో దెబ్బ. ఈసారి అనారోగ్యంతో మంచానికే పరిమితమైందామె. వినయనకి ఆ క్షణం నిస్సహాయత ఆవరించేసిందట. ౭అప్పుడు తల్లి తనకు అండగా నిలిచింది. తన ఆలోచనలకు అక్షర రూపమిచ్చింది. ఈ స్థితిలోనూ చదువ ్రని ఆపలేదు వినయన. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ, ఎంఏ, ఇంగ్లిష్‌లో ఎంఫిల్ పూర్తి చేసింది. తన కాళ్లమీద తను నిలబడాలను కుంది. ఉద్యోగానికి ఇంటర్వ్యూకి వెళ్లినప్పుడు మీరొక్కరే వచ్చారా? ఈ లోపం నుంచి బయట పడగలరా? సాయం లేకుండా పనులు చేయ గలరా? జీతం తక్కువైనా పర్లేదు కదా? వంటి ప్రశ్నలు అడుగుతుంటారు. ప్రతి ఒక్కరూ నా అంగవైకల్యాన్ని చూసేవారు తప్ప నా సామర్థ్యాలను కాదు. అయితే ఇది నా ఒక్కదాని సమస్యే కాదు, నాలాంటి చాలామందికి అర్థమైంది అనే వినయన తరవాత లైఫ్ కోచ్‌గా మారింది. అందరిలోనూ ఆత్మవిశ్వాసం నింపడమే కాదు. తనలాంటి వాళ్లకి ధైర్యమిస్తోంది. యూనిసెఫ్ నుంచి ఆహ్వానం, అక్కడ ప్రసంగించింది. రాష్ట్రపతి ప్రత్యేకంగా తనని పిలిపించుకుని మరీ మాట్లాడారు. ఢిల్లీ యూనివర్సిటీలో గెస్ట్ లెక్చరర్‌గా పనిచేస్తోంది. ఎంతోమందికి మెంటారింగ్ చేస్తోంది. సోషల్ మీడియా ద్వారా స్ఫూర్తిని నింపుతుంది. ఈ అవార్డులూ రాష్ట్రపతి ప్రత్యేకంగా తనని పిలిపించుకుని మరి మాట్లాడారు. అందుకుంది. అవును పెన్ను పట్టుకోలేను. ఏకదాటిగా మాట్లాడలేను. అయితేనేం, నాకంటూ ఆలోచనలున్నాయి. సృజనాత్మకత ఉంది.అంతకుమించి నాపై నాకు నమ్మకం, సాధించాలన్న తపన ఉంది. నిజానికి ఎవరికైనా ఇవి చాలు... కోరుకున్నదేదైనా సాధించొచ్చు. నేను చెప్పేదీ ఇదే నాంటోన్న వినయన అందరికీ స్ఫూర్తిదాయకమే అంటే కాదనగలమా?

# తినేటప్పుడు ఫోన్ చూస్తున్నారా..



ఈ రోజుల్లో చాలామంది తల్లులు పిల్లలకు ఫోన్ చూపిస్తూ అన్నం తినిపిస్తుంటారు.( కమంగా ఈ అలవాటే వ్యసనంగా మారి, వారిలో కొన్ని రకాల మానసిక సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ✦ అదే పనిగా ఫోన్‌చూస్తుండడం వల్ల కళ్లు బలహీనంగా మారతాయి. రెటీనాపై ప్రభావం పడి, చిన్నవయసులోనే దృష్టిలోపాలు వచ్చే అవకాశం ఉంది. ఫోన్‌చూస్తూ తింటుంటేసరిగ్గా నమలకుండా తొందరగా మింగేస్తుంటారు పిల్లలు. దానివల్లఆహారం తేలిగ్గా జీర్ణమవదు. తద్వారాగ్యాస్, మలబద్ధకం, కడుపుబ్బరం వంట సమస్యలు తలెత్తుతాయి. ✦ పిల్లలు ఫోన్ చూస్తూ తినడం వల్ల ప్లేట్‌లో ఏముందో కూడా అంతగా పట్టించరుకోరు. అవసరానికి మించి తింటుంటారు. దీని వల్ల ఊబకాయంవచ్చే ముప్పంది. ఎప్పుడైనా పిల్లలు ఏం తింటున్నాం. ఎంత తింటున్నా అన్న స్పృహతో తిన్నప్పుడే వారు ఆరోగ్యంగా ఎదుగుతారు. లేదంటే ఫోన్ మాయలో పడి చుట్టూ ఏం జరుగుతున్నా పట్టనట్లు ఉంటారు.ఎవరితోనూ కలవడానికి ఒప్పుకోరు. ఈ అలవాటు మంచిది కాదు. ఇదే కొనసాగితే భవిష్యత్తులోనూ ఒంటరితనాన్నే కోరుకుంటారు. అందుకే భోజనం చేసేటప్పుడు కుటుంబం మొత్తంకలిసి తినేలా చూసుకోండి.

# బొప్పాయి కూట్



**కావల్సిన పదార్థాలు:** సగం పండిన బొప్పాయి ఒకటి కందిపప్పు: చిన్న కప్పుధనియాలు: ఒక టేబుల్ స్పూన్‌పచ్చి కొబ్బరి: కొద్దిగా జీలకర్ర: అర స్పూనుమిరియాలు: అర స్పూను పల్లీలు: అర కప్పుఎండు మిరపకాయలు: నాలుగైదుఆవాలు: అర స్పూనుఇంగువ: చిటికెడునూనె: నాలుగు టేబుల్ స్పూన్లు ఉప్పు: రుచికి తగినంత. **తయారీ :** ముందుకు బొప్పయిని చెక్కు తీసి చిన్న చిన్న ముక్కలుగా తరుక్కోవాలి. పల్లీలను వేయించి పక్కకు పెట్టుకోవాలి. పప్పును ఉడికించుకోవాలి. ఇప్పుడు మిక్సీ జార్‌లో పచ్చికొబ్బరి, ధనియాలు, జీలకర్ర, మిరియాలు, ఎండు మిరపకాయలు, వేయించిన పల్లీలు వేసి మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. దీంతోపాటు నాలుగైదు బొప్పాయి ముక్కల్ని కూడా మిక్సీ తిప్పుకొని ఆ ముద్దను పక్కకు పెట్టుకోవాలి. బాణట్లో కొద్దిగా నూనె వేసి తరిగిన బొప్పాయి ముక్కలు వేసి కొద్దిగా నీళ్ల చల్లి మూత పెట్టి మగ్గనివ్వాలి. తర్వాత ఇందాక పట్టి పెట్టుకున్న మసాలా ముద్ద, పసుపు, సరిపడా ఉప్పు, ఉడికించి పెట్టుకున్న పప్పుతో పాటు ఒక గ్లాసుడు దాకా నీళ్ల పోసి బాగా మరగనివ్వాలి. చివర్లో జీలకర్ర, ఆవాలతో ఇంగువ పోపు వేస్తే కర్ణాటక స్టయిల్ బొప్పాయి కూట్ సిద్ధమైపోతుంది.

# నాగార్జున శోభు మిహిరా విజువల్ ల్యాబ్స్



హాలీవుడ్ టెక్నాలజీ ఫిల్మ్ డిజైన్‌తో కలిసి స్థాపించిన A M మోషన్ క్యాప్చర్ ఫెసిలిటీని లాంచ్ చేసిన ఎస్.ఎస్ రాజమౌళిఅన్నపూర్ణ స్టూడియోస్‌లో భారతీయ సినీ పరిశ్రమకు కొత్త అధ్యాయం ప్రారంభ మైంది. దేశంలో అత్యాధునిక మోషన్ క్యాప్చర్ సదుపాయాన్ని ఆవిష్కరిస్తూ, భారతీయ సినిమాల సృజనాత్మకతకు, సాంకేతికతకు కొత్త దిశను చూపింది. కింగ్ అక్కినేని నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్, విజనరీ ప్రొడ్యూసర్ శోభు యార్లగడ్డ స్థాపించిన మిహిరా విజువల్ ల్యాబ్స్ కలిసి ఏర్పాటు చేసిన ఈ ఫెసిలిటీకి A M MoCap Lab అని పేరు పెట్టారు. హాలీవుడ్‌లో ప్రముఖ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ భాగస్వామి అయిన Animatrik Film Design ఈ ల్యాబ్‌కు సాంకేతిక శక్తిని అందించింది. ఫిబ్రవరి 20న ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి చేతుల మీదుగా ఈ ఫెసిలిటీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మహేష్ బాబు, ప్రియాంక చోప్రా జోనాస్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కు తున్న తన కొత్త చిత్రం 'వారణాసి'లో కీలక సన్నివేశాలను ఈ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీతో చిత్రీకరించినట్టు ఆయన వెల్లడించారు.

# 'సన్ ఆఫ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నిర్మాత, హీరో సాయి సింహాద్రి..



సాయి సింహాద్రి సైన్మా బ్యానర్ మీద సాయి సింహాద్రి హీరోగా, నిర్మాతగా చేసిన చిత్రం'సన్ ఆఫ్. ఈ మూవీని బత్తుల సతీష్ తెరకెక్కించారు. ఈ సినిమాని ఫిబ్రవరి 27న రిలీజ్ చేయబోతో న్నారు. ఈ క్రమంలో బుధవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్మాత, నటుడు అశోక్ కుమార్, రామ సత్య నారాయణ రాజు, లైన్ వెంకట్, కన్నా రవి, రామకృష్ణ గౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో....నిర్మాత, హీరో సాయి సింహాద్రి మాట్లాడుతూ.. ..'సతీష్ గారు సన్ ఆఫ్ కథను నాకు చెప్పినప్పుడు షాక్ అయ్యాను. ఆయన చెప్పిన కథను విన్న తరువాత నా జీవితంలో జరిగినట్టుగానే ఉంది కదా అని అనిపించింది. యదార్థ ఘటనలతో ఈ మూవీని తెరకెక్కించారని కూడా చెప్పుకోవచ్చు. ..నటుడు, నిర్మాత అశోక్ కుమార్ మాట్లాడుతూ.. .. సన్ ఆఫ్ టైటిల్ చాలా బాగుంది. అందరికీ కనెక్ట్ అవుతుంది. తండ్రీ కొడుకుల సెంటిమెంట్‌తో సినిమా ఉంటుందని టైటిల్ చూస్తేనే తెలుస్తోంది. అన్నారు... డిస్ట్రిబ్యూటర్ శోభా రాణి మాట్లాడుతూ.. .. సాయి సింహాద్రి సన్ ఆఫ్ రిలీజ్ విషయంలో ఇబ్బంది పడ్డాడు. ఆ టైంలో సింహాద్రి నా వద్దకు వచ్చాడు. ఐదు థియేటర్లో రిలీజ్ చేస్తే చాలు అని సింహాద్రి అన్నాడు. కానీ ఇప్పుడు ఈ చిత్రాన్ని 300 థియేటర్లలో విడుదల చేస్తున్నాం.

తెర








# వాళ్లిద్దరూ... ఒక్కటయ్యారు!

## ఉదయ్‌పూర్‌లో వైభవంగా విజయ్ దేవరకొండ-రష్మికల వివాహం

మన టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ అలాగే నేషనల్ క్రష్ రష్మిక మందన్నల వివాహం రోజు సినీ వర్గాలు ఇంకా సోషల్ మీడియాలో హడావుడి జరుగుతున్న సంగతి అందరికీ తెలిసిందే. ఇక ఈ ఫిబ్రవరి **26** ఉదయం ఎట్టకేలకి ఈ జంట భార్యాభర్తలుగా ఒక్కటయ్యారు. అయితే ఈ వార్తలు బయటకి వచ్చేసాయి.చిన్న లీక్ కూడా బయటకి రాకపోవడంతో వారి పెళ్లిలో ఆనంద క్షణాలు చూడాలని ఎదురు చూస్తున్న వారికి మరింత సస్పెన్స్‌గా మారింది. కానీ ఫైనల్‌గా విజయ్ దేవరకొండ తమ పెళ్లిలో మధుర క్షణాలని పంచుకున్నాడు. రష్మికతో కలిసి ఏడడుగులు నడిచిన ఆ ఎమోషనల్ మూమెంట్స్‌ని సోషల్ మీడియాలో పంచుకోవడంతో అభిమానులు మరింత ఎమోషన్ అవుతున్నారు. ఇక ఈ ఫోటోలలో ఇద్దరి నడుమ భావోద్వేగం కూడా కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. దీనితో ఈ ఫోటోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి.

# 'హేబల్‌వంత్' చిత్రం బ్రేక్ ఈవెన్ సాధించింది




ప్రామి సింగ్ కథా నాయకుడు సుహాస్, శివానీ నాగారం జంటగా రూపొందిన హిలేరియస్ ఎంటర్‌టైనర్ 'హే బల్‌వంత్'. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడి యోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసు కొచ్చారు. ఈనెల 20న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల అభినందనలతో పాటు, విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసుకపోతుంది. నిర్మాత బి.నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ మా బ్యానర్‌లో వచ్చిన తొలి సక్సెస్ ఇది. చూసిన ప్రతి ఒక్కరూ ఎంతో సంతృప్తి చెందారు. ఓ మంచి సినిమా తీశానని అభినందించారు. కొన్ని థియేటర్స్‌కి వెళ్లి నేను ఆడియన్స్ మధ్యలో సినిమా చూశాను. సినిమా ను అందరూ ఎంతగానో ఎంజాయ్ చేస్తు న్నారు. దర్శకుడు గోపీ అచ్చెర మాట్లాడుతూ ఈ మూవీ చూసిన అందరూ ప్రశంసలు కురిపిస్తుంటే ఆనందంగా ఉంది. హీరోయిన్ శివానీ నాగారం మాట్లాడుతూ ఈ సినిమాకు విజయం అందించిన ప్రేక్షకులకు కృత జ్ఞతలు. సుహాస్ మాట్లాడుతూ అంబాజీపేట సినిమా తరువాత నా సినిమాల కలెక్షన్లు మినిమమ్ నెంబర్లు కూడా కనబడకపోవడంతో భయమేసింది. వంశీ నందిపాటి మాట్లాడుతూ చాలా హ్యాపీగా ఉంది. ఈ సినిమాకు బ్రేక్ ఈవెన్ కావడం నాకు ఎంతో హ్యాపీనెస్ ఇచ్చే విషయం.

# 'వృషకర్మ' ఫస్ట్ గ్లింప్స్ మార్చి 5న రిలీజ్



తండేల్ బ్లాక్ బస్టర్ విజయంతో అద్భుతంగా సాగుతున్న యువ సామ్రాట్ నాగ చైతన్య, తన తొలి బ్లాక్‌బస్టర్ ఖివిరూపాక్షఖితో ఆకట్టుకున్న ఫిల్మ్ మేకర్ కార్తీక్ దండుతో కలిసి ప్రతిష్టాత్మక మిథికల్ థ్రిల్లర్ ఖివృషకర్మఖి చేస్తున్నారు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని శీజుదిది, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి, బాపినీడు ఈ ప్రాజెక్ట్‌ను సమర్పిస్తున్నారు. బిహైండ్ ది సీన్ వీడియోలు, ఫస్ట్ లుక్ తో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. మేకర్స్ సినిమా ఫస్ట్ గ్లింప్స్ గురించి అప్‌డేట్ ఇచ్చారు. గ్లింప్స్ వృషకర్మ ఆధ్యాత్మిక ప్రపంచంలోకి మొదటి స్నీక్ పీక్ ఇవ్వడానికి మార్చి 5న విడుదల కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో నాగ చైతన్య ఒక చీకటి గుహలో నిలబడి, పైనుండి దూసుకు వస్తున్న పదునైన కాంతి కిరణాలతో తడిసి ముద్దవుతున్నట్లు కనిపిస్తోంది. అతని కండలు తిరిగిన శరీరం, ఇంటెన్స్ లుక్ అద్భుతంగా వుంది. నడుముకు కట్టుకున్న క్లైంబింగ్ గేర్, చేతిలో ఉన్న తవ్వే ఆయుధం అతని పాత్ర ఎంత ప్రమాదకర పరిస్థితుల్లోకి వెళ్లిందో సూచిస్తున్నాయి. చుట్టూ ఉన్న రాళ్లు, తాళ్లు, అసమానమైన భూభాగం ఈ కథలో అడ్వెంచర్, థ్రిల్ స్థాయిని మరింత పెంచుతున్నాయి.ఈ పాత్ర కోసం నాగ చైతన్య మ్యాసీవ్ ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. రా, రగ్గడ్ లుక్ కోసం ప్రత్యేకంగా శిక్షణ తీసుకుని, అనేక థ్రిల్లింగ్ స్టంట్స్ ను స్వయంగా చేస్తున్నారు. దర్శకుడు కార్తిక్ దండు తన బ్లాక్‌బస్టర్ డెబ్యూ తర్వాత వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఉన్న అంచనాలను దృష్టిలో పెట్టుకుని, వృషకర్మను మరింత ఇమర్సివ్‌గా తీర్చిదిద్దడంపై ప్రత్యేక శ్రద్ధ వివీ తీసుకుంటున్నారు.

# 'విష్ణు విన్యాసం' ష్యూర్ షాట్ హిట్: శ్రీవిష్ణు



కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు హిలేరియస్ జాయ్‌రైడ్ 'విష్ణు విన్యాసర్గో అలరించబోతున్నారు. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించిన ఈ చిత్రంలో శ్రీ విష్ణు సరసన నయన్ సారిక హీరోయిన్ గా నటిస్తోంది. ఇపటికే ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఫిబ్రవరి 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ లో కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం, విష్ణు విన్యాసం సినిమా మొదలవడానికి మొదటి కారణం చారి గారు. ఆయన ద్వారానే మారుతి పరిచయమయ్యారు. కథ చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. అలాగే మన నిర్మాతలు సుబ్రమణ్యం గారు సుమంత్ గారు సినిమాని అద్భుతంగా ప్రొడ్యూస్ చేశారు.హీరోయిన్ నయన్ సారిక మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా బ్యాక్ బోన్ నిర్మాతలు.

ఆట



# గెలిచి నిలిచారు!

## ధనాధన్ బ్యాటింగ్ ● జింబాబ్వేపై ఘనవిజయం ● సెమీస్ ఆశలు సజీవం



*గెలిస్తేనే నిలుస్తాం... ఇది టీమిండియాకు పక్కా తెలుసు. అందుకే జింబాబ్వేపై మూకుమ్మడిగా దాడి చేశారు. అభిషేక్ నుంచి మొదలుకుంటే సంజూ శాంమ్సన్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ వరకు అందరిదీ హిట్టింగ్ మంత్ర. వచ్చిన వాళ్లు వచ్చినట్టే.. వచ్చిన బంతిని వచ్చినట్టే ఫోర్ లేదంటే సిక్స్.. ఏ బౌలర్‌ను వదల్లేదు. చూస్తుండగానే 250 ప్లస్... 17 ఫోర్లు మరో 17 సిక్స్‌లు.. బౌండరీల రూపంలోనే 170 రన్స్. ఇలా బాదితేనే ఉంటామన్నది తెలుసు కాబట్టి అందరూ తమ రోల్ చక్కగా పోషించారు. కొండంత లక్ష్యాన్ని జింబాబ్వేల ముందు ఉంచి వారికి ఉక్కిరిబిక్కిరి చేశారు. ప్లాన్ పక్కా వర్కవుట్ చేసి మెన్ ఇన్ బ్లూ అనుకున్నది సాధించారు. గెలిచి నిలిచారు. టీమిండియా ముందు సంచలనాల జింబాబ్వే పప్పులు ఉడకలేదు.*

**చెన్నై:** చావోరేవో పోరులో భారత జట్టు జూలు విదిల్చింది. టాపార్డర్ ఆకాశమే హద్దుగా చెలరేగి రికార్డు స్కోరందించగా..ఆ తర్వాత జింబాబ్వేను 184 రన్స్ బౌలర్లు కట్టడి చేశారు. 72 రన్స్‌తో నెగ్గి సెమీస్ ఆశలు సజీవం చేసుకుంది.

లక్ష్య ఛేదనలో జింబాబ్వే ఇన్నింగ్స్‌ను ఓపెనర్లు బ్రియాన్ బెన్నెట్(97 నాటౌట్), మరుమని(20)లు దూకుడుగా ఆరంభించారు. పవర్ ప్లేలో వీరిద్దరూ 40 రన్స్ చేశారు.అయితే.. అక్షర్ పటేల్ ఓవర్లో మరుమని షాట్ ఆడి ఇషాన్ చేతికి చిక్కాడు. కాసేపటికే డియన్ మైయర్స్(6)ను వరుణ్ చక్రవర్తి వెనక్కి పంపాడు.

అనంతరం కెప్టెన్ సికిందర్ రజా(31) జతగా బెన్నెట్ భారీ షాట్లు ఆడాడు. వీరిద్దరూ సిక్సర్లతో అలరిస్తూ అర్ధ శతకం భాగస్వామ్యం నెలకొల్పారు. రజాను అర్ష్‌దీప్ ఔట్ చేయగా.. మున్యోగా( 11), ముసెకివా(7)లు త్వరగానే పెవిలియన్ చేరారు. ఓవైపు వికెట్లు పడుతున్నా బెన్నెట్ మాత్రం తగ్గేదేలే అన్నట్టు చెలరేగి సెంచరీకి చేరువయ్యాడు. కానీ.. చివరి ఓవర్లో సిక్స్, ఫోర్ రావడంతో జింబాబ్వే 184కే పరిమితమైంది.

ఈ పరిస్థితుల్లో చివరి నాకౌట్ పోరు భారత్, కరీబియన్ జట్టుకు కీలకం కానుంది. గెలిచిన జట్టు ముందంజ వేస్తుంది.ఒకవేళ మ్యాచ్ రద్దైతే.. మెరుగైన రన్‌రేటుతో విండీస్ సెమీస్ చేరుతుంది.

**సంక్షిప్త స్కోర్లు**

**భారత్–256/4(20 ఓవర్లలో)** (అభిషేక్ 55, పాండ్య 50, తిలక్ 44, ఇషాన్ 38, సూర్య 33, సంజూ 24, సికిందర్ రజా 1/29)

**జింబాబ్వే–184/6 (20 ఓవర్లలో)** (బెన్నెట్ 97, సికిందర్ రజా 31, అర్షదీప్ 3/24, వరుణ్ 1/35, అక్షర్ 1/35, దూబే 1/46)

### హార్దిక్, తిలక్ విధ్వంసకర బ్యాటింగ్

టీమిండియా ఇన్నింగ్స్‌లో మరో హైలైట్ హార్దిక్ పాండ్యా(23 బంతుల్లో 50),తిలక్ వర్మ(16 బంతుల్లో 44) విధ్వంసకర బ్యాటింగ్. 172 రన్స్ వద్ద సూర్య అవుటైన తర్వాత హార్దిక్‌తో కలిసిన హైదరాబాదీ వస్తూనే బౌండరీతో ఖాతా తెరిచాడు. ఇద్దరూ పోటీపడుతున్నట్లుగా సిక్స్‌లు, బౌండరీలతో జింబాబ్వే బౌలర్లకు చుక్కలు చూపారు. ఎంతగా అంటే కేవలం 31 బంతుల్లోనే 81 పరుగుల మెరుపు భాగస్వామ్యం. ఫస్ట్ డౌన్ బదులు ఫోర్త్ డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన తిలక్ మెరుపులు మెరిపించాడు. వీరిద్దరి ధాటికి 18 ఓవర్లో ముజర్బానీ 19 రన్స్,19వ ఓవర్లో గరవ 21 రన్స్, 20వ ఓవర్లో ఇవాన్స్ 15 రన్స్ ఇచ్చుకున్నారు. ఇవాన్స్ చివరి రెండు బంతులను హార్దిక్స్‌లుగా మలిచి హాఫ్ సెంచరీ కంప్లీట్ చేశాడు. హార్దిక్ రెండు ఫోర్లు, 4 సిక్స్‌లు బాదితే.. తిలక్ బ్యాట్ నుంచి మూడు ఫోర్లు, 4 సిక్స్‌లు వచ్చాయి. దీంతో భారత్ స్కోరు 250 మార్కు దాటింది.

### రైట్ టైమ్.. రైట్ పంచ్

విధ్వంసక ఓపెనర్ రైట్ టైమ్‌లో రైట్ పంచ్ ఇచ్చాడు. వరుసగా వైఫల్యాలకు చెక్ పెడుతూ ఎట్టకేలకు మునుపటి మెరుపులు మెరిపించాడు. రెండు ఓవర్ల వరకు అభిషేక్‌కు ఛాన్స్ ఇవ్వకుండానే సంజూ 23 రన్స్ చేశాడు. ఎట్టకేలకు మూడో ఓవర్‌లో బ్యాటింగ్ ఛాన్స్ వచ్చిన అభిషేక్.. మొదటి బంతిని డాట్‌గా ఆడాడు. ఆ వెంటనే ట్రాక్‌లోకి వచ్చి మపోసా బంతికి సిక్స్ బాదేశాడు. ఇక అక్కడి నుంచి అభి బ్యాటింగ్ టాప్ గేర్‌లోకి చేరింది. మధ్యలో లైఫ్ లైన్ తీసుకుని 30 బంతుల్లోనే నాలుగు ఫోర్లు మరో నాలుగు సిక్స్‌లతో 55 రన్స్ చేశాడు. సంజూతో ఫస్ట్ వికెట్‌కు 48 రన్స్, ఇషాన్ కిషన్‌తో సెకండ్ వికెట్‌కు 72 రన్స్, సూర్యతో మూడో వికెట్‌కు 30 రన్స్ జోడించాడు. అభిషేక్ దెబ్బకు మొదటి ఆరు ఓవర్లలో భారత్ ఖాతాలో 80 రన్స్ చేరితే.. 13వ ఓవర్‌కు 150 మార్కు దాటింది.

## సఫారీల గర్జన : విండీస్ చిత్తు



**అహ్మదాబాద్:** టీ20 ప్రపంచకప్‌లో సఫారీలు ఎదురులేకుండా కొనసాగుతున్నారు. సూపర్–8 గ్రూప్–1లో మరో ఘనవిజయం ఖాతాలో వేసుకుంది. తొలి మ్యాచ్‌లో టీమిండియాను 76పరుగులతో చిత్తుచేసిన దక్షిణాఫ్రికా...రెండో మ్యాచ్‌లో వెస్టిండీస్ భరత పట్టింది. ఏకంగా 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. తద్వారా సెమీస్ బెర్త్ దాదాపు ఖాయం చేసుకుంది.జింబాబ్వేపై చెలరేగిన విండీస్ బ్యాటింగ్ సఫారీల బౌలింగ్ ముందు తేలిపోయింది.

విండీస్ ఉంచిన 177 పరుగుల లక్ష్యాన్ని సఫారీలు 16.1 ఓవర్లలోనే ఉఫ్ మనేశారు. ఇందుకోసం ఒకే ఒక వికెట్ కోల్పోయింది. ఓపెనర్లు మార్క్‌రమ్,డీకాక్ ఫ్లయింగ్ స్టార్ట్ ఇచ్చారు. తొలి ఓవర్‌నుంచే ఇద్దరూ విండీస్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. తొలి ఓవర్లో 11, రెండో ఓవర్లో 12 రన్స్.. ఇలా ఓవర్‌కు పదికి పైగా పరుగులు రాబట్టారు. సిక్స్‌లు, ఫోర్ల వర్షం కురిపిస్తూ తొలి వికెట్‌కు 8 ఓవర్లలోనే 95 రన్స్ జోడించి విజయానికి బాటలు వేశారు.ఈ దశలో 24బంతుల్లో 47 రన్స్ చేసిన డీకాక్‌ను ఛేజ్ అవుట్ చేశాడు. క్రీజ్‌లోకి వచ్చిన రికల్టన్ కూడా జోరు చూపడడంతో పరుగులు వరదలా పారాయి.మరో 23 బంతులు ఉండగానే ఇద్దరూ విజయాన్ని అందించారు. ఈ క్రమంలో మార్క్‌రమ్ 82, రికల్టన్ 45 రన్స్‌తో అజేయంగా నిలిచారు.

అంతకుముందు విండీస్ ఇన్నింగ్స్‌ను బ్రాండెన్ కింగ్, షాయ్ హోప్ ధాటిగా ఆరంభించారు. రెండు ఓవర్లలోనే 29 రన్స్ చేశారు. రబడ ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీసి కట్టడి చేశాడు. మొదట హోప్(16), ఆ తర్వాత హెట్‌మైర్(2)ను అవుట్ చేశాడు.వస్తూనే ఎంగిడి.. కింగ్స్(21)ను పెవలియన్ చేరాడు. ఆఓవర్ చివరి బంతికి ఛేజ్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. అదే ఊపులో పావెల్(9)ను కూడా తక్కువ పరుగులకే ఎంగిడి పెవిలియన్‌కు పంపాడు. మరోఎండ్‌లో బాచ్ కూడా వెంట వెంటనే రూథర్‌ఫోర్డ్(12), మాథ్యూ ఫోర్డ్ (11)లను అవుట్ చేయడంతో వెస్టిండీస్83 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది.

కష్టాల్లో పడ్డ విండీస్‌ను జేసన్ హోల్డర్, రొమరియో షెపర్డ్ ఆదుకున్నారు. ఇద్దరూ ధనాధన్ ఇనింగ్స్ ఆడడంతో విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 176 పరుగుల పటిష్టస్కోరు చేసింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో లుంగిడి ఎంగిడి 3, రబాడ 2, బాచ్ 2 వికెట్లు పడగొట్టారు.

**సంక్షిప్త స్కోర్లు**

**వెస్టిండీస్–176/8(20 ఓవర్లలో)** (హోల్డర్ 49, షెపర్డ్ 52, బ్రాండన్‌కింగ్ 21, ఎంగిడి 3/30. రబాడ 2/22, బాచ్ 2/31);**దక్షిణాఫ్రికా– 177/1 (16.1 ఓవర్లలో)** (మార్క్‌రమ్ 82నాటౌట్, డీకాక్ 47, ర్యాన్ రికల్టన్ 45 నాటౌట్, ఛేజ్ 1/46

## రోనాల్డో మరో ఇన్నింగ్స్

**స్పెయిన్:** ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో... మరో క్లబ్‌కు యజమాని అయ్యాడు. స్పానిష్ క్లబ్ యుడ్ అల్మేరియాలో 25 శాతం వాటాను కొనుగోలు చేశాడు. ప్రస్తుతం ఈ క్లబ్ సౌదీ అరేబియా ఇన్వెస్టర్ల ఆధీనంలో ఉంది. 41 ఏళ్ల క్రిస్టియానో రోనాల్డో... 2022 నుంచి సౌదీ అరేబియాకు చెందిన ఆల్ నసర్ తరపున ఆడుతున్నాడు. అయిదుసార్లు ప్రతిష్టాత్మక బాలెన్ అందుకున్న రోనాల్డో... క్లబ్‌లో వాటాలు పెట్టడానికి ముందుకు వచ్చాడు. క్రిస్టియానో తమ క్లబ్‌ను ఎంచుకోవడం ఆనందంగా ఉందని యుడ్ అల్మేరియా యజమాని పేర్కొన్నాడు. ప్రస్తుతం అల్మేరియా క్లబ్ స్పానిష్ సెకండ్ డివిజన్ టోర్నీలో మూడో స్థానం పొందింది.



## మయాంక్ అగర్వాల్ అజేయ సెంచరీ



**హుబ్లీ:** ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ ఫైనల్లో జమ్మూ కశ్మీర్ జోరు చూపుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో 584పరుగుల భారీస్కోరు చేసిన జమ్మూ కశ్మీర్... ఆ తర్వాత కర్ణాటకు కట్టడి చేసింది. మయాంక్ అగర్వాల్ అజేయ శతకంతో మూడో రోజు ఆటముగిసేసరికి కర్ణాటక తొలి ఇనింగ్స్‌లో 5 వికెట్లకు 220 రన్స్ చేసింది. కర్ణాటక ఇంకా 364 పరుగులు వెనకబడి ఉంది. చేతిలో 5 వికెట్లు ఉన్నాయి.

ఓవర్ నైట్ స్కోరు ఆరు వికెట్లకు 527 పరుగులతో మూడోరోజు ఆటకొనసాగించిన జమ్మూ కశ్మీర్ మిగతా 4 వికెట్లకు 47 పరుగులు జోడించింది. 584 పరుగుల భారీ స్కోరు వద్ద ఆలౌటైంది. సాహిల్ లోత్రా అర్ధసెంచరీతో రాణించగా,యుధీవర్ వేగంగా 30 రన్స్ చేశాడు. కర్ణాటక బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ 5వికెట్లు పడగొట్టాడు.

తర్వాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్ణాటక ఆరంభంలో తడబడింది. లంచ్‌కు ముందు రాహుల్ వికెట్ కోల్పోయిన కర్ణాటక.. టీవిరామానికి మరో మూడు వికెట్లు కోల్పోయింది. కెప్టెన్ పడిక్కల్(11) నిరాశపరచగా, కరుణ్ నాయర్, స్మరణ్ డకౌట్‌లుగా వెనుదిరిగారు. దీంతో 57 రన్స్‌కే 4వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. టీ తర్వాత మయాంక్ జోరు చూపాడు. తనే ఎక్కువగా బ్యాటిగ్ చేస్తూ శ్రేయాస్ గోయల్(27) తో కలిసి 5వ వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం, కృతిక్ కృష్ణ (27)తో కలిసి 6వ వికెట్‌కు అజేయంగా 58రన్స్ జోడించాడు.ఈ క్రమంలో శతకం పూర్తి చేసిన మయాంక్ 130 పరుగులతో అజయంగా క్రీజ్‌లో ఉన్నాడు. జమ్మూ కశ్మీర్ బౌలర్లలో అకిబ్ నబీ 3 వికెట్లు పడగొట్టాడు.

వాణిజ్యం

## రూ.7400 తగ్గిన వెండి
### రూ.1300 సడలిన పసిడి ధరలు



**ముంబయి, ఫిబ్రవరి 26:** బంగారం వెండిధరలు స్వల్పంగా తగ్గి కస్టమర్లకు ఊరటనిచ్చాయి. కిలో వెండిధరలు రూ.7400 తగ్గి రూ.2.70 లక్షలకు చేరితో బంగారం ధరలు కూడా పదిగ్రాములకు రూ.1300 తగ్గి రూ.1.62 లక్షల రూపాయలకు చేరింది. అఖిలభారత సరాఫా అసోసియేషన్ వివరాలను చూస్తే వెండిధరలు 3శాతం తగ్గి రూ.2,70,500కి చేరాయి. అంతకుముందురోజు కిలో ఒక్కంటికి రూ.2,77,900గా నడిచింది. బంగారంధరలు 99.9శాతం స్వచ్ఛత కలిగిన బంగారం రూ.1300 తగ్గింది. అంటే ఒకటిశాతం క్షీణించి పదిగ్రాములు రూ.1,62,900కి చేరింది. అంతకుముందురోజు మార్కెట్లలో పదిగ్రాములు రూ.1,64,200గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లలో స్పాట్ ధరలు వెండి 1.91 డాలర్లు క్షీణించి ఔన్స్ ఒక్కంటికి 87.28 డాలర్లుగా నిలిచింది. అలాగే బంగారం కూడా ఔన్స్ ఒక్కంటికి 5176.21 డాలర్లుగా కొనసాగింది. అంతర్జాతీయ మార్కెట్లలో బలహీనపరడిన ధోరణులు స్వల్పంగా లాభాల స్వీకరణలతో ధరలు కొంతమేర తగ్గాయి. ఈ వారంలోనే ఒకదశలో ధరలు మూడువారాల గరిష్టాన్ని కూడా చేరాయి. ఇక 22 క్యారెట్ల బంగారందరలు పదిగ్రాములు రూ.1,47,600గా కొనసాగాయి. రూ.800 మార్పు కనిపించింది. చెన్నైలో రూ.1,49,200గాను, ముంబయిలో 1,47,600గాను కొనసాగితే 24 కేరట్ల బంగారం చెన్నైలో 1,62,770 గాను కొనసాగాయి. ఇక హైదరాబాద్‌లో అయితే 24 కేరట్ల బంగారం రూ.1,61,020గాను, 22 కేరట్ల ధరలు 1,47,600గాను కొనసాగాయి.



## ఇడి ముందు హాజరయిన అనిల్ అంబాని
### మరోవైపు ఇల్లు, ఆఫీసుల్లో సిబిఐ సోదాలు

**ముంబయి, ఫిబ్రవరి 26:** రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి కష్టాలు ముదురుతున్నాయి. మనీలాండరింగ్, బ్యాంక్ లోన్ల మోసం కేసులో గురువారం ఆయన ఢిల్లీలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. సరిగ్గా ఒకరోజు ముందే ముంబైలోని ఆయన విలాసవంతమైన నివాసం అబోడ్‌ను ఈడీ జప్తు చేయడం గమనార్హం. ముంబైలోని పాలి హిల్ ప్రాంతంలో ఉన్న 17 అంతస్తుల ఈ భవనం విలువ సుమారు రూ.3,716 కోట్లు ఉంటుందని అంచనా. రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్ కామ్) సంస్థకు సంబంధించిన బ్యాంక్ రుణాల మళ్లింపు, నిధుల దుర్వినియోగం ఆరోపణలపై 66 ఏళ్ల అనిల్ అంబానీని అధికారులు రెండో విడత విచారించారు. ఒకప్పుడు ప్రపంచ కుబేరులలో ఒకరిగా ఉన్న అనిల్ అంబానీ, గత రెండు దశాబ్దాలుగా తన వ్యాపార సామ్రాజ్యంలో వరుస నష్టాలను ఎదుర్కొంటున్నారు. విద్యుత్ నుండి రక్షణ రంగం వరకు విస్తరించిన ఆయన వ్యాపారాలు ప్రస్తుతం దర్యాప్తు సంస్థల నిఘాలో ఉన్నాయి. తాజాగా ఈడీ జరిపిన ఈ ఆస్తుల అటాచ్‌మెంట్ మరియు సుదీర్ఘ విచారణ పారిశ్రామిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ముకేశ్ అంబానీ తమ్ముడిగా అందరికీ తెలిసిన అనిల్ ఇప్పుడు తన ఉనికిని కాపాడుకునేందుకు న్యాయపరమైన పోరాటం చేస్తున్నారు. ఈ కేసులో తదుపరి చర్యలు ఎలా ఉంటాయనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. ఇదిలా ఉండగా సిబిఐ అధికారులు అనిల్‌అంబాని ఇల్లు, హెడ్డాఫీసు, ఇతర కార్యా లయాలన్నింటిలోనూ తనిఖీలుచేసారు. బ్యాంక్ ఆఫ్ బరోడాను మోసంచేసారని 2223.17 కోట్లు రుణాలు ఎగవేసారన్న అభియోగాలపై సిబిఐ కేసునమోదుచేసిన సంగతి తెలిసిందే.

## ట్రేడింగ్ ఆసాంతం ఒడిదుడుకులే!
### స్వల్ప నష్టాలతో సరిపెట్టుకున్న సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, ఫిబ్రవరి 26:** రోజంతా తీవ్ర ఒడిదుడుకులకు లోనై స్టాక్ మార్కెట్లు చివరికి నిలకడగా ముగిశాయి. హెల్త్‌కేర్, పీఎస్‌యూ బ్యాంకుల షేర్లు లాభపడగా, మీడియా, ఎఫ్ఎంసీజీ షేర్లు నష్టాలను చవిచూశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, బెంచ్‌మార్క్ నిఫ్టీ 14.05 పాయింట్ల స్వల్ప లాభంతో 25,496.55 వద్ద స్థిరపడింది. మరోవైపు, సెన్సెక్స్ 27.46 పాయింట్లు నష్టపోయి 82,248.61 వద్ద ముగిసింది. రంగాల వారీగా చూస్తే, హెల్త్‌కేర్ రంగం మార్కెట్‌లో మంచి పనితీరు కనబరిచింది. నిఫ్టీ హెల్త్‌కేర్ ఇండెక్స్ 1.24 శాతం, నిఫ్టీ ఫార్మా ఇండెక్స్ 1.08 శాతం మేర లాభపడ్డాయి. పిఎస్‌యు బ్యాంకుల షేర్లలో సానుకూల ధోరణి కనిపించింది. అయితే మీడియా, ఎఫ్ఎంసీజీ షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. నిఫ్టీ మీడియా ఇండెక్స్ 0.68 శాతం, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ ఇండెక్స్ 0.16 శాతం మేర నష్టపోయాయి. బీఈఎల్, సన్ ఫార్మా, అదానీ పోర్ట్స్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడగా, ట్రెంట్, పవర్ గ్రిడ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టపోయిన వాటిలో ఉన్నాయి. బ్రాడర్ మార్కెట్లు కూడా మిశ్రమంగానే ముగిశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.58 శాతం క్షీణించగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు ఫ్లాట్‌గా 0.01 శాతం నష్టంతో ముగిసింది. మరోవైపు, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్ఐఐ), దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు (డీఐఐ) మార్కెట్లకు అండగా నిలిచారు. ఫిబ్రవరి 25న ఎఫ్ఐఐలు రూ. 3,024.50 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేయగా, డీఐఐలు రూ. 3,639.97 కోట్ల విలువైన ఈక్విటీలను కొన్నారు. మార్కెట్ పరిమిత శ్రేణిలో కదలాడిందని, హెల్త్‌కేర్ వంటి డిఫెన్సివ్ రంగాలలో మాత్రమే ఎంపిక చేసిన కొనుగోళ్లు జరిగాయని విశ్లేషకులు తెలిపారు. అంతర్జాతీయ సానుకూల సంకేతాలతో మార్కెట్ ఉదయం లాభాలతో ప్రారంభమైనప్పటికీ, అధిక స్థాయిలలో లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు ఒత్తిడికి గురయ్యాయని పేర్కొన్నారు. టెక్నికల్‌గా నిఫ్టీ 25,700 స్థాయిని గట్టిగా దాటితేనే మార్కెట్ గమనంలో మార్పు వస్తుందని, అంతవరకు 25,400 మద్దతుగా ఉన్నంతకాలం దిగువ స్థాయిలలో కొనుగోళ్లు కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## యెస్ బ్యాంకులో కస్టమర్ల క్రెడిట్ కార్డు డేటా చోరీ!



**ముంబయి, ఫిబ్రవరి 26:** ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో డేటా లీక్, మోసపూరిత లావాదేవీలు పెరుగుతున్నాయి. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులో ప్రభుత్వ అకౌంట్లలో నగదు అక్రమ బదిలీ ఉదంతం మరవకముందే మరో ప్రైవేట్ బ్యాంకులో అనధికారిక లావాదేవీలు జరిగినట్లు వెలుగుచూసింది. బుక్ మైఫారెక్స్ తో కలిసి యెస్ బ్యాంక్ జారీ చేసిన ఫారెక్స్ కార్డుల్లో అక్రమ లావాదేవీలు జరిగినట్లు బ్యాంక్ గుర్తించింది. కస్టమర్ల సీవీవీ చోరీ చేసి అనధికారికంగా ట్రాన్సాక్షన్లు చేసినట్లు బ్యాంక్ ప్రకటించింది. ఈ ఘటనపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివరణ కోరినట్లు తేలింది. యెస్ బ్యాంకు జారీ చేసిన మల్టీ కరెన్సీ ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్డులను ఉపయోగించి దాదాపు 2,80,000 డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.2.35 కోట్లు విలువైన ట్రాన్సాక్షన్లు జరిగినట్లు బ్యాంక్ గుర్తించింది. ఐదువేల మంది కస్టమర్లకు చెందిన కార్డుల వివరాలను ఉపయోగించి ఈ ట్రాన్సాక్షన్లు జరిగినట్లు ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చింది. లాటిన్ అమెరికా దేశం నుంచి ఫిబ్రవరి 24వ తేదీ ఉదయం 3.30 నుంచి 8.30 గంటల వరకు 15 మర్చంట్ అకౌంట్ల నుంచి ఈ ట్రాన్సాక్షన్లు జరిగాయి. ఆ దేశంలో ఇకామర్స్ ట్రాన్సాక్షన్లకు 2ఫ్యాక్టర్ అథెంటికేషన్ లేకపోవడం ఈ మోసానికి మూల కారణమని తెలిపింది. మోసం ఘటన వెలుగు చూసిన వెంటనే లాటిన్ అమెరికా దేశం నుంచి ఇకామర్స్ ట్రాన్సాక్షన్లు జరగకుండా యెస్ బ్యాంక్ నిలిపివేసింది. ఆపై కూడా అనధికార ట్రాన్సాక్షన్ల కోసం 688 ప్రయత్నాలు జరిగినట్లు యెస్ బ్యాంక్ తెలిపింది. మోసానికి గురైన కస్టమర్లకు ఎలాంటి ఆర్థిక నష్టం ఉండబోదని తెలిపింది. బ్లాక్ చేసిన కార్డుల స్థానంలో కొత్త ఫారెక్స్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపింది.



## విమాన ప్రయాణీకులకు డిజిసిఎ గుడ్‌న్యూస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** విమాన ప్రయాణికులుకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఉపశమనం కల్పించింది. విమాన టికెట్ రద్దు నిబంధనలను సవరించింది. టికెట్ రీఫండ్, మార్పులకు సంబంధించి ఈ రూల్స్ ఎయిర్ ఫ్లైయర్స్‌కు ఎంతో ఊరటనివ్వనున్నాయి. విమాన ప్రయాణీకులు ఇప్పుడు టికెట్ బుకింగ్ చేసిన 48 గంటలలోపు అదనపు ఛార్జీలు చెల్లించకుండా వారి టిక్కెట్లను రద్దు చేసుకోవచ్చు లేదా సవరించవచ్చు. బుకింగ్ చేసిన 24 గంటల్లోపు ఏదైనా తప్పు జరిగితే, ప్రయాణికుడు తన పేరును సరిదిద్దుకోవడానికి విమానయాన సంస్థకు అదనపు ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ సౌకర్యం విమానయాన సంస్థ వెబ్‌సైట్ నుంచి నేరుగా టికెట్ బుక్ చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. ఒక వేళ ప్రయాణికుడు ట్రావెట్ ఏజెంట్ లేదా మేక్‌మై ట్రిప్, ఈజీమైట్రిప్ వంటి థర్డ్ పార్టీ పోర్టల్స్ ద్వారా బుక్ చేసుకున్నా, రీఫండ్ ఇచ్చే బాధ్యత విమాన సంస్థలదే అని, ఎందుకంటే వీరు విమానయాన సంస్థ ప్రతినిధులుగా పనిచేస్తున్నారని డీజీసీఏ కొత్త రూల్స్‌లో పేర్కొంది. ఈ రీఫండ్ 14 వర్కింగ్ డేస్‌లో పూర్తి చేయాలని చెప్పింది.

## వచ్చే యేడాది భారత్ వృద్ధిరేటు 7.2%
### ఎర్నెస్ట్ అండ్ యంగ్ అంచనా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** భారత్ స్థూలదేశీయోత్పత్తి అంటే జిడిపి వృద్ధిరేటు వచ్చే ఆర్థికసంవత్సరంలో 6.8 నుంచి 7.2శాతానికి పెరుగుతుందని ఎర్నెస్ట్ ఎంగ్ ఎకానమీ వాచ్‌నివేదిక విడుదలచేసింది. వికసిత్‌భారత్ లక్ష్యాలు 2047కల్లా సాధించేదిశగా భారత్ జిడిపి ప్రగతిబాటలోకి వెళుతుందని, పన్నులు జిడిపి నిష్పత్తిని పెంచుకోవాలనిచూస్తోంది. పన్నులరంగంలో తెచ్చిన సంస్కరణల కారణంగా ప్రత్యక్ష, పరోక్షపన్నుల వసూళ్లు ఈసారి భారీగా పెరగనున్నట్లు అంచనా. భారత్ వివిధ దేశాలతో చేసుకున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు మరింత దోహదంచేస్తాయని, భారత వాస్తవ జిడిపి వృద్ధి వచ్చే ఏడాది అంటే 2027 ఆర్థికసంవత్సరంలో 6.8 నుంచి 7.2శాతంగా ఉంటుందని ఈవై ఇండియా ప్రధాన పాలసీ అడ్వయిజర్ డికె శ్రీవాస్తవ అన్నారు. కేంద్ర స్థూల పనున రాబడులు బడ్జెట్ అంచనాలకంటే కొంత తగ్గేటట్లు కనిపిస్తున్నాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.